


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 11 | వెల : 4 | సోమవారం 23 డిసెంబర్ 2024 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



### సినీ ప్రముఖుల ఇళ్లపై దాడిని

## ఖండిస్తున్నా: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:డిసెంబర్ 22 :** సినీ ప్రముఖుల ఇళ్లపై దాడి ఘటనను ఖండిస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని డిజిపి, సిపికి సిఎం ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి అలస త్వాన్ని సహించమని హెచ్చిరంచారు. సంధ్య థియేటర్ ఘటన లో సంబంధంలేని పోలీస్ సిబ్బంది స్పందించకుండా ఉన్నతా ధికారులు చర్యలు తీసుకోవాలని రేవంత్ ఆదేశాలు జారీ చేశారు.

### నితీశ్, మోడీ సారథ్యంలో

# బీహార్‌లో ఎన్‌డిఎ పోటీ

**● ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి విస్పష్ట ప్రకటన**



**న్యూఢిల్లీ :డిసెంబర్ 22 :** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఎన్‌డిఎ వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, బిజెపి నేత సామ్రాట్ చౌదరి ఆదివారం విస్పష్టంగా ప్రకటించారు. ఢిల్లీలో బిజెపి ప్రధాన కార్యాలయంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ చౌదరి 'గందరగోళం ఏమీ లేదు' అని చెప్పారు. ఎన్నికల్లో నితీశ్‌ను తమ నేతగా ప్రచారం చేయడంపై ఎన్‌డిఎ పునరాలోచించవచ్చునంటూ సాగుతున్న ఊహాగానాలపై వ్యాఖ్యానించవలసిందని మీడియా అడిగినప్పుడు ఆయన ఆ స్పష్టీకరణ ఇచ్చారు. ఇటీవల ఒక వార్తా చానెల్‌తో ఇంటర్వ్యూలో కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు చౌదరి ఆ విధంగా స్పందించారు.మహారాష్ట్రలో ఇటీవల విజయవంతంగా వ్యవహరించిన రీతిలోనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే బీహార్‌లో ఎన్నికలకు ఎన్‌డిఎ వెళుతుందా అని అమిత్ షాను అడిగారు. బిజెపి మాజీ అధ్యక్షుడు, పార్టీ ప్రధాన వ్యూహకర్తగా ఇప్పటికీ పరిగణిస్తున్న అమిత్ షా కొద్ది విరామం అనంతరం సమా ధానం ఇస్తూ, 'మేము కలసి కూర్చొని నిర్ణయిస్తాం. మేము నిర్ణ యం తీసుకున్నప్పుడు మీకు తెలియజేస్తాం' అని చెప్పారు. 2025 ఎన్నికల్లో నితీశ్‌ను సిఎం అభ్యర్థిగా ప్రకటించరాదని బిజెపి పట్టుబట్టవచ్చుననే ఊహాగానాలకు ఆ సమాధానం తావు ఇచ్చింది. చౌదరి ఆ ఊహాగానాలను తోసిరాజంటూ, 'ఎన్‌డిఎ బీహార్‌లో నితీశ్ కుమార్, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పని చేస్తోంది. ఆ ఇద్దరు నేతల నాయకత్వంలో మేము ఎన్నికల్లో పోటీని కొనసాగిస్తాం' అని తెలియజేశారు. '2020లో మేము (నితీశ్‌ను ఎన్‌ఎడి సిఎం అభ్యర్థిగా ప్రకటించిన తరువాత పోటీ చేశాం. ఇప్పటి వరకు మేము ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్‌నే పరిగణిస్తు న్నాం. భవిష్య త్తులో కూడా మేము నితీశ్ కుమార్, నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్నికల్లో పోటీ చేస్తాం' అని బీహార్ ఉప ముఖ్యమంత్రి చౌదరి స్పష్టం చేశారు.

### తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం

## దెబ్బతీస్తోంది

**: ఎమ్మెల్సీ కవిత**



వివరాలు 2లో

### రాహుల్‌కు

# బరైలీ కోర్టు సమన్లు

**● ఆర్థిక సర్వేపై వ్యాఖ్యల పర్యవసానం**



**బరైలీ (యుపి),డిసెంబర్ 22 :** లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆర్థిక సర్వేకు సంబంధించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ ఎంపి, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జనవరి 7న తమ ముందు హాజరు కావాలంటూ బరైలీలో ఒక న్యాయస్థానం ఆయనకు సమన్లు జారీ చేసింది. జిల్లా, సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుధీర్ కుమార్ శనివారం రాహుల్‌కు నోటీస్ జారీ చేశారు. అఖిల భారత హిందు మహాసంఘ్ మండల అధ్యక్షుడు పంకజ్ పాఠక్ దాఖలు చేసిన పిటిషన్‌పై సమన్లు జారీ చేయడమైంది. రాహుల్‌పై ఒక కేసు నమోదు చేయాలనే అభ్యర్థనతో పాఠక్ తొలుత ఆగస్టులో ఎంఎల్‌ఎఎంపి కోర్టు, సిజెఎం కోర్టును ఆశ్రయించారు. అయితే. కోర్టు ఆగస్టు 27న ఆ అభ్యర్థనను తిరస్కరించింది.దీనితో పాఠక్ సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను పురస్కరించుకునే రాహుల్‌కు సమన్లు జారీ అయ్యాయి.



### రేషన్‌కార్డుల

# జారీకి రెడీ

- పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం
- రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు
- సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు
- ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు
- ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ
- సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

వివరాలు 2లో



## అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా?: కేటీఆర్

**పెద్దపల్లి, డిసెంబర్ 22 :** అధికారం ఉందని అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెబితే నిజమవుతాయా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రుణమాఫీ కాలేదని రైతన్నలు ఇంకా రోడ్డెక్కుతున్నారని చెప్పారు. వందశాతం రుణమాఫీ అయిందని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని శాసనసభ సాక్షిగా సవాల్ విసిరితే స్వీకరించకుండా ప్రభుత్వం తోక ముడిచిందని మండిపడ్డారు. రుణమాఫీ కానీ రైతన్నలకు సర్కార్ ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు.రుణమాఫీ జరిగితే రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు చేయాల్సిన కర్మ రైతన్నలకు ఎందుకన్నారు. పోరాటాల గడ్డ ఇంద్రవెల్లి, అడవుల తల్లి ఆదిలాబాద్‌కు రా పోదామని సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ధనోరా రోడ్డు మీద కూసున్న రైతుల ముందే మీ మాయల మాఫీ లెక్కలు తేల్చుదామన్నారు. రుణమాఫీ మాయ, రైతుభరోసా రూ.7500, తులం బంగారం, మహిళలకు రూ.2500 , ఆసరా పింఛన్లు రూ.4 వేలు , దివ్యాంగుల ఫింఛన్లు రూ.6 వేలు అంతా మాయ అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు.

### మేము అల్లుఅర్జున్‌కు

# వ్యతిరేకం కాదు

**తెలంగాణ డీజీపీ జితేందర్**



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**మేము హీరో అల్లుఅర్జున్ కు వ్యతిరేకం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. ఈ ఘటనలో చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. ఆదివారం కరీంనగర్ లోని భరోసా సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపీ జితేందర్.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై స్పందించారు. థియేటర్ లో తొక్కిసలాట జరగడం దురదృష్టకరమని అన్నారు. ఆయన సినీ హీరో కావొచ్చు.. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితిని అర్థం చేసుకోవాలన్నారు."సినిమా హీరోలైనా.. బయట పౌరులే.. ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవు.. మాకు ప్రజల భద్రతే ముఖ్యం అని చెప్పారు. పోలీసులు వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని.. ప్రజల భద్రత కంటే.. మూవీ ప్రమోషన్స్ ముఖ్యం కాదు" పేర్కొన్నారు.

### రాష్ట్ర అభివృద్ధికి

# వెన్నెముక సింగరేణి

**: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్:డిసెంబర్ 22** సింగరేణి కాలరీస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి ద్వారా రాష్ట్ర, దేశ ఇంధన



అవసరాలను తీర్చడంలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తూ రాష్ట్రానికితలమానికంగా నిలుస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి వెన్నెముకగా నిలుస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. తెలంగాణలోని ఆరు జిల్లాల్లో లక్షల మంది ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనాధారంగా ఉన్న సింగరేణిని కేవలం బొగ్గు ఉత్పత్తికే పరిమితం చేయకుండా ఇతర రంగాల్లోకి కూడా ప్రవేశించి మరింత విస్తరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ



సుస్థిర భవిష్యత్ కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, శ్రమశక్తిని చాటుతూ సంస్థను అగ్రగామిగా నిలిపేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితమవాలని ఆయన కోరారు.

న్యూస్ 9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రేషన్‌కార్డుల జారీకి రెడీ

**● పెండింగ్ దరఖాస్తులకు త్వరలో మోక్షం ● రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు ● సంక్రాంతి తర్వాత కొత్త కార్డుల జారీకి ప్రభుత్వం కసరత్తు ● ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు..మార్గదర్శకాలు ● ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు జారీ ● సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**




**హైదరాబాద్:డిసెంబర్ 22 :** తెలంగాణలో రేషన్‌కార్డుల దరఖాస్తులకు త్వరలో మోక్షం లభించనుంది. సంక్రాంతి తర్వాత కొత్త కార్డులను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అత్యాధునిక సాంకేతికతో కూడిన ఎలక్టానిక్ చిప్‌తో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా కొత్త కార్డుల అర్హతలు, మార్గదర్శకాలు ప్రకటించాలని భావిస్తోంది. సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు లింక్ ఉండటంతో కార్డుల మంజూరులో ప్రభుత్వం ఫిర్యాదులకు అవకాశం లేకుండా వ్యవహరించాలని సిద్ధమైంది.తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల మంజూరు పై కసరత్తు వేగవంతం చేసింది. అత్యాధునిక సాంకేతికతో కూడిన రేషన్ కార్డులను అర్హులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హాయంలో రెండున్నరేళ్ల క్రితం అప్పుడు దరఖాస్తులను ఆహ్వానించి లబ్దిదారులకు నాటి ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేసింది. ఆ తరువాత తిరిగి అర్హత ఉన్న వారు కొత్త కార్డుల కోసం నిరీక్షిస్తున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయించింది. ఈ మేరకు అర్హుల ఖరారు పైన కీలక నిర్ణయం తీసుకుంది.గ్రేటర్ పరిధిలో రేషన్ కార్డుల దరఖాస్తులు కొన్ని నెలలుగా పెండింగులో ఉన్నాయి. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత వారిలో ఎంత మందికి కార్డులు దక్కుతాయన్నది స్పష్టత వస్తుందని అంటున్నారు. సుమారు రెండున్నరేళ్ల కిందట రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించి అర్హులకు కార్డులను జారీ చేసింది. ఆ తర్వాత నుంచి కార్డులు జారీ చేసిన దాఖలాలు లేవు. గతంలో కార్డుల జారీ ప్రక్రియ తరచుగా జరిగేది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది.**అధికశాతం హైదరాబాద్‌లోనే :** రేషన్ కార్డుల కోసం సుమారు 4.5 లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నట్లు అధికారుల అంచనాలు వేస్తున్నారు. అధిక శాతం హైదరాబాద్ జిల్లా పరిధిలోనే ఉన్నట్లు చెబుతున్నారు. కొత్తగా జారీ చేసే కార్డులో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య, చిరునామా తదితర సమాచారం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నాయి. పెండింగులో ఉన్న దరఖాస్తుల్లో లక్షన్నర నుంచి రెండు లక్షల వరకు అర్హులు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.**ఎలక్ట్రానిక్ చిప్‌తో కొత్త రేషన్ కార్డులు :** తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల పైన ప్రభుత్వం తమ నిర్ణయం వెల్లడించింది. సంక్రాంతి తరువాత కొత్త కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో అర్హతల ఖరారు పైన తుది కసరత్తు జరుగుతోంది. రేషన్ కార్డుల్లో వినూత్నంగా ఎలక్ట్రానిక్ చిప్స్ తో అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులను మంజూరు చేయనుంది. రాష్ట్ర ప్రభుత్వం కార్డుల జారీ ప్రక్రియను ఏకీకృతం చేసింది. దీంతో ఎప్పటికప్పుడు కాకుండా ప్రభుత్వం నిర్ణయం మేరకు కార్డులు జారీ చేస్తోంది. రేషన్ కార్డుల కోసం దాదాపు 4.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక, ప్రభుత్వం ఇప్పటికే చేసిన ప్రకటనకు అనుగుణంగా కొత్తగా జారీ చేసే రేషన్ కార్డుల్లో ఎలక్ట్రానిక్ చిప్‌ను ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా ఆ చిప్‌లో కార్డుదారుడి కుటుంబ సభ్యుల సంఖ్య తో పాటుగా చిరునామా తదితర సమాచారం ఉండనుంది. అధికంగా గ్రేటర్‌లోని మూడు జిల్లాల్లో ప్రస్తుతం సుమారు 17.21 లక్షల కార్డులు ఉన్నట్లు అధికారుల సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో 6,36,617, రంగారెడ్డిలో 55,97,78, మేడ్చల్-మల్కాజ్‌గిరిలో 52,33,39లో కార్డులు ఉన్నాయి. **నిలిచిపోయిన రేషన్‌కార్డుల జారీ :** ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం 2018 వరకు రేషన్ కార్డులను జారీ చేసింది. 2018 డిసెంబర్‌లో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల అనంతరం మళ్లీ అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసింది. కార్డుల కోసం అనేకమంది దరఖాస్తు చేసుకోగా వాటిని 2022లో పరిశీలించి అందులో అర్హులైన వారికి కొత్త కార్డులను జారీ చేశారు. ఆ తరువాత వెబ్‌సైట్‌ను మూసివేసిన ప్రభుత్వం మళ్లీ రేషన్‌కార్డులు ఇవ్వలేదు. గత ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.2023 డిసెంబరు 9వ తేదీ నుంచి ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, చేయూత పథకంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5 లక్షల నుంచి 10 లక్షలకు వైద్య చికిత్సలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పలు పథకాలు అమలు చేసేందుకు ప్రజాపాలన గ్రామ, వార్డు సభల్లో ఐదు గ్యారంటీ పథకాలు వర్తింపచేసేందుకు స్వీకరించిన దరఖాస్తులతోపాటు కొత్త రేషన్ కార్డుల కోసం అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. వీటితోపాటు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా రేషన్ కార్డుల జారీకి మోక్షం కలగలేదు.**బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా :** బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా పెంచనుంది. ప్రస్తుతం రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ప్రభుత్వం అందిస్తోంది అయితే చాలా మంది వీటిని తినకుండా బయట మార్కెట్లో విక్రయిస్తున్నారు. కొంతమంది ఈ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి అధిక ధరకు ఇతరులకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం పేదల కోసం అందించే బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఈనేపథ్యంలో పేదలందరూ తినేందుకు వీలుగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తే ఈ పరిస్థితి ఉండదని ప్రభుత్వం భావిస్తోంది. ఎన్నికల సమయంలోనే తాము అధికారంలోకి వస్తే సన్నబియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు హామీ అమలు చేసేందుకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది.**సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు : పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి** సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందచేస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే స్పష్టం చేశారు. కొత్తగా దాదాపు 36 లక్షల మందికి రేషన్‌కార్డులను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెల్లడించారు. కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ సూచనలను పరిగణలోకి తీసు కుంటున్నామని చెప్పారు.రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని, ప్రస్తుతం లబ్దిదారులకు అందిస్తున్న ఆరు కిలోల బియ్యంతోపాటు సన్నబియ్యం కూడా అందించాలని నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్రంలో లక్షలాది మంది కొత్త రేషన్ కార్డుల కోసం చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని, పజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 36 లక్షల కార్డులు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని, అర్హత ఉన్నవారిని గుర్తించి వారికి మాత్రమే కార్డులు మంజూరు చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సినీ ఇండస్ట్రీని దెబ్బతీసే కుట్ర.. అసెంబ్లీలో ఓవైసితో ప్రశ్న అడిగించి మరీ..



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**అల్లు అర్జున్ పై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. సినిమా ఇండస్ట్రీపై పగబట్టినట్లు సిఎం రేవంత్ వ్యవహారం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాన్ ప్రకారమే.. అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారని విమర్శించారు."థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మహిళ మృతి చెందడం బాధాకరం. దాన్ని అందరూ ఖండించారు. బాధిత కుటుంబానికి అందరూ బాసటగా నిలిచారు. గాయపడిన బాలుడు శ్రీతేజ్ త్వరగా కోలుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు. నేరుగా సంబంధం లేకపోయినా అల్లుఅర్జున్ అరెస్టు చేసి.. హైకోర్టు బెయిల్ ఇచ్చినా విడుదల చేయకుండా కక్ష్య పూరితంగా ఒకరోజు జైలులో ఉంచారు. సద్దమనిగిన వివాదాన్ని.. అసెంబ్లీలో అక్బరుద్దీన్ తో ప్రశ్న అడిగించి.. మళ్లీ సమస్య సృష్టించారా" అని ఫైరయ్యారు. "రాష్ట్రంలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు చనిపోతే.. వారి కుటుంబాలను సిఎం రేవంత్ రెడ్డి ఎందుకు పరామర్శించలేదు. వారి మరణాలకు కారణం మీరు కాదా?.. మీకో న్యాయం.. ఇతరులకో న్యాయమా?" అని ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు.

## శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదు.. సినిమా వాళ్లకు మానవత్వం లేదా : వెంకట్ రెడ్డి



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన వివాదం మళ్లీ ముదురుతోంది. ఈ ఘటనపై అసెంబ్లీలో సిఎం రేవంత్ మాట్లాడుతూ.. అల్లుఅర్జున్, సినీ ప్రముఖులపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో అల్లుఅర్జున్ ప్రెస్ మీట్ పెట్టి తనపై అసత్య ప్రచారం చేస్తున్నారని క్లారిటి ఇచ్చే ప్రయత్నం చేశారు. దీంతో ముగిసిందనుకున్న వివాదం మళ్ళీ రాజుకుంది.అయితే, అల్లు అర్జున్ వ్యాఖ్యలు సిఎం రేవంత్ రెడ్డిని అగౌరపర్చే విధంగా ఉన్నాయని.. తన మాటలను వెనక్కి తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సినీ ఇండస్ట్రీ వాళ్లు.. గాయపడిన బాలుడిని ఎందుకు పరామర్శించడంలేదని మండిపడ్డారు. హాస్పిటల్లో ఉన్న శ్రీతేజను చిరంజీవి ఎందుకు పరామర్శించట్లేదని.. సినిమా వాళ్ళు మొత్తం ఇలాగే మానవత్వం లేకుండా ఉంటారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు. ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు.

# తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోంది : ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్:డిసెంబర్ 22 :**తెలంగాణ అస్థిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని.. ఈ చర్యను యావత్ తెలంగాణ సమాజం కలిసికట్టుగా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ మహిళలను, పండుగలను అవమానించారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లి అందరి అమ్మ వంటిదని.. ఆ తల్లిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి ఎన్నారై విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆన్‌లైన్ సమావేశంలో వివిధ దేశాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులతో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎన్నారై విభాగం మహేశ్ బిగాల సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎన్నారైలు పోషించిన పాత్రను మరవలేమన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవహేళనలకు గురైనా కూడా తెలంగాణ తల్లి మనతో స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. తెలంగాణ తల్లికి ఉద్యమ కారులు, కవులు, కళాకారులు కలిసి రూపం ఇచ్చారని, అలాంటి తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జొన్నలు, మక్కలు విదేశాల్లో కూడా పండుతాయని, అలాంటప్పుడు అవి తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమంటూ ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. విగ్రహం మార్చడం విషయంలోనూ ప్రభుత్వం గోప్యత పాటించిందని, ప్రజల ఆమోదం ఉన్నట్లయితే గోప్యత ఎందుకు పాటించినట్లని ప్రశ్నించారు.ఉద్యమ తెలంగాణ తల్లి కోసం మరొక పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లిపై ప్రేమతో విగ్రహ ప్రతిష్టాపన కోసం అనేక గ్రామాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని వెల్లడించారు. కొత్త తెలంగాణ తల్లికి గెజిట్ జారీ చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశారని చెప్పారు. భారత మాత, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు కూడా గెజిట్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు ఎన్నారైలు మాట్లాడుతూ బతుకమ్మకు పండుగకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడానికి ఎమ్మెల్సీ కవిత ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని తిప్పికొట్టడంలో తాము కూడా భాగస్వాములవుతామని ప్రకటించారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ఎండగుతామని, మన సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ తెలంగాణ తల్లిని రక్షించుకునే క్రమంలో తమ వంతు సాయం చేస్తామని స్పష్టం చేశారు.



## సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

**హైదరాబాద్:డిసెంబర్ 22 :**సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు అర్జున్ వద్దకు వెళ్లనీయలేదని చెప్పారు. అతి కష్టం మీద వారిని నెట్టుకుంటూ వెళ్లి అల్లు అర్జున్‌కు విషయం చెప్పామని అన్నారు.

## పేదవారికి అందుబాటులో ఉర్దూ ఘర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చేస్తాం-కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పి పి నగర్, గాజులరామారంలో 15000 వేల ముస్లిం కుటుంబలు నివాసం ఉంటున్నాయి. మాకు శుభకార్యాలకు చాలా ఇబ్బందికరంగా మారుతుంది కావున మాకు 1999 సంవత్సరంలో 20 గుంటలు కేటాయించిన స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కృషి చెయ్యాలని మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారిని కోరడం జరిగింది.. కోరినావెంటనే నా పూర్తి స్థాయి కృషి చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సయ్యద్ రషీద్, ఉపాధ్యక్షులు సయ్యద్ జహీరుద్దీన్, లాల్ మొహమ్మద్, హాసన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మిర్జా రషీద్ బేగ్, సంయుక్త కార్యదర్శి నుస్రత్, ఇబ్రహీం ఖాన్, సలీం, ఖలీల్ అహ్మద్, సయ్యద్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.ం

## అజ్మీర్ దర్గా ఉరుసుకు వెళ్లే భక్తులకు ప్రత్యేక రైలు

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**




నంద్యాల పార్లమెంటు లోని ముస్లింలకు రైల్వే శాఖ శుభవార్త అందించిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా అజ్మీర్ ఉరుసు కోసం వెళ్ళే భక్తులకు కేంద్ర రైల్వే శాఖ స్పెషల్ రైలు సౌకర్యంకల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.ఆదివారం ఆమె మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే. ట్రెయిన్ నెంబర్ 07119/07120 తిరుపతి - మదార్ జంక్షన్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 02-01-25(గురువారం) మధ్యానం 1:50 కు బయలుదేరి అజ్మీర్ కి 04-01-25 శనివారం రోజు ఉదయం 4 గంటలకు చేరుకుంటుందని, అజ్మీర్ లోని ఉరుసు తదనంతరం మళ్ళీ తిరుగుప్రయానం లో 09-01-25 (గురువారం) ఉదయం 4:30 గంటలకు అజ్మీర్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 10-01-25(శుక్రవారం) మధ్యానం 2:35 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు, కాచిగూడ, నాగపూర్, భోపాల్ మార్గంలో అజ్మీర్ కు వెళ్తుంద అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల జిల్లా వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చేయవచ్చుననీ, నంద్యాల జిల్లా ముస్లింలు, అజ్మీర్ ఉరుసుకు వెళ్లే భక్తులు ఈ ప్రత్యేక రైలును ఉపయోగించు కోవాలని ఆమె కోరారు.

## గడ్డం వెంకటస్వామి (కాక) 10వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**వర్ధన్నపేట, డిసెంబర్ 22 (న్యూస్ 9):-** కేంద్ర మాజీ మంత్రివర్యులు పేదల పెన్నిధి రాజకీయ దురం ధరుడు దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు గుడిసెల వెంకటస్వామిగా పేరుగాంచిన స్వర్గీయ గడ్డం వెంకటస్వామి(కాక) 10వ వర్ధింతి సందర్భంగా ట్యాంక్బండ్ మీద ఉన్న ఆయ న విగ్రహానికి వారి కుమారుడు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామితో కలిసి పూల మాల వేసి నివాళులర్పించి పేద ప్రజలకు ఆయన సేవలను స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజునంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.కాక వెంకటస్వామి ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత. ఆయన చేసిన సేవలు, ప్రజల కోసం అందించిన త్యాగాలు, మరియు నాయకత్వం ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయి. పేదల పాలిట పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుడిసెల వెంకటస్వామి పేరుగాంచి అట్టడుగు వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమంగా వారి అభ్యున్నతి కోసం అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ తనదైన శైలిలో పేద ప్రజలను కాపాడుకుంటూ ముందుకు వెళ్లిన గొప్ప మహనీయుడు కాక వెంకటస్వామిఅ మహనీయుని 10వ వర్ధంతి సందర్భంగా, వారి సేవలను స్మరించి, వారి ఆదర్శాలను నూతన తరాలకు తెలియజేయడం మనందరి బాధ్యత. సర్వజన హితం కోసం వారు చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం...వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారిని స్మరించుకుంటూ వారి సేవలను కొనసాగించడం నిజమైన ఘన నివాళిగా మారుతుంది. కాకా జీవితం మరియు మీ ఆశయాలు ఎల్లప్పుడూ ప్రజలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## గీతా కార్మికున్ని పరామర్శించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్



**వర్ధన్నపేట, డిసెంబర్ 22 (న్యూస్ 9):-** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లవెల్లి గ్రామానికి చెందిన ముత్యం యాకాంబరం గౌడ్ ఇటీవల నల్లబెల్లి గ్రామ శివారులోని తాటి చెట్టు ఎక్కి గీస్తున్న సమయంలో కాలుజారి పడగా వెంటనే ఎంజీఎం హాస్పటల్ వరంగల్ కు తరలించినారు. అతని రెండు చేతులు పూర్తిగా విరిగి నరాలు తెగినాయి. అదేవిధంగా చాతి భాగంలో తీవ్రమైన దెబ్బలు తలగడం జరిగినది. ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం గౌడ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్, మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి గోపి గౌడ్ హాస్పిటల్కు వెళ్లి పరామర్శించినారు. వీరికి కాంగ్రెస్ కాంగ్రెస్ పాడి కార్పొరేషన్ నుండి వచ్చే తక్షణ ఆర్థిక సాయం 15 వేల రూపాయలు వెంటనే ఇచ్చే విధంగా మరియు పూర్తి వికలాంగుడు అయినందున ప్రభుత్వం నుండి వచ్చే ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ను వెంటనే ఇప్పిచ్చే విధంగా చూడగలమని హామీ ఇచ్చినారు.

# విద్యుత్ ఆస్తులను ప్రైవేటు వారికి ఇస్తే ఒప్పుకోము విద్యుత్ ఉద్యోగులస్ట్రగుల్ కమిటీ

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి... రోజు కడప నగరంలోని విశ్వేశ్వరయ్య భవన్ నందు ప్రాంతంలో జరిగింది ఈ సదస్సుకు స్ట్రగుల్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సూరిబాబు ఆధ్వర్యంలో విద్యుత్ ప్రైవేటీకరణ, విద్యుత్ ఉద్యోగులు, కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్యఅతిథి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు, ముజఫర్ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగ సంస్థలను ప్రైవేటు వారికి ఇచ్చేందుకు వేగంగా అడుగులు వేస్తోందని, విద్యుత్ ఉద్యోగులు జాగరుకతతో వ్యవహరించి, ప్రజలు ఏర్పాటు చేసుకున్న విద్యుత్ సంస్థల ఆస్తులను, ప్రైవేటు వారికి ఇవ్వడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని పేర్కొన్నారు. దేశంలో 85 లక్షల కోట్ల విద్యుత్ ఆస్తులు ఉన్నాయని, వాటిని ప్రైవేటు వాడికి ఇచ్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చండీగర్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రైవేటికరణ చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిందని, అక్కడి ఉద్యోగులు, కాంటాక్ట్ కార్మికులు వారి కుటుంబాలు రోడ్డుపైకి వచ్చి తీవ్ర ఆందోళన చేస్తున్న, పట్టించుకోకుండా, ఒకటి నుండి ప్రైవేటు వారికి కారు చౌకగా అప్పగించేందుకు ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయిస్ మరియు ఎలక్ట్రిసిటీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తీవ్రంగా





దేశవ్యాప్తంగా ఆందోళన పిలుపునిచ్చాయని తెలిపారు. ఒకవేళ సమ్మె జరిగితే పక్క రాష్ట్రాలైన హర్యానా పంజాబ్ ఢిల్లీ రాష్ట్రాల నుండి ఉద్యోగులకు తరలించాలని ఇప్పటికే ఉత్తరాలు ఇచ్చినట్టు తెలియజేశారు. అలాగే రాష్ట్రంలో అదాని ఏర్పాటు చేయుచున్న స్మార్ట్ మీటర్ల వలన విద్యుత్ వినియోగదారులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. సంస్థ నష్టాల్లో ఉందని వేల కోట్ల రూపాయలతో స్మార్ట్ మీటర్ల బిగించడం యొక్క ఆవశ్యకత ఏంటి అని వారు ప్రశ్నించారు. విద్యుత్ సంస్థను ప్రజల కోసం ఉద్యోగుల కోసం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉద్యోగులు పై ఉందని పేర్కొన్నారు. తమపై స్ట్రగుల్ కమిటీచైర్మెన్ సుదర్శన్ రెడ్డి,కన్వీనర్ సుబ్బిరెడ్డి గార్లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల, కాంటాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, ఇక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంటాక్ట్ కార్మికులకు 20 22 వేతన బకాయిలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు అలాగే పెండింగ్లో ఉన్న రెండు కరువు భత్యంలను విడుదల చేయాలని, కాంట్రాక్టు కార్మికుల మధ్య ఉన్న వేతన తేడాలను సవరించాలని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో స్ట్రగుల్ కమిటి ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. డిస్కాం అధ్యక్షుడు శివ శంకర్ మాట్లాడుతూ ఉద్యోగుల కాంటాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే స్ట్రగుల్ కమిటీకి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు,పెద్ద ఎత్తున ఐకమత్యం ప్రదర్శించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. స్ట్రగుల్ కమిటి నాయకులు గంగయ్య , సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి. రాజశేఖర్ ,మాట్లాడుతూ, కార్మికులు ఉద్యోగులు పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ రసూల్ ,నాగ సుబ్బయ్య ,శ్రీహరి, సురేంద్ర ,నాగమల్లయ్య శివ, నందీశ్వర్ రెడ్డి ,రమణ రాజు, చంద్రారెడ్డి, సుబ్బయ్య పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# గండి పడింది ఆదుకోండి మహాప్రభో అంటూ రైతులు ఆవేదన

**ఈతకోటలో పంట పొలాలకు వెళ్లే దారిలో సరైన రోడ్డు మార్గం లేక అవస్థలు పడుతున్న రైతులు.కూలీలు రోడ్లను నిర్మించి న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని కోరుతున్న కూలీలు. రైతులు**







**రావులపాలెం.** సరైన రోడ్లుమార్గం లేక అవస్థలుపడుతున్న రైతులు కూలీలు. రోడ్లు నిర్మించి మాకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న కూలీలు రైతులు మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో పాత సెంటర్ సమీపంలోని గోరింకల కాలువ డ్రైన్ మీదుగా పంట పొలాలకు వెళ్లే పూజరపాలెం వెళ్ళే దారి రూటు మార్గంలో గండి పడిపోవడంతో రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజు నిత్యం ఇదే మార్గంలో రైతులు, కూలీలు పంట పొలాలకు వెళ్తుంటారు. అయితే ఈ మార్గం ఇటీవల గండి పడడంతో రాకపోకలకు చాలా తీవ్రంగా ఇబ్బందులతో అవస్థలుపడుతున్నామని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామానికి చెందిన యువకుడు రైతుబిడ్డ జనిపిరెడ్డి మణికంఠ పలువురు రైతులు కొత్తపేట నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు. శ్రీ మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్ళడంతో రైతులు ఎదుర్కొంటున్న ఆ సమస్యను దృష్టిలో పెట్టుకుని పాపారావు జేసీబితో తాత్కాలిక రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేసి రోడ్డును లేవిల్ చేయించారు ఈ సందర్భంగా రైతులు కాకులపూడి నాగేశ్వరరావు.కడలి నరసింహమూర్తి, జనిపి రెడ్డి మణికంఠ,తిరుమలశెట్టి సత్యనారాయణ. పోనుగుపాటి పెదనాగయ్య. కరాటి గోపాలకృష్ణ.మహిళలు పలువురు రైతులు మాట్లాడుతూ నిత్యం ఉపాధి కోసం వ్యవసాయ పనుల నిమిత్తం పంట పొలాలకు పనికివస్తున్నామని వ్యవసాయం చేసుకోవడానికి పొలం వెళ్తామని ఇటు నడవాలంటే గండి పడి రోడ్డు మార్గం లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని. గండి పడడంతో ప్రక్కననుండి కొబ్బరిచెట్లును ఏర్పాటు చేసుకుని ఇబ్బందులు పడుతూ కొబ్బరిచేట్లుమీదుగానడుచుకుంటూ వ్యవసాయం చేసుకోవడానికి కూలీపనుల చేసుకోవడానికి వెళ్తున్నామన్నారు దారిపోడువునా రోడ్డు మార్గం సరిలేకపోవడంతో అవస్థలుపడుతున్నామని చినుకులు పడితే రోడ్డు మార్గంమంతా బురదమయంగా అద్వానంగా ఉంటుందన్నారు దింతో పొలాలకు వెళ్లేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు గత ప్రభుత్వంలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు దృష్టికి సమస్యలను తీసుకెళ్లినా ఫలితం శూన్యంమన్నారు,పంచాయతీలో జరిగిన గ్రామ సభలో కూడా సమస్యలను విన్నవించుకున్నామని ఇకనైనా ఈ ప్రభుత్వం మా యందు దయుంచి న్యాయం చేసి రైతులకు రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని పర్వతగిరి మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**వర్ధన్నపేట, డిసెంబర్ 22 (న్యూస్ 9):-** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయనైనది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర హెూం మంత్రి తక్షణమే దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మామిళ్ళ చెన్నయ్య, సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు జిల్లా రమేష్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు నాగుల కుమారస్వామి, చిదురు తిరుపతి మాల మహానాడు జిల్లా కార్యదర్శి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ద బ్బేటనరసయ్య మాసాని యాకూబ్, దబ్బేట చిరంజీవి, సామాజిక కార్యకర్తలు గడ్డం ఉదయ్, జిల్లా అనిల్, బి ఆర్ఎస్. మండల ఉపాధ్యక్షుడు జంగిలి యాకయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు ముప్పిడి చంద్రమౌళి, చెన్నా మల్ల నరసయ్య, హర్షం యాకయ్య, బొట్ల శ్రీధర్, రాపాక శీను, బర్ల రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే రెండో వార్డ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే సిద్దిపేట మున్సిపాలిటీ రెండో వార్డు గుండ్ల చెరువులో పాల్గొన్న సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎర్రబోలు రాజిరెడ్డి



**/సిద్ధిపేట** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ గారి ఆదేశాల మేరకు సిద్దిపేట మున్సిపాలిటీ 2వ వార్డు గుండ్ల చెర్లలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగింది ఈ పథకంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని ఇట్టి కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ ఏ.రాజేందర్ గారు జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజా రెడ్డి మోత్కూరి బాలనర్సు శ్రీనివాస్ కనకయ్య బొమ్మ దారి బాలకృష్ణ %ాా% జి లలిత మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# మాజీ సర్పంచ్ రవి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**వర్ధన్నపేట,డిసెంబర్ 22(న్యూస్ 9):-** డీసీ తండా మాజీ సర్పంచ్ అంగోతు రవి కుటుంబ సభ్యులను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పరామర్శించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీ తండాకు చెందిన మాజీ సర్పంచ్ అంగోతు రవి అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,మాజీ జడ్పీటీసీ సభ్యులు కమ్మగోని ప్రభాకర్ గౌడ్,పట్టణ అధ్యక్షులు మైస సురేష్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్ లు మృతుడి స్వగృహానికి చేరుకొని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి,సంతాపం తెలిపి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు,కొండేటి మధుకర్, తూల్ల రవి,మల్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాల్య వివాహాలపై కేసులు.. 400 మందికిపైగా అరెస్ట్



**గౌహతి:** బాల్య వివాహాలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. రాత్రి వేళ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. 400 మందికిపైగా అరెస్ట్ చేశారు. బీజేపీ పాలిత అస్సాంలో ఈ సంఘటన జరిగింది. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఆ రాష్ట్రంలో కేసులు నమోదు చేస్తున్నారు. మూడో విడతలో భాగంగా 335 కేసులు నమోదు చేశారు. శనివారం అర్ధరాత్రి వేళ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ కేసులకు సంబంధించి 416 మందిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వారిని ఆదివారం కోర్టులో ప్రవేశపెడతామని సీఎం హిమంత బిస్వా శర్మ తెలిపారు. ఈ సాంఘిక దురాచారాన్ని అంతం చేసేందుకు సాహసోపేతమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పా రు.కాగా, అస్సాం రాష్ట్ర ప్రభుత్వం 2023లో రెండు దశల్లో బాల్య వివాహాలకు వ్యతిరేక ంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. గత ఏడాది ఫిబ్రవరిలో చేపట్టిన తొలి దశ డ్రైవ్‌లో 4,515 కేసులు నమోదు చేసిన పోలీసులు 3,483 మందిని అరెస్టు చేశారు. గత ఏడాది అక్టోబర్‌లో ని ర్వ హి ంచిన రెండో దశ డ్రైవ్‌లో 710 కేసులు నమోదు చేసి 915 మందిని అరెస్టు చేశారు. తా జాగా మూడో దశ డ్రైవ్‌లో 335 కేసులు నమోదు చేసిన పోలీసులు 416 మందిని అరెస్ట్ చేశారు.

# పెళ్లి వేడుకలో కలుసుకున్న రాజ్‌ఉద్ధవ్ ఠాక్రేలు.. మాట్లాడుకున్న



**ముంబై:** రాజకీయ శతృత్వం ఉన్న సోదరులైన రాజ్ ఠాక్రే, ఉద్ధవ్ ఠాక్రేలు ఒక వేడుకలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరూ మాట్లాడుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే సోదరి కుమారుడి వివాహం ముంబైలోని దాదర్‌లో జరిగింది. రాజ్ ఠాక్రేతోపాటు శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే తమ కుటుంబాలతో కలసి ఈ పెళ్లికి హాజరయ్యారు. వారిద్దరూ కలిసి వరుడైన మేనల్లుడు, వధువుపై అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజ్, ఉద్ధవ్ ఠాక్రేలు పరస్పరం మాట్లాడుకున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.కాగా, ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్ ఠాక్రే, ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని పార్టీల నేతల మాటల దాడికి పాల్పడ్డారు. అయితే ఎన్నికల్లో సత్తా చాటలేకపోయారు. ఎంఎన్ఎస్ ఒక్క సీటు కూడా గెలువలేకపోయింది. ముంబైలోని మహిమ్ స్థానం నుంచి పోటీ చేసిన రాజ్ ఠాక్రే కుమారుడు అమిత్ ఠాక్రే కూడా ఓడిపోయారు.మరోవైపు శివసేన (యూబీటీ) కేవలం 20 సీట్లు గెలుచుకున్నది. అయితే ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు, మాజీ మంత్రి అయిన ఆదిత్య ఠాక్రే తిరిగి వర్లీ సీటు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. శివసేనకు చెందిన మురళీ దేవరాపై గట్టి పోరులో తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

# ప్రజలపై రూ. 15,485 కోట్లు విద్యుత్ భారం వేసిన చంద్రబాబు : వైసీపీ మాజీ మంత్రులు



**అమరావతి :** ఏపీలో మున్నెన్నడు లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజలపై రూ. 15,485 కోట్లు భారం వేసిందని వైసీపీ మాజీ మంత్రులు ఆరోపించారు. ఈనెల 27న కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా వైసీపీ నిర్వహిస్తున్న పోరుబాట పోస్టర్‌ను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రులు మేరుగ నాగార్జున జోగి రమేష్ వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే సర్దుబాటు చార్జీల భారం మోపిన కూటమి ప్రభుత్వం అసలు చార్జీల వసూలుకు రంగం సిద్ధం చేసుకుందని మండిపడ్డారు. వచ్చే ఏప్రిల్ 1 నుంచి కొత్త విద్యుత్ చార్జీలు అమలులోకి రానున్నాయని వెల్లడించారు.

గత వైసీపీ ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రైతులకు 9 గంటల పాటు వ్యవసాయానికి పగటిపూట ఉచిత విద్యుత్‌ను అందించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని సుమారు 2 కోట్ల కుటుంబాలపై ఎలాంటి విద్యుత్ చార్జీల భారం లేకుండా టారిఫ్ ఆర్డర్‌ను అమలు చేసిందన్నారు. 2024-25 సంవ త్స రానికి మూడు డిస్కంలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సబ్సిడీ రూ. 13,589.18 కోట్లను వై సీపీ ప్రభుత్వమే భరించి విద్యుత్ చార్జీలను పెంచాల్సిన అవసరం లేకుండా చేసిందని వివరించారు.

# పోలింగ్ బూత్ సీసీ ఫుటేజ్ తనిఖీపై కేంద్రం నిషేధం.. ఇకపై ఫుటేజ్ చెకింగ్‌కు నో ఛాన్స్

**హైదరాబాద్:**పోలింగ్ బూత్‌లలో ఎలక్ట్రానిక్ రికార్డులను ఎవరైనా తనిఖీ చేసేందుకు అనుమతించే నిబంధనల్లో కేంద్ర ఎన్నికల సంఘం మార్పులు చేసింది. ఇక నుంచి పోలింగ్‌కు సంబంధించిన సీసీ టీవీ ఫుటేజ్‌ను, వెబ్‌కాస్టింగ్ రికార్డులను, అభ్యర్థులకు సంబంధించిన వీడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించింది. దీనిపై ప్రతిపక్ష కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల్లో పారదర్శకతకు ఇది విఘాతమని మండిపడింది.కేంద్ర ఎన్నికల సంఘం సిఫార్సుల మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు-1961లోని రూల్ 93(2)(ఏ)ను శుక్రవారం కేంద్ర న్యాయశాఖ సవరించింది. ఈ సవరణకు ఓ కోర్టు కేసు కారణమని ఈసీతోపాటు న్యాయశాఖ వేర్వేరుగా వివరణ ఇచ్చాయి. కొత్త సవరణ ప్రకారం తనిఖీకి ఎలక్ట్రానిక్ రికార్డులు మినహా ఇతర పత్రాలు, డాక్యుమెంట్లు అందుబాటులో ఉంటాయి. పోలింగ్ బూత్‌లలోని సీసీ టీవీ కెమెరాల తనిఖీవల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతుందని, అందుకే నిషేధం విధించామని ఈసీ వర్గాలు వెల్లడించాయి.సీసీ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ వీడియోలను తయారు చేస్తున్నారని తెలిపాయి. రూల్ 93కి సవరణ తర్వాతా అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికార్డులు అందుబాటులో ఉంటాయని, కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి. హర్యానా ఎన్నికలకు సంబంధించిన అన్ని రికార్డులను మహమ్మద్ ప్రాచా అనే వ్యక్తికి షేర్ చేయాలని ఇటీవల పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టు ఆదేశించింది. రూల్ 93 (2)లో పత్రాలు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ రికార్డులనే విభజన లేనందున అన్ని రికార్డులను ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే దీన్ని ఈసీ వ్యతిరేకించింది.అయితే ఎన్నికల సంఘం నిబంధనను మార్చడంపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. పారదర్శకతకు ఈసీ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించింది. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ స్పష్టంచేశారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ, అందుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణ విమర్శించారు.

# రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వీటిని 4 తినండి.. ఎంతో ఆరోగ్యంగా ఉంటారు..!

**హైదరాబాద్:** మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయడమే కాదు, జంక్ ఫుడ్ తినడం తగ్గించాలి. ఆరోగ్యకరమైన ఆహారాలను డైట్‌లో చేర్చుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతాము. కానీ ప్రస్తుతం చాలా మంది వ్యాయామం చేయడం లేదు. అలాగే తరచూ జంక్ ఫుడ్‌ను తింటున్నారు. ఇది అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. అయితే ఆరోగ్యకరమైన ఆహారాలను తినడం అంటే చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ కొన్ని రకాల ఆరోగ్యకరమైన ఆహారాలు అలా కాదు, ఎంతో రుచిగా ఉంటాయి. పైగా అనేక పోషకాలను అందిస్తాయి. మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. పలు వ్యాధుల నుంచి మనల్ని రక్షిస్తాయి. అలాంటి ఆహారాల్లో యాప్రికాట్స్ కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో ఎక్కువగా డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. యాప్రికాట్స్ ను రోజూ ఉదయం 4 తింటే మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి.జీర్ణ వ్యవస్థకు..యాప్రికాట్స్‌ను తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థ శుభ్రంగా మారుతుంది. మలబద్దకం అన్నది ఉండదు. నిత్యం చాలా మంది గంటల తరబడి టాయిలెట్‌లో విరేచనం అవక కాలం గడుపుతుంటారు. అలాంటి వారు యాప్రికాట్ లను తినడం వల్ల మేలు జరుగుతుంది. యాప్రికాట్‌లను తింటే జీర్ణాశయం,



పేగులు క్లీన్ అవుతాయి. అలాగే గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి సైతం తగ్గుతాయి. యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఇవి మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి చర్మ కణాలను రిపేర్ చేస్తాయి. దీంతో చర్మం పొడిబారడం తగ్గుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్ లో యాప్రికాట్‌లను తింటుండాలి.అధిక బరువు తగ్గాలనుకునే వారికి..అధిక బరువు తగ్గాలనుకునే వారికి యాప్రికాట్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటిని తింటే క్యాలరీలు ఎక్కువగా చేరవు. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక అధిక బరువు తగ్గాలని చూస్తున్న వారు రోజూ ఉదయం యాప్రికాట్స్ ను తింటుంటే ఫలితం ఉంటుంది. శరీరంలోని కొవ్వు కరుగుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. డ్రై యాప్రికాట్స్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. శరీరంలోని సోడియం స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.కంటి చూపు పెరుగుతుంది.. యాప్రికాట్స్ లో బీటా కెరోటిన్ సమృద్ధిగా ఉంటుంది. అందుకనే యాప్రికాట్స్ నారింజ రంగులో ఉంటాయి. ఇక ఈ పండ్లను తింటే యాప్రికాట్స్‌లో ఉండే బీటా కెరోటిన్ మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లు పొడిబారడాన్ని తగ్గిస్తుంది. కళ్లపై పడే ఒత్తిడి సైతం తగ్గుతుంది. కంటి సమస్యలు ఉండవు. కొందరు ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి అలసటగా ఉందని, నీరసంగా ఉందని చెబుతుంటారు. అలాంటి వారు ఉదయాన్నే శక్తి స్థాయిలు పెరగాలంటే యాప్రికాట్స్‌ను తింటుండాలి. దీని వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. ఉత్సాహంగా మారుతారు. యాక్టివ్‌గా ఉంటారు. ఇలా యాప్రికాట్స్‌ను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

# ఈ అలవాట్లను మీరు మార్చుకోకపోతే మెదడు ఆరోగ్యం దెబ్బ తింటుంది జాగ్రత్త..!



**హైదరాబాద్:** మన శరీరంలో మెదడు అత్యంత ముఖ్యమైన అవయవం. ఇది అనేక జీవక్రియలను నిర్వహిస్తుంది. అలాగే మన ఆలోచనలు, భావోద్వేగాలను సైతం నియంత్రిస్తుంది. అయితే కొన్ని రకాల అలవాట్ల వల్ల మన మెదడుకు దీర్ఘకాలంలో హాని కల ుగుతుంది. కానీ దీన్ని చాలా మంది గమనించరు. దీర్ఘకాలంలో మెదడుపై పడే ప్రభావాన్ని చాలా మంది తెలు సుకోలేకపోతుంటారు. దీంతో మెదడు సంబంధిత సమస్యలు వస్తుంటాయి. కానీ పలు జాగ్రత్తలను పాటిస్తే మెదడును ఆరో గ్యంగా ఉంచుకోవచ్చు. మన శరీరంలో ఇతర అవయవాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం కోసం మనం ఎలాగైతే జాగ్రత్తలను పాటిస్తామో అలాగే మెదడు విషయంలోనూ జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే మెదడు దెబ్బ తినే ప్రమాదం ఉంటుంది. దీంతో తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తాయి.బ్రేక్‌ఫాస్ట్..చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను చేయరు. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. ఆఫీస్‌కు లేట్ అవుతుందని లేదా డైటింగ్ అని చెప్పి కొందరు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌ను సరిగ్గా చేయరు. ఇలా కొందరు నిరంతరాయంగా ఉదయం ఆహారం తీసుకోరు. అయితే దీని ప్రభావం మెదడుపై కచ్చితంగా పడుతుంది. అలాగే కొందరు భోజనానికి, భోజనానికి మధ్య చాలా గ్యాప్ తీసుకుంటారు. ఇలా కూడా చేయరాదు. ఈ రెండు సందర్భాల్లోనూ మెదడు మొద్దుబా రిపోతుంది. మెదడుకు గ్లూకోజ్ సరిగ్గా లభించదు. దీంతో నీరసంగా అనిపిస్తుంది. ఉత్సాహంగా ఉండరు. యాక్టివ్‌గా పనిచేయలేరు. పనిపై ఆసక్తి తగ్గిపోతుంది. అలాగే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సన్నగిల్లిపోతాయి. ఇక మన శరీరం పోషకాలను సరిగ్గా శోషించుకోలేదు. దీంతో మెదడు యాక్టివ్‌గా పనిచేయలేదు. దీర్ఘకాలంలో ఇది మెదడు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. కనుక ఉదయం బ్రేక్‌ఫాస్ట్ ను కచ్చితంగా చేయాలి. అలాగే భోజనానికి, భోజనానికి మధ్య గ్యాప్ మరీ ఎక్కువగా కూడా ఉండకూడదు.ఇయర్ ఫోన్స్..కొందరు ఒకే సమయంలో అనేక పనులను చేస్తుంటారు. ఒకేసారి ఏదైనా ఒక పని మీద మాత్రమే ధ్యాస పెట్టాలి. అన్ని రకాల పనులను ఒకేసారి చేయడం వల్ల మెదడుపై భారం పడుతుంది. దీంతో మెదడుకు ఆలోచనా శక్తి తగ్గిపోతుంది. మెదడు షార్ప్‌గా పనిచేయదు. కనుక ఒక సమయంలో ఒకే పని మీద దృష్టి పెట్టాలి. దీంతో మెదడుపై ఒత్తిడి పడకుండా చూసుకోవచ్చు. కొందరు నిరంతరాయంగా ఇయర్ ఫోన్స్ పెట్టుకుని పెద్ద వాల్యూమ్‌తో మ్యూజిక్ వింటుంటారు. కానీ ఇలా చేయడం కరెక్ట్ కాదు. దీని వల్ల దీర్ఘకాలంలో చెవుల వినికిడి శక్తిపై ప్రభావం పడుతుంది. అలాగే మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గిపోతాయి. కనుక ఇయర్ ఫోన్స్‌ను ఎక్కువగా ఉపయోగించకూడదు.నిద్రలేమి..ప్రస్తుతం చాలా మంది రోజూ బిజీ జీవితం గడుపుతున్నారు. అయితే దీని వల్ల ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. కానీ వీటి నుంచి బయట పడకపోతే దీర్ఘకాలంలో మెదడు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. ఇలా జరిగితే అల్జీమర్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో వెల్లడైంది. అలాగే చాలా మందిని నిద్రలేమి సమస్య ఇబ్బందులకు గురి చేస్తోంది. రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించకపోయినా కూడా ఆ ప్రభావం మెదడుపై పడుతుందట. దీంతో మెదడులోని కొన్ని భాగాలు కుంచించుకుపోయి అది మనిషి జ్ఞాపకశక్తిపై ప్రభావం చూపిస్తుందని సైంటిస్టులు అంటున్నారు. కనుక ఈ అలవాట్లు ఉన్నవారు వెంటనే వాటిని మానుకుంటే మంచిది. లేదంటే మెదడు ఆరోగ్యం దెబ్బ తిని తీవ్రమైన అనారోగ్య సమస్యల వస్తుంది.

# ఇసుక దిబ్బపై నందనవనం ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో దుబాయ్ ప్రత్యేకమైనది

**హైదరాబాద్:**ప్రపంచ పర్యాటక ప్రదేశాల్లో దుబాయ్ ప్రత్యేకమైనది. ఎడారి దేశంలో వెలసిన ఈ అద్భుత నగరి భూతల స్వర్గంగా వినుతికెక్కింది. దుబాయ్‌లో ఉన్న ఆకర్షణీయమైన ప్రదేశాల్లో ఈ మిరాకిల్ గార్డెన్ ఒకటి. ప్రపంచంలో అతిపెద్ద సహజమైన పూల తోటగా రికార్డులకెక్కింది. సృజనాత్మకత మేళవింపుతో రూపుదిద్దుకున్న ఈ నందనవనంలో అణువణువూ అచ్చెరువొ ందిస్తుంది. బంతిపూలు, గులాబీలు ఇలా పూలజాతులను లెక్కిం చడం అందరికీ సాధ్యమేయ్యే పనికాదు.ఈ తోటకు ఏ రోజు వెళ్లినా సుమారు 15 కోట్ల విరులు పలకరిస్తాయంటే ఆశ్చర్యం కలగకమానదు. ఈ గార్డెన్ 72వేల చదరపు మీటర్ల వైశాల్యంలో విస్తరించి ఉంది. మర్మయోగి సినిమాలోని ఆరుద్ర పాట 'నవ్వుల నదిలో పువ్వుల పడవ' అన్నట్టే ఉంటుందీ ఉద్యానవనం. ఒక్క పడవే కాదు, పూల కోట, పూల గడియారం, ఎగబాకిన తీగలతో ఏర్పడిన సాఫ్ట్‌టాయ్స్ చూపు తిప్పుకో



నివ్వదు. హృదయాకారంలో ఉన్న ఈ పూల వనం దారుల్లో నడుస్తూ ఉంటే 'ఇది మైమరపించే హాయి.. ఇక రానే రాదీ రేయి' అని ఆరుద్ర చెప్పిన అనుభూతే కలుగుతుంది! ప్రఖ్యాతమైన భవనాల నమూనాలను పూలతో నిర్మించిన ఈ గార్డెన్ పేరుకు తగ్గట్టుగానే మిరాకిల్!అబ్బో.. ఎన్ని వింత లో! వంద రకాలకుపైగా పూల జాతులు ఉన్న ఈ ఉద్యానవనంలో సృష్టిలో ఉన్న అన్ని రంగులూ కనువిందు చేస్తాయి. ఈ వన్నెల వనంలో ల్యాండ్ అయినట్లుగా ఉన్న ఎయిర్ బస్ 380 నమూనా కూడా పూల మొక్కలతోనే నిర్మించారు. ఈ సూపర్ జంబో ఎయిర్ క్రాఫ్ట్ కోసం అయిదు లక్షల పూల మొక్కలు ఉపయోగించారట. ఒక రూపం కోసం అత్యధిక పూలు వినియోగించిన నిర్మాణంగా ఇది గిన్నిస్ ప్రపంచ రికార్డుల్లోకి ఎక్కింది. ఇందులోనే ఉన్న బటర్ ఫ్లై పార్క్ మరింతగా అలరిస్తుంది.పూల వర్ణాలకు పోటీగా రంగురంగుల సీతాకోక చిలుకలు విరులపై వాలుతూ, గాల్లో తేలుతూ పర్యాటకులకు ఆనందాన్ని పంచుతాయి. కనువిందు చేసే ఈ దృశ్యాలు ప్రకృతి ప్రేమికులను మాత్రమే కాదు ఫొటోగ్రఫీలో రాణిస్తున్నవారికీ కేరాఫ్‌గా నిలుస్తున్నది. నవంబర్ నుంచి మే వరకు ఈ నందన వనానికి పర్యాటకులు తాకిడి అధికంగా ఉంటుంది. కాస్త చల్లదనం ఎక్కువగా ఉండే డిసెంబర్‌లో ఇక్కడ విరులు కొల్లలుగా పూసి అలరిస్తాయి. శని, ఆదివారాల్లో ఉంటుంది.

# 2024లో పెరిగిన హైదరాబాద్ క్రైమ్ రేట్, రూ.297 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్:**2024 ఏడాది చాలా ప్రశాంతంగా గడిచిందని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక నేర నివేదికను సీపీ సీవీ ఆనంద్ ప్రకటించారు. నగర పరిధిలో అన్ని పండగలు ప్రశాంతంగా ముగిశాయన్నారు. నగర భద్రత కోసం హోంగార్డు నుంచి సీపీ వరకు అందరూ ఎంతో కష్టపడ్డారని, వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ క్రైమ్ రేటు ఈ ఏడాది కాస్త పెరిగిందని సీపీ వెల్లడించారు. క్రైమ్ జరిగితే 7 నిమిషాల కన్నా తక్కువ సమయంలోనే సంఘటనా స్థలానికి చేరుకుంటున్నామన్నారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 129 పెట్రోల్ కార్లు, 210 బ్లూ కోల్ట్స్ వాహనాలు, ఇంటర్ సెప్టర్ వాహనాలు నిరంతరం పోలీసింగ్‌లో భాగస్వామ్యం అయ్యాయన్నారు.రూ.297 కోట్లు కొట్టేసిన సైబర్ నేరగాళు 2024లో మొత్తం 35,944 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. గత ఏడాది కంటే ఈసారి 45 శాతం ఎఫ్ఐఆర్ పెరిగాయన్నారు. హత్యలు 13 శాతం తగ్గాయని, అటెంప్ట్ మర్డర్ కేసులు కూడా తగ్గాయని సీపీ వెల్లడించారు. కిడ్నాప్ కేసులు 88 శాతం, ఆస్తి వివాద కేసులు 67 శాతం పెరిగాయన్నారు. 36 రకాల సైబర్ నేరాలు ఈ ఏడాది చూశామన్నారు.

# మీ దీపాన్ని ఆరనివ్వరు 'అనాయాసేన మరణం

**హైదరాబాద్:**'అనాయాసేన మరణం.. వినా దైన్యేన జీవితం..' అని భగవంతుడిని కోరుకుంటారు చాలామంది. రోగాల పాలై, ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ.. దుర్భరమైన మరణం రావొద్దని దైవాన్ని ప్రార్థిస్తారు. ఎన్ని ఆరోగ్య సూత్రాలు పాటించినా.. అవసాన దశలో శరీరానికి ఏవో రుగ్మతలు రావడం ఖాయం. ఎవరో అదృష్టవంతులు రాత్రికి రాత్రి నిద్రలో కన్నుమూస్తారు! వృద్ధాప్యంలో ఎవరికీ భారం కాకుండా, ఎవరినీ దేహీ అనకుండా జీవితం సాగాలంటే మాత్రం అది మీ చేతుల్లోనే ఉంది. వయసులో ఉన్నప్పుడు ముందుచూపు లేకుండా వ్యవహరిస్తే.. ముదిమి వయసులో దేవుడు కూడా మిమ్మల్ని ఉద్ధరించలేడు. రిటైర్మెంట్ ప్లాన్ కచ్చితంగా చేసుకుంటే.. అనాయాసేన మరణం మాటేమిటో గానీ, వినా దైన్యేన జీవితానికి మాత్రం గ్యారెంటీ లభిస్తుంది.యంగ్ ఏజ్‌లో ఉన్నప్పుడు మనిషి జీవితం రాజమౌళి సినిమాలా కలర్‌ఫుల్‌గా అనిపిస్తుంది. వయసు పైబడే కొద్దీ.. ముగింపు లేని డైలీ సీరియల్‌లా భారంగా సాగుతుంది. జీవిత చరమాంకం కూడా సూపర్‌హిట్ కావాలంటే.. రిటైర్మెంట్ ప్లాన్ పక్కాగా ఉండాలి. మీ శేష జీవితాన్ని విశేషంగా గడపాలంటే.. ఇబ్బడిముబ్బడిగా ఆస్తులు కూడబెట్టడం కాదు! నెలకు లక్ష రూపాయల దాకా పెన్షన్ వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసుకుంటే%%% గడ్డాల నాడు కూడా బిడ్డలు మీ మాటలు వింటారు. ఇప్పుడంటే లక్ష వస్తే సరిపోతుంది. ఇప్పుడు మీరు ముప్పయ్‌లో ఉంటే మాత్రం ఈ లెక్క సరిపోదు. మీకు అరవై వచ్చేనాటికి నెలనెలా కచ్చితంగా రూ.2 లక్షలు మీ ఖాతాలో పడితేగానీ.. ప్రశాంత జీవితం గడిపే ఆస్కారం ఉండదు.కొత్త పెన్షన్ విధానంలో ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రిటైర్మెంట్ తర్వాత కచ్చితమైన పెన్షన్ వచ్చే అవకాశం లేకుండా పోయింది. ప్రైవేట్ ఉద్యోగుల సంగతి సరేసరి. ఏ ఉద్యోగం చేస్తున్నా అరవై దాటాక నెలకు



కనీసం రూ.లక్ష వచ్చేలా పెన్షన్ ప్లాన్ చేసుకోవడం చాలా అవసరం. మీరు, మీ తదనంతరం మీ జీవిత భాగస్వామికి కూడా అంతే మొత్తం పెన్షన్ వచ్చేలా ప్లాన్ తీసుకోవాలి. నలభై ఏండ్ల వ్యక్తి నెలకు కనీసం రూ.20 వేల చొప్పున ఎస్ఐపీ కడితే.. రిటైర్మెంట్ నాటికి అది దాదాపు రూ.2 కోట్లకు చేరుతుంది. అప్పుడు ఆ మొత్తాన్ని ఇతర పెట్టుబడి సాధనాల్లో మేలైన దాన్ని ఎంచుకొని ఇన్వెస్ట్ చేసి.. ప్రతినెలా మీకు గ్యారెంటీగా పెన్షన్ వచ్చేలా చూసుకోవాలి. స్పష్టంగా చెప్పాలంటే రిటైర్ అయ్యాక మీరు బంగారు గుడ్డు పెట్టే బాతులా ఉండాలన్నమాట. అంటే మీరున్నంత కాలం ఆదాయం రావాలి. మీరు పోతేనే ఆదాయం వచ్చేపనైతే.. సమస్యలు కొని తెచ్చుకున్నట్టే. కూడబెట్టిన సొమ్మును ఒక్కసారిగా తీసుకోకుండా.. నెలవారీగా వచ్చే ఏర్పాటు చేస్తే.. మీ లెవల్ మరోలా ఉంటుంది.పైసా మే పరమాత్మ..ఈ మాటలు కాస్త కఠినంగా అనిపించినా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుంటేనే తెలివైన వారు అనిపించుకుంటారు. మానవ సంబంధాలన్నీ ఆర్థికం చుట్టూనే తిరుగుతున్నాయి. నెలకు ఎలాంటి ఆదాయం లేకుండా, కేవలం ఆస్తులు మూటగట్టుకొని ముసలితనంలోకి ప్రవేశిస్తే ఆశించిన ఆదరణ దక్కకపోవచ్చు.

'ముసల్ది, ముసలోడు ఎప్పుడు పోతారో!?' అని గోతికాడ నక్కల్లాగా ఎదురుచూస్తుంటారు వారసులు. అదే మీరు కామధేనువు అయితే! అంటే, మీరు బతికి ఉన్నంతకాలం నెలనెలా పెన్షన్ వస్తుందంటే మాత్రం మీ ప్రాణం అదే వారసులకు అపురూపంగా మారుతుంది.ఆస్తుల కోసం హత్యలు చేసే కిరాతకులు కూడా.. పెన్షన్ సొమ్ముకోసం తల్లిదండ్రులను నెత్తిన పెట్టుకొని చూసుకుంటారు. మీకు తిండి పెట్టకపోయినా, మంచి బట్ట కట్టకపోయినా.. మీ మనసు వికలం చెంది ప్రాణానికే ప్రమాదం రావొచ్చని కంగారుప్డతారు. పొద్దునే కొడుకు గుడ్ మార్నింగ్ చెబుతాడు. 'తాత య్యా, బామ్మా బై!' అంటూ మనవలు బడికి దారితీస్తారు. 'ఏం టిఫిన్ చేయమంటారు అత్తయ్యా' అని కోడలు మీ సలహా కోరుతుంది. 'పైసా మే పరమాత్మా హై' అంటే ఇదే!ఆయుష్షు పెంచుతారుఒక్కమాటలో చెప్పాలంటే.. వాళ్ల చేతులు కాలినా మీ దీపాన్ని ఆరనివ్వరన్నమాట. ఒంట్లో నలతగా ఉందంటే చాలు.. హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్తారు. బైపాస్ సర్జరీ చేయిస్తారు. ఇద్దరు కొడుకులు ఉంటే స్టంట్లు నేను వేయిస్తానంటే నేను వేయిస్తానంటూ స్టంట్లు చేస్తారు. ఓ లక్ష ఆసుపత్రి బిల్లు కట్టి మీ ఆయుష్షును పెంచితే.. మరో రెండేండ్లు పెద్ద ప్రాణం ఉంటుందని వారి నమ్మకం. ఆ రెండేండ్లూ నెలకు లక్ష వస్తుందనే ఆశ.ప్రస్తుతం మనదేశంలో పెన్షన్ అందుకుంటున్న వారిలో వందేండ్ల పైబడినవారు ఆరువేల మంది వరకు ఉన్నారు. వీళ్లకు ప్రతినెలా వస్తున్న పెన్షన్ లక్షకు పైనే! ఆ వారసులు వీళ్లను ఎంత ఆరోగ్యంగా చూసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. అందరూ అలా ఉంటారని కాదు! ఈ రోజుల్లో కాసులకే విలువ ఇచ్చేవాళ్లు చాలామంది కనిపిస్తున్నారు. మరో పాతికేండ్లకు ఇంటింటా ఈ తరహా వ్యక్తి ఉండొచ్చు. వారి దురాశే.. పెన్షనర్‌కు శ్రీరామ రక్ష!

# నందినగర్ గడ్డ.. కబ్జాలకు అడ్డా

**హైదరాబాద్:** హైదరాబాద్ నడిబొడ్డున బంజారాల ఆత్మగౌరవాన్ని ప్రతీకగా చెప్పుకునే నందినగర్ మైదానం ఏడాది కాంగ్రెస్ పాలనలో కనిపించకుండా పోయింది. వేలాదిమంది ప్రయాణికులకు అడ్డాగా ఏడాది కిందట ఉన్న నందినగర్ గడ్డ నేడు ఆక్రమణలకు అడ్డాగా మారింది. అధికార పార్టీ నేతల ధనదాహానికి నందినగర్ మైదానం మొత్తం ఇరుకుగా మారడంతో కనీసం ఆర్టీసీ బస్సులు సైతం నిలిపివేశారు. సుమారు ఎకరన్నర స్థలంలో అత్యధిక భాగంలో తాత్కాలిక షెడ్లు, డబ్బాలు, బిల్డింగ్ మెటీరియల్ వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని కొంతమంది అధికార పార్టీ నేతలు అద్దెలు వసూలు చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా.. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన రెవెన్యూశాఖ అధికారులు కానీ, జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ నోరుమెదపకపోవడం గమనార్హం. సుమారు రూ.150 కోట్ల విలువైన స్థలంలో ఆక్రమణలు జరుగుతున్నా.. పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఏడాదికాలంలో ఎకరం స్థలం కబ్జా..షేక్‌పేట మండల పరిధిలోని సర్వే నంబర్. 403లోకి వచ్చే బంజారాహిల్స్ రోడ్ నం. 14లోని నందినగర్‌లో సుమారు రెండు ఎకరాల ఖాళీ ప్రభుత్వ స్థలం ఉంది. ఈ స్థలానికి ఒక వైపున ఆంజనేయస్వామి ఆలయం ఉండగా, మిగిలిన స్థలం మొత్తం నందినగర్ గ్రౌండ్స్‌గా పిలుస్తుంటారు. ఏడాది కిందటి వరకు ఈ ఖాళీ ప్రభుత్వ స్థలంలో భారీ బహిరంగ సభలు కూడా జరిగేవి. నగరం నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సులు నందినగర్‌కు వచ్చి వేలాదిమంది



ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేవి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండే నందినగర్ గ్రౌండ్స్‌లో పదేండ్ల కిందట సీసీ రోడ్డు వేయడంతో పాటు రోడ్డుకు రెండు వైపులా ఖాళీ స్థలాన్ని బస్‌స్టాప్‌గా వినియోగించేవారు. అయితే ఏడాది కిందట కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్రమణలు ప్రారంభమయ్యాయి.రోడ్డుకు రెండు వైపులా ఇష్టారాజ్యంగా హోటళ్లు, డబ్బాలు, ఇసుక వ్యాపారులు తిష్టవేశారు. దీంతో పాటు టీ స్టాళ్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు ఆక్రమణలకు తెగబడ్డారు. దీనికి తోడు ప్రభుత్వ స్థలాన్ని ఎలాగైనా దక్కించుకోవాలనుకుంటున్న కొంతమంది భూ కబ్జాదారులు తాత్కాలిక షెడ్లను వేసుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ఇలాంటి వారి వద్ద నుంచి కొంతమంది అధికార పార్టీకి చెందిన నేతలు, కార్యకర్తలు భారీగా అద్దెలు వసూలు చేసుకుంటూ.. ఆక్రమణలను ప్రోత్సహిస్తుండడంతో రోజురోజుకూ నందినగర్ గ్రౌండ్స్ కాస్తా ఇరుకు సందుగా మారిపోయింది.నందినగర్ గ్రౌండ్స్‌లో ప్రస్తుతం సుమారు 30 దాకా ఆక్రమణలు ఉన్నాయని, వీటితో పాటు కొన్ని తాత్కాలిక షెడ్లతో సుమారు 2000 గజాల స్థలం కబ్జాకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నందినగర్ గ్రౌండ్స్‌లో బస్సును రివర్స్ చేసుకోవడానికి కూడా అవకాశం లేకపోవడంతో ఆరు నెలలుగా ఇక్కడకు వచ్చే 47 ఎన్, 127 ఎన్ బస్సులను ఆర్టీసీ అధికారులు నిలిపివేశారు. దీంతో తామంతా ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోందని, ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినా.. తమకు ప్రయోజనం లేకుండా పోతోందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షేక్‌పేట మండల రెవెన్యూ అధికారులకు నిత్యం ఫిర్యాదులు వస్తున్నా అధికార పార్టీ నేతల ఒత్తిడితో ఆక్రమణలను తొలగించడం లేదని, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు తెలిపారు. అనితారెడ్డి, తహసీల్దార్, షేక్‌పేట మండలంనందినగర్ గ్రౌండ్ మొత్తం ప్రభుత్వ స్థలంగా రికార్డుల్లో ఉంది. ఇటీవల ల్యాండ్ బ్యాంక్ వివరాలను పరిశీలిస్తుండగా, ఇక్కడి స్థలం కూడా జాబితాలో ఉండడంతో పరిశీలించాం. ఆక్రమణలను తొలగించేందుకు జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం, హైడ్రా అధికారుల సహకారం తీసుకుంటాం. పోలీసు బందోబస్తు తీసుకుని ఆక్రమణల తొలగింపు చేపడతాం.

# రేవంత్‌రెడ్డికి ఆయనకు అంతర్గత ఒప్పందం.. పొన్నాల లక్ష్మయ్య షాకింగ్ కామెంట్స్

**హనుమకొండ:** అసెంబ్లీ పేరుతో సినిమా చూపెట్టారని.. అందులో హీరో ఎవరో విలన్ ఎవరో ప్రజలు అర్థం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. కాంట్రాక్టర్లు రూ,200 కోట్లు ఇవ్వగానే వారు చేసిన తప్పులు మాఫీ అవుతాయా అని ప్రశ్నించారు. ఆదానితో రేవంత్‌రెడ్డికి అంతర్గత ఒప్పందం ఉందని ఆరోపించారు. అందుకే ఆయనపై రాష్ట్రానికి వచ్చిన రాష్ట్రపతికి ఆదానిపై ఫిర్యాదు చేయలేదన్నారు.ప్రజలను తప్పు దారిపట్టించేందుకు అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఆదాయం మూడున్నర రెట్లు పెరిగిందని అన్నారు. నిజ జీవితంలోనూ లోన్ అనేది ఒక భాగమన్నారు.అప్పులు ఉన్నాయి కాబట్టి సంక్షేమ కార్యక్రమాలు చేయడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు అంటున్నారు..



దేశంలోని ఏ రాష్ట్రంలో ఎక్కడా ఇలా లేదని అన్నారు. లోన్లు పరిమితులకు లోబడే వస్తాయని స్పష్టం చేశారు. పబ్లిసిటీ కోసం అదానీ అంశంలో రేవంత్ రెడ్డి ర్యాలీ తీశారు.. కనీసం తెలంగాణ గవర్నర్‌ను కలిశారా అని పొన్నాల లక్ష్మయ్య నిలదీశారు.హైడ్రాతో పేదలను రోడ్డున పడేస్తున్నారు: మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌పదేళ్ల పాటు అన్ని పండుగలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారికంగా జరిపారని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. బతుకమ్మ పండుగకు చీరలు.. రంజాన్, క్రిస్మస్ పండుగలకు గిఫ్ట్స్ అందించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరితే ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. హైడ్రాతో పేదలను రోడ్డున పడేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలన అన్నారని.. ఇప్పటికైనా ప్రతీకార పాలన వీడాలని ప్రార్థిస్తున్నానని దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో కాల్పుల కలకలం.. చికిత్స పొందుతూ ఒకరు మృతి



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో కాల్పులు కలకలం సృష్టించాయి. మండలంలోని మాధవరంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరిపై కాల్పులు జరిపారు. దీంతో హనుమంతు (50), రమణ (30) తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరిని రాయచోటి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా చికిత్సపొందుతూ హనుమంతు ఆసుపత్రిలో మరణించాడు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. బాధితులిద్దరు పాత సామానుల వ్యాపారం చేస్తున్నారని పోలీసులు వెల్లడించారు. కాల్పులకు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# వరుసగా రెండో రోజూ.. ప్రకాశం జిల్లాలో మరోసారి భూకంపం



**ప్రకాశం:** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో మరోసారి భూ ప్రకంపనలు వచ్చాయి. జిల్లాలోని ముండ్లమూరు మండలంలో సెకను పాటు భూమి కంపించగా.. సింగన్నపాలెం, మారెళ్లలో భూకంపం వచ్చింది. శనివారం కూడా ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో భూ మి కంపించిన విషయం తెలిసిందే. వరుసగా రెండు రోజులు భూ ప్రకంపనలు రావడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.శనివారం రిక్టర్ స్కేల్‌పై 3.1 తీవ్రతతో భూకంపం సంభవించినట్టుగా హైదరాబాద్‌లోని ఎన్‌జీఆర్ఐ వెల్లడించింది. ప్రకాశం జిల్లా పశ్చిమ అద్దంకి ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నదని తెలిపింది. ముండ్లమూరు మండలంలో సుమారు రెండు సెకన్లపాటు భూమి కంపించినట్టుగా స్థానికులు పేర్కొన్నారు. శంకాపురం, తాళ్లూరు, పసుపుగల్లు, మారెళ్ల, వేంపాడు, తూర్పు కంభంపాడు, రామభద్రాపు రం, గంగవరం, వంటి సమీప గ్రామాల్లోనూ భూమి కంపించిందని పేర్కొన్నారు. దీంతో ముండ్లమూరు పాఠశాలలో విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు సైతం బయటకు వచ్చారు.

# మొహాలీలో కుప్పకూలిన మూడంతస్తుల బిల్డింగ్.. 20 ఏండ్ల యువతి దుర్మరణం



**చండీగఢ్:** పంజాబ్‌లోని మొహాలీలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఘటనలో 20 ఏండ్ల యువతి మరణించింది. ఆమెను హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన దృష్టి వర్మగా గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. మొహాలీ జిల్లాలో ఓ భవనంలో బేస్‌మెంట్ కోసం తవ్వకాలు జరుగుతుండగా.. పక్కనే ఉన్న మూడంతస్తుల భవనం శనివారం సాయంత్రం కుప్పకూలింది. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృంధాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.ఇప్పటి వరకు ఓ యువతి మృతదేహాన్ని వెలికి తీశామని, భవనం శిథిలాల కింద పది మంది వరకు చిక్కుకుని ఉంటారని అధికారులు తెలిపారు. ఇప్పటికే పలువురిని రక్షించామని, అత్యవసర చికిత్స నిమిత్తం వారిని దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. కూలిపోయిన బిల్డింగ్‌లో జిమ్ కూడా నడుస్తున్నట్లు చెప్పారు. కాగా, ఈ ఘటనపై బీఎన్ఎస్ 105 భవనం కూలిపోవడంపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సింగ్ విచారం వ్యక్తం చేశారు. బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# క్రిస్‌మస్ వెలుగులు చిత్రంగా కోరిన కానుకలిచ్చే శాంటాక్లాజ్ పండుగనాడు వస్తాడు


కోరిన కానుకలిచ్చే శాంటాక్లాజ్ పండుగనాడు వస్తాడు. ఆ బహుమతి కోసం పిల్లలే కాదు, పెద్దలూ ఎదురు చూస్తుంటారు. క్రిస్‌మస్ పండుగంటే క్రిస్‌మస్ తాతతో పాటు చూడచక్కగా ముస్తాబు చేసిన చెట్టు, గిఫ్ట్‌బాక్స్‌లు, స్నోమాన్, జింకలు, రంగుల రిబ్బన్లలాంటివీ గుర్తొస్తాయి. అయితే ఇప్పుడివన్నీ కాంతులు విరజిమ్ముతూ లైట్ల రూపంలో కనువిందు చేస్తున్నాయి. క్రిస్‌మస్ పండుగ అలంకరణలో వీటిని చేరిస్తే అటు అందం, ఇటు కొత్తదనం రెండూ ఉన్నట్టే.కీస్తు పుట్టిన రోజును క్రిస్మస్ పర్వదినంగా చేసుకుంటారు క్రైస్తవులు. తాము పవిత్రంగా భావించే ఒక చెట్టుతో పాటు, ఇంటినీ, ఇంటి ఆవరణనూ ముచ్చటగా అలంకరించుకుంటారు. ముఖ్యంగా వెలుగులు పంచే విద్యుద్దీపాలను అందులో భాగం చేస్తారు. ఇందులో ఎవరి అభిరుచి.. ఎవరి ప్రత్యేకత వారిది. తాము దేవుని బిడ్డలమని తెలిపేలా నక్షత్రాకృతిని పోలిన లైట్‌ను ఇంటి బయట వేలాడదీస్తారు.క్రీస్తు ఆగమనాన్ని సూచించే నక్షత్రం వెలుగులు తమ ఇంటా విరజిమ్మాలని వాళ్ల



ఆకాంక్ష. అందుకే క్రిస్‌మస్ సందర్భంగా నక్షత్రంతోపాటు మరెన్నో రకాల లైట్లను డెకరేషన్‌లో భాగం చేసుకుంటారు. క్రిస్‌మస్ తాత, ఆయన బండికి ఉండే జింకలు, మంచుతో చేసే స్నోమ్యాన్ లాంటివెన్నో చలికాలంలో వచ్చే ఈ పండుగకు సంకేతాలుగా కనిపిస్తుంటాయి. వీటన్నింటినీ లైట్ల రూపంలో తయారు చేస్తున్నారు నేటి తరం డిజైనర్లు. ఈ క్రిస్‌మస్ పండుగకు ఎంతో విభిన్నంగా కనిపించే ఈ కరెంటు దీపాలే కొత్త ట్రెండ్‌గా మారాయి.స్నోమ్యాన్ ఇంటికిఎరుపు, ఆకుపచ్చ రంగులు కలగలిపిన శాటిన్ రిబ్బన్‌ను క్రిస్‌మస్ అలంకరణలో ఉపయోగిస్తారు. దాన్ని ముడి వేసి 'బో'లా కనిపించేలా చేసి గోడలు, కంచెలు, టేబుళ్ల మీద అందంగా అమర్చుతుంటారు. అదే తరహాలో కనిపించే క్రిస్‌మస్ బో లైట్లు మార్కెట్లో దొరుకుతున్నాయి. అటు ముస్తాబు చేసినట్టు, ఇటు వెలుగులు అద్దినట్టు కనిపించడం వీటి ప్రత్యేకత. ఇక, జింకల బండి మీద వెళ్లే క్రిస్‌మస్ తాతతో పాటు ఆయన ఇచ్చే కానుకలు కూడా లైట్ల రూపంలో తయారవుతున్నాయి.పొడి వాతావరణంలోనూ మంచుకురిసిన అనుభూతి కలగాలంటే స్నోమ్యాన్ లైట్లను ఇంటి ముందు పెడితే సరి! వెలిగే ఫౌంటెయిన్లు, తెలుపు, బంగారు రంగుల జింకలూ కూడా విద్యుద్దీపాల రూపం ఎత్తుతున్నాయి. ప్లగ్ సాయంతో కరెంటుకు అనుసంధానం చేసి వెలిగించేవి ఈ తరహా లైట్లలో కొన్నయితే, బ్యాటరీతో నడిచేవి, మరికొన్ని. చేసుకోవచ్చు.

# బలహీనపడిన వాయుగుండం ఏపీలో మరో 2 రోజులు వర్షాలు..!

**హైదరాబాద్:**పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం శనివారం రాత్రి తర్వాత బలహీనపడింది. ప్రస్తుతం తీవ్ర అల్పపీడనంగా మారింది. ఇవాళ సాయంత్రం కల్లా పూర్తిగా సముద్రంలోనే బలహీనపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. అయితే దీని ప్రభావం ఇవాళ ఉదయం వరకూ ఉత్తరాంధ్ర, ఒడిశా తీర ప్రాంతాలపై ఉంటుందని పేర్కొంది. మీ నగరంలో వాతావరణం తెలుసుకునేందుకు ఇక్కడ క్లిక్ చేయండిఈ ప్రభావంతో ఏపీలో ఇవాళ ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షాలు కురిసే సూచనలు అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. రేపు కూడా ఆయా జిల్లాల్లో తేలికపాటి వానలు పడొచ్చని అంచనా వేసింది.ఇవాళ కూడా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం హెచ్చరించింది. ఇక రేపు కూడా కోస్తా, రాయలసీమలో అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది.సీఎం సమీక్షభారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం సమీక్షించారు. అన్ని స్థాయిల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండి పనిచేయాలని ఆదేశించారు. సీఎంవో అధికారులు ఆయా జిల్లాల్లో





ప్రస్తుత పరిస్థితులపై సీఎంకు వివరించారు. కలెక్టర్లు, జిల్లా స్థాయిలో అధికారులు తీసుకుంటున్న చర్యలను సీఎంకు తెలియజేశారు. భారీ వర్షాలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసినట్లు, స్కూళ్లకు సెలవు ప్రకటించినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో పంటలు దెబ్బతిన్నాయని, వర్షాలు తగ్గాక పంట నష్టంపై వివరాలు సేకరిస్తామన్నారు. రైతులకు తక్షణ సాయం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. వర్షాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులు చేరేలా చూడాలన్నారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.రేపట్నుంచి తెలంగాణలో వర్షాలుతెలంగాణకు వాతావరణశాఖ రెయిన్ అలర్ట్ ఇచ్చింది. ఇవాళ పొడి వాతవరణం ఉంటుందని తెలిపింది. అయితే డిసెంబర్ 23 తేదీ నుంచి రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఎలాంటి హెచ్చరికలు లేవని స్పష్టం చేసింది. డిసెంబర్ 27వ తేదీ వరకు తెలంగాణలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు పలుచోట్ల పడుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఎలాంటి హెచ్చరికలు లేవని తెలిపింది.ఇక ఇవాళ ఉదయం పలు జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని హైదరాబాద్ వాతవరణ కేంద్రం తెలిపింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా యువత ముందుకు సాగాలి




- తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు కృషి చేయాలి
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి
- మిరుదొడ్డి లో యాంటీ డ్రగ్స్ 2కే రన్
- 2కే రన్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**దుబ్బాక :** డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా యువత ముందుకు సాగాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో ఆదివారం డ్రగ్స్ కు వ్యతిరేకంగా సిద్దిపేట రన్నర్ అసోసియేషన్,యాంటీ డ్రగ్స్ యూత్ వారి నిర్వహించిన 2కే రన్ కార్యక్రమం ను దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడానికి తొలి ప్రయత్నం దుబ్బాక నియోజకవర్గం నుండే మొదలు పెట్టడం జరిగిందన్నారు. విదేశాల నుంచి డ్రగ్స్ మన దేశానికి చేరి







యువతకు పెను బూతంగా పరిణమించిందన్నారు. తెలంగాణ సమాజంలో పల్లె పల్లె కు డ్రగ్స్ మహమ్మారి పట్టి పీడిస్తుందన్నారు. యువత మేలుకొని కచ్చితంగా ఈ డ్రగ్స్ అనే మహమ్మారిని మన రాష్ట్రం, దేశం నుండి తరిమేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బిజీ జీవితం గడుపుతున్నారని, పిల్లల పై పర్యవేక్షణ లేకపోవడంతో పలు వ్యాసనాలకు లోనై ఆగమవుతున్నరన్నారు. తల్లిదండ్రులు పిల్లల పై ఒక కన్నేసి ఉంచాలన్నారు. గ్రామాల్లో మద్యం పార్టీ లు నిత్యకృత్య మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశానికి వెన్నుముక అని, ఉన్నత శిఖరా లు అధిరోహిం చడానికి కృషి చేయాలన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేస్తున్న సిద్దిపేట రన్నర్ అసోసియేషన్, యాంటీ డ్రగ్స్ యూత్ వారిని అభినందించారు. డ్రగ్స్ మహ మ్మారిని మన ప్రాంతంలోకి రాకుండా అందరూ పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకట య్య,రాష్ట్ర నాయకులు భూంపల్లి మనోహర రావు,తోట కమలకర్ రెడ్డి, రాజు, బాపురెడ్డి,శివాజీ గణేష్,మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు సిద్దిపేట కు గవర్నర్ రాక



- నేటి నుంచి సిద్దిపేటలో మూడు రోజుల పాటు ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు
- ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథిగా గవర్నర్ హాజరు
- రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి
- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ
- సిద్దిపేటలో ఏబీవీపీ మీడియా సమావేశం



**సిద్దిపేట :**

సిద్దిపేట పట్టణంలో జరుగుతున్న 43వ ఏబీవీపీ రాష్ట్ర మహాసభలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ తెలిపారు. ఆదివారం అబీవీపీ సభా ప్రాంగణంలో ఏబీవీపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏబీవీపీ రాష్ట్ర మహాసభల్లో విద్యా వ్యవస్థ, వాటి సమస్యలపై పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో 14 మంది ఏబీవీపీ నాయకులను జైల్లో పెట్టిందని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం పడిపోవడానికి ఏబీవీపీ నాయకులు ఎంతో కృషి చేశారని ఆమె అన్నారు.
సిద్దిపేట లో జరుగుతున్న మహాసభలకు అన్ని సిద్ధం చేశామన్నారు. పోరాటాల చరిత్ర గల సిద్దిపేట లో ఏబీవిపి రాష్ట్ర మహాసభల్లో పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు



- కానిస్టేబుల్ నవీన్ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేత

**కోహెడ, డిసెంబర్ 22**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ నవీన్ కుటుంబానికి తోటి కానిస్టేబుల్ మిత్రులు అండగా నిలిచారు. కోహెడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న పెంబర్తి నవీన్ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఉమ్మడి మెదక్ జిల్లా 2012 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళ్ళు అందరూ కలిసి తమ వంతు సాయంగా రూ. 5 లక్షలు జమ చేసి నవీన్ ఇద్దరి పిల్లలపై ఫిక్స్ డ్ డిపాజిట్ చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన యాభై మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతల నిర్మూలనకు సాంస్కృతిక చైతన్యమే పరిష్కారం

- నైతిక విలువల పెంపుకు కృషి జరగాలి
- వక్త నందిని భగవాన్ రెడ్డి
- అన్ని వ్యవస్థలను ధ్వంసం చేస్తోంది రాజకీయ వ్యవస్థ : టీజేఏసీ చైర్మన్ జి. పాపయ్య
- సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మంజీర స్వరం సమావేశం
- చర్చాగోష్ఠిలో పాల్గొన్న కవులు, రచయితలు సాంస్కృతిక చైతన్య వాహికలు

**సిద్దిపేట :**







సాంస్కృతిక చైతన్యం ద్వారానే సామాజిక రుగ్మతల నిర్మూలన జరుగుతుందని రిటైర్డ్ ఉపాధ్యాయులు, రచయిత నందిని భగవాన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంజీరా రచయితల సంఘం ఆధ్వర్యంలో సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో "మంజీర స్వరం" సమావేశం నిర్వహించారు. టీజేఏసీ అధ్యక్షులు జి. పాపయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన వక్తగా భగవా న్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనాదిగా సమాజం లో స్థిరపడి పోయిన కులం, మతం, ప్రాంతం అనే భావనలు అసమానతను, అనైక్యతకు దారి తీస్తున్నాయన్నారు. అంతిమంగా అవి అభివృద్ధి కి ఆటంకంగా పరిణమిస్తున్నాయన్నారు. ప్రజాస్వామిక దృక్పథంతో, హక్కుల, అసమానతల ప్రాతిపదికన ప్రారంభమైన అస్థిత్వ ఉద్యమాలు కొంతవరకు విజయం సాధించిప్పటికీ సమాజం లో కుల స్పృహ హద్దులు దాటుతున్నదని అన్నారు. ఫలితంగా తమ కులం గొప్పదంటే.. తమ కులం గొప్పది అనే భావన మరింత పెరుగుతున్నదన్నారు. కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను రాజకీయ వ్యవస్థ తన ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నదన్నారు. తమ హక్కులను సాధించుకునే వరకు కుల ఉద్యమాలు ఉంటే బాగుంటుందని, అది ఐక్యతను దెబ్బ తీయ కుండా ఉండాలని అన్నారు. మత భావనలు కూడా సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నాయని అన్నారు. భారత దేశం లో హిందూ మత పునాదుల పై నిర్మించబడిన సమాజం లో క్రమంగా బౌద్ధం, జైన మతాలు వచ్చాయని అన్నారు. అటు తరువాత ఇస్లాం, క్రిస్టియన్ మతాలు ప్రవేశించాయని అన్నారు. ఒక మతం పై మరో మతం ఆధిపత్యం చేలాయించాలనే ఉద్దేశ్యం, మత విస్తరణ భావనల నేపథ్యంలో మత ఘర్షణలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ మత ఘర్షణల్లో వేలాది మంది ప్రాణాలు పోయాయన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయం లో హిందూ, ముస్లింలు నాకు రెండు కళ్ల లాంటివని చెప్పిన మహ్మద్ అలీ జిన్నా దేశానికి స్వాతంత్ర్యం వచ్చే సమయానికి ముస్లిం లకు ఒక దేశం ఉండాలని పాకిస్థాన్ విభజన కు డిమాండ్ చేశాడని అన్నారు. ఆ సందర్భం లో జరిగిన మత ఘర్షణల్లో వేలాది మంది మరణించారన్నారు. ఈ మత విద్వేషం చివరికి గాంధీని చంపేవరకు వెళ్లిందన్నారు. ఆ మూలాలు ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయన్నారు. సమాజంలో ఉన్న కుల, మత వివక్షవల్ల మనుషుల మధ్య మానవ సంబందాలు, ఐక్యత దెబ్బతింటున్నాయన్నారు. దళితులపై అగ్రవర్ణాల ఆధిపత్య ధోరణి, స్త్రీలపై పురుషాధిపత్య ధోరణి సామాజిక వికాసాన్ని కుంటు పడేశాయన్నారు. సమాజంలో ఈ భావన పోవడానికి బలమైన సాంస్కృతిక చైతన్యం, ఉద్యమం రావాల్సిన అవసరం ఉందన్నారు. చైనాలో మావో ఆధ్వర్యంలో విప్లవం విజయవతమైన తరువాత తిరిగి ఆయన సాంసృతిక ఉద్యమానికి పిలుపునిచ్చారన్నారు. అక్కడ సాంసృతిక ఉద్యమం బలంగా ఉన్నన్ని రోజులు సమా జం బాగుందని, తరువాత క్రమంగా పతనం అవుతూ వచ్చిందని ఉదహరించారు. అన్ని రకాల అసమానతలు, సమాజిక రుగ్మతలు పోవాలంటే దేశం లో సాంసృతిక చైతన్యం రావాలని అందుకు కవులు, రచయిత లు, సామాజిక వేత్తలు, విద్యావంతులు, బుద్ధి జీవులు ముందుకు రావాలన్నారు. నైతిక విలువలు గల, గొప్ప మానవ సంబదాలు కలిగిన సమాజం నిర్మాణా నికి పూనుకోవాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన టీజేఏసీ చైర్మన్ పాపయ్య మాట్లాడుతూ రాజకీయ వ్యవస్థ అన్ని వ్యవస్థ లను ధ్వంసం చేస్తున్నదని ప్రస్తుత రాజకీయ వ్యవస్థ కు ప్రత్యామ్న యంగా మరో రాజకీయ వ్యవస్థ వస్తేనే సామాజిక రుగ్మతలు రూపుమాప బడతాయని అన్నారు. చర్చగోష్టి లో మంజీరా రచయితల సంఘం అధ్యక్షులు రంగా చారి, ప్రధాన కార్యదర్శి సిద్దంకి యాదగిరి, ఉపాధ్య క్షుడు అలాజ్ పూర్ శ్రీనివాస్, తెలంగాణ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి గంభీర్ రావు పేట యాదగిరి, మరసం కార్యవర్గ సభ్యుడు మచ్చ రాజ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయుడు పద్మారెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా ను భర్తరఫ్ చేయాలి

## - భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ వ్యాఖ్యలు



**చేర్యాల, డిసెంబర్ 22** అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చేర్యాల లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తో కలిసి పాల్గొని,ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన మన అంబెడ్కర్ నీ,బిజెపి పార్టీ ఏ విధంగా చూస్తుందో ఈ సంఘటనతో అర్థం అయింది అని తెలిపారు. మేము కూడా ఈ సంఘటన పై పార్లమెంటు లో నిరసన తెలియజేశాం అని గుర్తు చేశారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీ,దేశ చరిత్రను ప్రపంచానికి తెలిసేలా చేసిన అంబేద్కర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టం అని చామల కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి,యూత్ కాంగ్రెస్ నాయకులు భూమని బాలరాజు,సోషల్ మీడియా అధ్యక్షులు అందే నాని,పోరండ్ల వెంకటేశ్వర్లు,తాటికొండ సదానందం,మల్లిగారి ధనుష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంభాల్‌లో కొనసాగుతున్న తవ్వకాలు.. బయటపడిన 150 ఏళ్ల నాటి మెట్ల బావి



**లక్నో:** ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో తవ్వకాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని చందౌసి ప్రాంతంలో ఒక మెట్ల బావిని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) బృందం గుర్తించింది. సంభాల్ జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా ఆదివారం ఈ విషయాన్ని మీడియాకు తెలిపారు. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో150 ఏళ్ల నాటి 'బావోలి'ని కనుగొన్నట్లు చెప్పారు. ఈ మెట్ల బావి చుట్టూ నాలుగు గదులతో కూడిన పాలరాతి నిర్మాణాలు, కొన్ని అంతస్తులు ఉన్నాయని వివరించారు. 'ఈ అహ్-బావోలి తలాబ్‌ను బిలారి రాజు తాత కాలంలో నిర్మించినట్లు తెలుస్తున్నది. రెండు, మూడు అంతస్తులు పాలరాతితో, పై అంతస్తులు ఇటుకలతో నిర్మించారు. తవ్వకం చుట్టూ నాలుగు గదులు ఉన్నాయి' అని మీడియాతో అన్నారు.కాగా, శనివారం స్థానికంగా సమావేశం నిర్వహించిన తర్వాత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో అక్కడ తవ్వకాలు ప్రారంభమైనట్లు జిల్లా కలెక్టర్ రాజేంద్ర పెన్సియా తెలిపారు. మెట్ల బావిని గుర్తించిన నిర్మాణం పూర్తిగా మట్టితో కప్పి ఉందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది మట్టిని తొలగిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం 210 చదరపు మీటర్లు మాత్రమే బయట పడిందని తెలిపారు. మిగిలిన ప్రాంతం ఆక్రమణలో ఉందన్నారు. ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## క్రియాయోగ ధ్యానంతో సాఫల్యవంతమైన జీవితం..!!




**హైదరాబాద్:** ప్రాచీన భారతీయ రుషి పరంపర నుంచి వరంగా వచ్చిన సనాతన క్రియాయోగ ధ్యానం అభ్యసించడం ద్వారా ఆనందకరమైన, సాఫల్యవంతమైన జీవితం సాధ్యమని యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు స్వామి స్మరణానంద తెలిపారు. ఈ ధ్యానం ద్వారా శారీరక రుగ్మతలు తొలగి, మానసిక వైఫల్యాలు అధిగమించి ఆధ్యాత్మిక అజ్ఞానాన్ని తొలగించుకోగలుగుతారని ఆయన చెప్పారు.ఈ ధ్యానం ద్వారా నిశ్చలత్వం ఏర్పడి ఉత్తమ నిర్ణయాలు తీసుకోగలుగుతారని ఆయన అన్నారు. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ ప్యారడైజ్ సమీపంలోని ఆర్య వైశ్య అభ్యుదయ సంఘం హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామి స్మరణానంద ప్రసంగించారు. క్రియాయోగం శాస్త్రీయమైనదని, దీని అభ్యాసం ద్వారా శాస్త్రీయ ఫలితాలు సాధ్యమని ఆయన తెలిపారు.

క్రమబద్ధంగా ఈ ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు భగవదాన్వేషణలో సత్వర పురోగతి సాధ్యమని ఆయన తెలిపారు.పరమహంస యోగానంద స్థాపించిన వైఎస్ఎస్ క్రియాయోగ పాఠాలు, అందులో పేర్కొన్న పద్ధతులు సాధకులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. వైఎస్ఎస్ పాఠాల ద్వారా ప్రయోజనం పొందాలని స్వామి స్మరణానంద సాధకులకు సూచించారు. కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు, క్రియోయోగులు వేలాదిగా పాల్గొన్నారు.

## వాట్సాప్ యూజర్లపై పెగాసస్ నిఘా




**న్యూయార్క్:** వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌లలో అక్రమంగా పెగాసస్ స్పైవేర్‌ను జొప్పించిందని ఆరోపిస్తూ ఇజ్రాయెల్‌కు చెందిన ఎన్ఎస్ఓ సంస్థపై మెటా దాఖలు చేసిన కేసులో అమెరికా కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌ల హ్యాకింగ్‌కు ఎన్ఎస్ఓ గ్రూప్‌దే బాధ్యత అని స్పష్టం చేసింది. వాట్సాప్‌లోని బగ్‌ను ఉపయోగించుకొని అక్రమంగా స్పైవేర్‌ను జొప్పించిందని ఎన్ఎస్ఓ గ్రూప్‌పై మెటా సంస్థ 2019లో అమెరికా కోర్టును ఆశ్రయించింది.ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఫిల్లిస్ హమిల్టన్.. 1400 మంది వాట్సాప్ వినియోగదారుల డివైజ్‌లు లక్ష్యంగా మారడానికి పెగాసస్ స్పైవేర్ తయారుచేసిన ఎన్ఎస్ఓ గ్రూప్‌దే బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సంస్థ సంబంధిత చట్టాల్లోని నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొన్నారు. కోర్ట్ వ్యాఖ్యల పట్ల మెటా సంస్థ హర్షం వ్యక్తం చేయగా, ఎన్ఎస్ఓ గ్రూప్ స్పందించలేదు.భారత్‌లోనూ పెగాసస్ ప్రకంపనలుపెగాసస్ స్పైవేర్ ఉదంతం భారత్‌లోని ప్రకంపనలు రేపిన సంగతి తెలిసిందే. 300 భారతీయ మొబైల్ నెంబర్లపై పెగాసస్‌ను వినియోగించారని 2021లో వార్తలు వచ్చాయి. ఇందులో అప్పటి ఇద్దరు కేంద్రమంత్రులు, ముగ్గురు ప్రతిపక్ష పార్టీల నేతలు, జర్నలిస్టులు, వ్యాపారులు ఉన్నట్టు ఆరోపణలు సంచలనం రేపాయి. అయితే, ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని అప్పటి ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ పార్లమెంటులో ప్రకటించారు. ఇప్పుడు అమెరికా కోర్టు తీర్పు నేపథ్యంలో మరోసారి దేశంలో పెగాసస్ స్పై వేర్ చర్చనీయాంశంగా మారింది.

## మెరుగైన సేవలందించాలి వినియోగదారులకు



**హైదరాబాద్:**సకాలంలో మెరుగైన సేవలందించేందుకు అధికారు లు ప్రత్యేక దృష్టి సారించాలని న్యూఢిల్లీకి చెందిన కేంద్ర జా యింట్ సెక్రటరీ, చీఫ్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ కేజే శ్రీనివాస సూచించారు. శనివారం భువనగిరి పట్టణంలో హెడ్‌పోస్టాఫీస లో ఉన్న పాస్‌పోర్ట్ సేవా కార్యాలయాన్ని ఆయన సందర్శించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలకు వెళ్లేందు కు వినియోగదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న సందర్భంలో వారికి సత్వరమే మెరుగైన సేవలందించేందుకు అధికారులు సహకరించాలన్నారు. జిల్లాకేంద్రంలోని భువనగిరిలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటుతో పరిసర జిల్లాలు అయిన మేడ్చల్ మల్కాజిగిరి, జనగాం, హనుమకొండ, నల్లగొండ, వరంగల్, సిద్దిపేటలకు చెందిన వినియోగదారులకు సకాలంలో సేవలందించాలన్నారు. ప్రస్తుతం ఈ పాస్‌పోర్ట్ కేంద్రంలో రోజుకు సుమా రు 40నుంచి 45 స్లాట్లకు సంబంధించి పాస్‌పోర్ట్‌లకు క్లియరన్స్‌లు ఇస్తున్నామని, దీనిని 90 స్లాట్లకు పెంచేందుకు సత్వర చర్య లు తీసుకుంటామన్నారు. ముందుగా ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ జొన్నలగడ్డ స్నేహజ, రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదు డీజీపీ జితేందర్

**హైదరాబాద్:**ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని తెలంగాణ డీజీపీ జితేందర్ వ్యాఖ్యానించారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. సంధ్య థియేటర్ ఘటనపై స్పందించారు. తాము వ్యక్తిగతంగా ఎవరికీ వ్యతిరేకం కాదని పౌరుల భద్రత, రక్షణ అన్నింటికంటే ముఖ్యమని స్పష్టం చేశారు.ఆయన హీరో కావొచ్చు కానీ క్షేత్రస్థాయి పరిస్థితులను అర్థం చేసుకోవాలని డీజీపీ వ్యాఖ్యానించారు. చట్టప్రకారమే తాము యాక్షన్ తీసుకున్నామని చెప్పారు. ఇలాంటి ఘటనలు పౌరుల భద్రతకు మంచిది కాదన్నారు. ప్రజల భద్రత కంటే సినిమా ప్రమోషన్ ముఖ్యమైన అంశం కాదని స్పష్టం చేశారు.మరోవైపు సినీ నటుడు మోహన్‌బాబు వ్యవహారంపై కూడా డీజీపీ జితేందర్ స్పందించారు. మీడియా ప్రతినిధులపై దాడి నేపథ్యంలో.. చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ ఫైర్.సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనపై పోలీసుల విచారణ కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. ఈనెల 4న సంధ్య థియేటర్ తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందగా, బాలుడు తీవ్రంగా గాయపడి కోమాలో ఉన్నారన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ అంశంపై అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి స్పందింస్తూసంధ్య థియేటర్‌కు వెళ్లేందుకు ఒక్కటే దారి ఉందని, అక్కడికి రావొద్దని పోలీసులు చెప్పినా హీరో అల్లు అర్జున్ లెక్కచేయకుండా వచ్చారని సీఎం తెలిపారు.హీరో అల్లు అర్జున్ ఒక రోజు జైలుకు వెళ్లి వస్తే హీరోలు, నిర్మాతలు, సినిమా



వాళ్లు వెళ్లి పరామర్శించారన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన చిన్నారిని చూసేందుకు ఒక్కరూ కూడా ఆసుపత్రికి వెళ్లలేదన్నారు. ఒకపూట జైలుకు వెళ్లిన హీరోను మాత్రం కాళ్లు చేతులు పోయిన మనిషిని చూడటానికి వెళ్లినట్లు వెళ్లారని మండిపడ్డారు. ఓ మహిళ ప్రాణం పోయిందని, ఆమె కుమారుడు ప్రాణాలతో పోరాడుతున్నాడన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందేనని స్పష్టం చేశారు.మరోవైపు సీఎం వ్యాఖ్యల తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ పేరు ప్రస్తావించకుండానే.. కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. తన క్యారెక్టర్ అసాసినేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. సంధ్య థియేటర్ తొక్కిసలాటపై తప్పుడు ప్రచారం జరుగుతోందన్నారు. రోడ్ షో చేసుకుంటూ వెళ్లామనడం సరికాదన్నారు.అనుమతి లేకుండా వెళ్లామన్నది తప్పుడు ఆరోపణ అని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వంతో తనకు ఎలాంటి వివాదం లేదన్నారు. సినిమా ఇంత పెద్ద హిట్టు అయినా... ఆ సక్సెస్ ను ఆస్వాదిం చలేకపో తున్నా నన్నారు. 15 రోజులుగా ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేకపోతున్నానని అన్నారు. తొక్కిసలాట గురించి మరుసటి రోజే తనకు తెలిసిందన్నారు.అల్లుఅర్జున్ కు బాసటగా బండి సంజయ్:అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేసేలా సీఎం వ్యాఖ్యలున్నాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీపై పగ బట్టినట్లుగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య ముగిసిన తరువాత అసెంబ్లీలో ఎంఐఎం సభ్యుడితో ప్రశ్న అడిగించుకుని సినిమా లెవల్ లో కథ అల్లి మళ్లీ సమస్యను సృష్టించడం సిగ్గు చేటన్నారు.

ఎంఐఎం ఐరన్ లెగ్ పార్టీ అన్న బండి సంజయ్ గతంలో బీఆర్ఎస్ పంచన చేరి ఆ పార్టీని నిండా ముంచిందన్నారు. ఆ పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ కు అదే గతి పడుతుందని దుయ్యబట్టారు. గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు చస్తుంటే ఏనాడైనా పరామర్శించారా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీకో న్యాయం ఇతరులకు ఒక న్యాయమా? అని నిలదీశారు. ఇకనైనా రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలను వీడాలని హితవు పలికారు.అల్లు అర్జున్‌ని టార్గెట్ చేయడం సరికాదని ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరి అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ప్రేరేపించింది కాదన్న ఆమె.... అనుకోకుండా జరిగిన ఘటన అని చెప్పారు. ఈ కేసులో ఇతరులను అరెస్ట్ చేయకుండా, 11గా ఉన్న అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడ్డారు.

# విదేశాలకు వెళ్లినప్పుడు డ్రైవింగ్ చేయాలనుకుంటే ఇండియాలోనే ఇలా ఈజీగా పర్మిషన్ తీసుకోవచ్చు!



**హైదరాబాద్:**అతి త్వరలో విదేశాలకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారా? అయితే అక్కడ కూడా డ్రైవింగ్ చేయాలని మీరు అనుకుని ఉండవచ్చు. విదేశీ రోడ్లపై కారులో డ్రైవ్ చేస్తూ వెళ్తే అదో కిక్కు. కానీ ఇందుకోసం మీకు పర్మిషన్ కావాలి. ఎందుకంటే ఎవరు పడితే వారు విదేశీ రోడ్లపై డ్రైవింగ్ చేస్తే కుదరదు. అందుకోసం మీకు అనుమతి ఉండాలి. అక్కడ డ్రైవింగ్ చేసేందుకు ఐడీపీ అవసరం. ఐడీపీ అంటే ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్. దీని వల్ల విదేశాల్లో డ్రైవింగ్ చేయవచ్చు.ఐడీపీ భారతదేశ డ్రైవింగ్ లైసెన్స్‌తో జతచేసిన అధికారిక పత్రం. ఇది అనేక దేశాలలో గుర్తింపు పొందింది. భారతదేశంలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ తీసుకోవడం సులువే. దానిని ఎలా అప్లై చేయాలో చూద్దాం.. ఐడీపీ పొందడానికి మీకు ఇప్పటికే చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉండాలి. ఇది కాకుండా, సంబంధిత దేశానికి చెందిన మీ పాస్‌పోర్ట్, వీసాను కలిగి ఉండటం అవసరం. మీరు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, ఇతర గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్, ఫారం 4%ూ% (ఐడీపీ అప్లికేషన్ ఫారమ్), హెల్త్ సర్టిఫికేట్, ఫీజు చెల్లింపు రసీదుని కలిగి ఉండాలి.ఐడీపీ పొందేందుకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా దాని ఆఫ్‌లైన్ ప్రాసెస్ గురించి చుద్దాం.. సమీప ప్రాంతీయ రవాణా కార్యాలయాన్ని(ఆర్టీఓ)కు వెళ్లాలి. ఫారం 4 సరిగ్గా నింపాలి. అవసరమైన అన్ని పత్రాలు, దరఖాస్తు ఫారమ్‌లను ఆర్టీఓకి సమర్పించండి. ఇంటర్నేషనల్ డ్రైవింగ్ పర్మిట్ కోసం నిర్ణీత రుసుం జమ చేయాలి. అప్లికేషన్, డాక్యుమెంట్‌ల వెరిఫికేషన్ తర్వాత ఐడీపీ కొన్ని రోజుల్లో జారీ చేస్తారు.ఇక ఆన్‌లైన్ అప్లికేషన్ విషయానికి వస్తే.. రాష్ట్రంలో ఆన్‌లైన్ సౌకర్యం అందుబాటులో ఉంటే రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి. వెబ్‌సైట్‌లో అవసరమైన సమాచారాన్ని అందించడం ద్వారా మీ ఖాతాను క్రియేట్ చేయాలి. ఫారమ్ 4ఆన్‌లైన్‌లో నింపాలి. అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ మోడ్ ద్వారా దరఖాస్తు రుసుం సమర్పించాలి. సమర్పించిన అప్లికేషన్ ప్రింటవుట్ తీసుకొని దానిని ట్రాక్ చేయండి. నిర్ణీత గడువులోగా సంబంధిత చిరునామాకు ఐడీపీ పంపిస్తారు.ఐడీపీ సాధారంగా 1 సంవత్సరం వరకు చెల్లుబాటు అవుతుంది. దాని చెల్లుబాటు వ్యవధి గడువు ముగిసినట్లయితే మీరు మళ్లీ దరఖాస్తు చేయడం ద్వారా దాన్ని పునరుద్ధరించాలి. ప్రతి దేశానికి వేర్వేరు ఐడీపీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసే ముందు అన్ని డాక్యుమెంట్‌లు సరిగ్గా ఉంచుకోవాలి. దరఖాస్తు సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటు గడువు ముగిసి ఉండొద్దు.పరివాహన్ వెబ్‌సైట్‌లోనూ దీనికోసం అప్లై చేసుకోవచ్చు. దేశం వెలుపల నాలుగు చక్రాల లేదా ద్విచక్ర వాహనాన్ని నడపడానికి చట్టపరమైన పత్రం ఐడీపీ. ఐడీపీ ముఖ్య ఉద్దేశం మీ డ్రైవింగ్ అధికారాలను అంతర్జాతీయంగా గుర్తించడం. అనేక కార్ల అద్దె కంపెనీలకు తప్పనిసరి. చట్టానికి అనుగుణంగా ఉండేలా చేస్తుంది. భారతదేశంలో జారీ చేసిన చెల్లుబాటు అయ్యే భారతీయ డ్రైవింగ్ లైసెన్స్‌ని కలిగి ఉండాలి. దరఖాస్తు చేసిన తేదీ నుండి ఆరు నెలల కనీస చెల్లుబాటుతో చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్ కలిగి ఉండటం తప్పనిసరి. దీనికి అప్లై చేసేటప్పుడు రేషన్ కార్డ్, విద్యుత్ బిల్లు లేదా టెలిఫోన్ బిల్లు వంటి అందించాలి.

# మీ భార్యకు కొత్త స్కూటీ గిఫ్ట్‌గా ఇవ్వాలని చూస్తే.. వీటిపై ఓ లుక్కేయండి

**హైదరాబాద్:**మహిళలకు స్కూటీ ఉంటే ఇంట్లో చాలా పనులకు వాడుకుంటారు. పిల్లలను స్కూల్ నుంచి తీసుకురావడం, మార్కెట్‌కు వెళ్లి కావాల్సిన వస్తువులు తీసుకువచ్చేందుకు ఇది ఉపయోగపడుతుంది. బైకులు పురుషులకు కంఫర్ట్‌గా ఉంటాయి. స్కూటీలకు మహిళలు డ్రైవింగ్ చేసేందుకు బాగుంటాయి. ఎలాంటి ఇబ్బంది లేకుండా నడుపుతారు. రోజువారీ వినియోగానికి టూ వీలర్ అవసరం. మీరు కూడా మీ భార్యకు కొత్త స్కూటర్ కొనివ్వాలనుకుంటే.. మీ కోసం మంచి ఆప్షన్స్ ఉన్నాయి. ఎలాంటి స్కూటర్ గిఫ్ట్‌గా ఇస్తే బాగుంటుందో చూద్దాం.. వారి వివరాలు తెలుసుకుందాం.హోండా యాక్టివా హోండా యాక్టివా చాలా ఫేమస్ స్కూటీ. హోండా యాక్టివా 6జీ ఈ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ.76,684 నుండి రూ.82,684 వరకు కొనుగోలు చేయడానికి అందుబాటులో ఉంది. ఇది 7.84 హార్స్ పవర్, 8.90 ఎన్ఎం గరిష్ట టార్క్‌ని విడుదల చేసే 109.51 పెట్రోల్ ఇంజన్‌ని కలిగి ఉంది. యాక్టివా 6జీ డీసెంట్ బ్లూ మెటాలిక్, పర్ల్ సైరన్ బ్లూ, బ్లాక్,



రెబెల్ రెడ్ మెటాలిక్, మ్యాట్ యాక్సిస్ గ్రే మెటాలిక్ వంటి వివిధ కలర్ ఆప్షన్స్‌లో దొరుకుతుంది. ఇది పూర్తి అనలాగ్ కన్సోల్, ఏసీజీ స్టార్టర్, ఇంజిన్ కిల్ స్విచ్, ఇంటిగ్రేటెడ్ పాస్ స్విచ్‌తో సహా వివిధ ఫీచర్లను కలిగి ఉంది.

హీరో జూమ్హీరో జూమ్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ.71,484 నుండి రూ.80,967 మధ్య ఉంటుంది. ఇది 110.9 %ఏఏ% పెట్రోల్ ఇంజన్‌తో 8.15 పీఎస్ హార్స్ పవర్, 8.70 ఎన్ఎం గరిష్ట టార్క్‌ను విడుదల చేస్తుంది. హీరో జూమ్ స్కూటర్ పూర్తి డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్, బ్లూటూత్ కనెక్టివిటీ, యూఎస్‌బీ ఛార్జింగ్ పోర్ట్, ప్రొజెక్టర్ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ వంటి అనేక ఫీచర్లతో వస్తుంది. సేఫ్టీ కోసం డిస్క్/డ్రమ్ బ్రేక్ ఉంటుంది.టీవీఎస్ స్కూటీ జెస్ట్టీవీఎస్ స్కూటీ జెస్ట్ గురించి చూస్తే.. దీని ధర రూ.74,676 నుండి రూ.76,439 ఎక్స్-షోరూమ్ వరకు ఉంటుంది. ఇందులో 109.7 సిసి ఎయిర్-కూల్డ్ సింగిల్ సిలిండర్ పెట్రోల్ ఇంజన్ ఉంటుంది. ఇది 7.8 పీఎస్ హార్స్ పవర్, 8.8 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. స్కూటీ జెస్ట్ అనలాగ్ ఇన్స్ట్రుమెంట్ కన్సోల్‌తో సహా అనేక ఫీచర్‌లను కలిగి ఉంది. మ్యాట్ బ్లాక్, మ్యాట్ బ్లూ, మ్యాట్ పర్పుల్‌తో సహా వివిధ ఆప్షన్స్‌తో అందుబాటులో ఉంది. ఇది 103 కిలోల బరువు, 5 లీటర్ల కెపాసిటీ గల ఇంధన ట్యాంక్‌తో ఉంటుంది.

# తాటతీస్తాం..హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్:**బౌన్సర్లకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పబ్లిక్‌ను ఎక్కడైనా తోసివేస్తే తాటతీస్తామని స్పష్టం చేశారు. బౌన్సర్ల తీరుకు సెలబ్రిటీలదే బాధ్యత అని చెప్పారు. ముఖ్యంగా యూనిఫాంలో ఉన్న పోలీసులను టచ్ చేసినా.. ఆ తర్వాత పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. బౌన్సర్లను సప్లై చేసే ఏజెన్సీలు కూడా బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.

పోలీసులు ఏం చెప్పారు..సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి హైదరాబాద్ పోలీసులు వీడియో విడుదల చేశారు. బయట తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని అల్లు అర్జున్‌కు చెప్పేందుకు ప్రయత్నించామని.. మేనేజర్ తాను చెప్తా అన్నాడని వెల్లడించారు. దయచేసి థియేటర్ నుంచి వెళ్లిపోండి అని అల్లు అర్జున్‌కు డీసీపీ నేరుగా వెళ్లి చెప్పారని వివరించారు. తొక్కిసలాట విషయం అల్లు అర్జున్ దృష్టికి తీసుకెళ్లానని, మహిళ చనిపోయింది, బాలుడి పరిస్థితి విషమంగా ఉందని చెప్పానని చిక్కడపల్లి ఏసీపీ రమేష్ వెల్లడించారు. అప్పుడు సినిమా మొత్తం చూశాకే తాను వెళ్తానని అల్లు అర్జున్ అన్నాడని చెప్పారు.హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సంధ్య థియేటర్‌లో పుష్ప2 విడుదల సందర్భంగా తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై తెలంగాణ అసెంబ్లీలోనూ చర్చ జరిగింది. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ మాట్లాడిన తర్వాత.. అల్లు అర్జున్ కూడా



మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.బన్నీ ఏమన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తనను బాధించాయని అల్లు అర్జున్ వ్యాఖ్యానించారు. రోడ్ షో చేశామని చెప్పడం సరికాదన్నారు. అనుమతి లేకుండా వెళ్లామన్నది తప్పుడు ఆరోపణ అన్నారు. ప్రభుత్వంతో తనకు ఎలాంటి వివాదం లేదని పునరుద్ఘాటించారు. సినిమా ఇంత పెద్ద హిట్టు అయినా.. ఆ సక్సెస్‌ను ఆస్వాదించలేకపోతున్నా అని చెప్పారు. 15 రోజులుగా ఇంట్లో నుంచి బయటకు వెళ్లలేకపోతున్నానని..తెలిసిందన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి



**వరంగల్ : డిసెంబర్ 22,:**సిఐటియు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంబేద్కర్ ఫోటో పెట్టి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియుజిల్లా అధ్యక్ష – కార్యదర్శులు ముక్కెర రామస్వామి, మాలోతు సాగర్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో పార్లమెంట్లో రాజ్యాంగం మీద చర్చ జరుగుతుంటే అమిత్ షా పార్లమెంట్లో పదేపదే అంబేద్కర్ పేరును ఉచ్చ రించడము ఫ్యాషన్ అయిపోయిందని అంబేద్కర్ పేరు కాదు దేవుణ్ణి తలుచుకుంటే పుణ్యం వస్తది, స్వర్గానికి పోతారని వ్యంగ్యాస్త్రాలతో మాట్లాడడం జరిగింది. భారత దేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశంలో రాజ్యాంగాన్ని, చట్టాలను నిర్మించిన ఒక గొప్ప మేధావిని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తీసుకొచ్చి ఈ దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, కొత్త రాజ్యాంగాన్ని సృష్టించాలన కుటిల బుద్ధితో అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది.

రాజ్యాంగంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం. అమిత్ షా ఒక కుట్రపూరితమైన ఎత్తుగడతో ముందుకు పోతున్నారు. మీరు చేసినటువంటి వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, దేశ ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని లేనియెడల రాబోయే రోజులలో పెద్ద ఎత్తున సిఐటియు పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు గణిపాక ఓదేలు, స్వప్న, రత్నము,రఘుపతి, ఏ.శ్యాము, రతన్ గౌడ్, జంగా రాఘవరెడ్డి,ఏ యాదగిరి,మహబూబ్, మురళి, రాజ్ కుమార్, మార్గం కిరణ్,పద్మ, పెంటయ్య,లావణ్య,మాధవి, రహీమున్నీసా బేగం, సారంగపాణి, రాజు, రజిని వీరన్న, కైలాసం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దండే విఠల్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు,పండ్ల పంపిణీ



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 22,** :బెజ్జూర్ మండల కేంద్రంలో డిసెంబర్ 22 రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, శ్యామల రాజన్న, ఎల్కారి రమేష్, రంగు సురేష్ గౌడ్, మెరుగు రమేష్ మరి యుకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవం అయిన తెరుచుకొని పల్లె దవాఖాన



**చింతల మానేపల్లి : డిసెంబర్ 22,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం కేంద్రంలో పల్లె దావాఖాన ఆయుస్మాన్ ఆరోగ్య మందిరం ప్రారబొత్సవం అయి సంవత్సరము అయినా,సేవలు అందించకుండా తాళం వేసి ఉంటుందని చింతల మానేపల్లి మండలం కేంద్రంలోని ఎస్టీ వాడలో ఉన్న పల్లెదవాఖాన డాక్టర్ లేక మూతబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు వెచ్చించి దవాఖాన నిర్మిస్తే ప్రజలకు ఉపయోమం లేదు. చింతల మానేపల్లి మండల ప్రజలకు ఉపయోగ పడేలా పల్లె దవాఖాను చేయాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే డాక్టర్ ను నియమించాలని మండలం ప్రజలు కోరుచున్నారు.

# ఆఫీసు ఎదుట 300 మంది బాధితుల ఆందోళన

**ఖమ్మం : డిసెంబర్ 22,**చిట్టీలు కట్టి రూ. కోట్లలో మోసపోయిన బాధితులు ఆందోళనకు దిగిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది.తమ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం రాత్రి వందలాది బాధితులు ఆందోళనకు దిగారు. చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ ను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు.బాధితులు తెలిపిన ప్రకారం.. ఖమ్మం సిటీ కొత్త బస్టాండ్ ఎదురుగా శ్రీరామ్ నగర్ కాలనీలోని అక్షర చిట్ ఫండ్ సంస్థ చిట్టీల పేరిట 800 మందిపైగా బాధితుల వద్ద రూ. కోట్లలో వసూలు చేసింది. చిట్టీ కట్టిన వాయిదాలు పూర్తయినా డబ్బులు చెల్లించకుండా ఆఫీస్ చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తుండగా 150 మందికి పైగా ఖమ్మం టూ టౌన్,




ఖమ్మం రూరల్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు.దీంతో రూ.1 లక్ష వరకు చిట్టీ కట్టినవారికి డబ్బులు చెల్లించేందుకు శనివారం పోలీసుల సాయంతో చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ పేరా శ్రీనివాసరావు ఆఫీస్ కు వచ్చారు. రూ.1 లక్ష కట్టినవారికి రూ. 30 వేలు, రూ.50 వేలు కట్టినవారికి రూ. 15 వేలు ఇస్తూ సంతకాలు తీసుకుంటుండగా బాధితులు ప్రశ్నించారు. రూ. లక్షలోపు వారికి తన వద్ద ఉన్న డబ్బులు ఇప్పుడు చెల్లిస్తానని మిగతా వారికి వచ్చే గురువారం చెల్లిస్తానని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు చిట్టీ కట్టినవారికి ఖమ్మం రూరల్ మండలం అరేంపుల వద్ద ఉన్న తన భూమిలో ప్లాట్లు చేసి.. చిట్టీ డబ్బులు పోను.. మిగతావి ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తానని చైర్మన్ చెప్తున్నాడని బాధితులు వాపోయారు.అయితే.. విలువ లేని భూమి కొనుగోలుకు చిట్టీలు కట్టినవారు ఆసక్తి చూపడం లేదు. శనివారం రాత్రి 12 గంటల వరకు రూ. లక్ష కట్టిన వారికి చెల్లించి వెళ్తానని చైర్మన్ చెబుతుండగా.. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 800 మంది వరకు బాధితులు మోసపోయినట్లు చెబుతున్నారు. చిట్ ఫండ్ చైర్మన్ డబ్బులు చెల్లిస్తున్నాడని తెలుసుకోవడంతో బాధితులు మరింతగా పెరిగారు. చైర్మన్ ఇచ్చే డబ్బులు తీసుకునేందుకు ఆసక్తి చూపని వారు కోర్టుకు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని వెనుదిరిగి వెళ్లిపోయారు.

# ప్రేమ వివాహం చేసుకున్నందుకు యువకుడి దారుణ హత్య



**హైదరాబాద్ :డిసెంబర్ 22,** :ఐదుగురు యువకులు కలిసి సమీర్ అనే యువకుడిపై దాడి చేసి హత్య.కత్తులతో పొడిచి అతి కిరాతకంగా హత్య.ప్రేమ వివాహం చేసుకున్నందుకు హత్య చేసినట్టు సమాచారం.హైదరాబాద్–బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# ప్రజల సొమ్మును దోచుకునేందుకే గ్రామాల విలీనం

**మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేటలో భారీ ఆందోళన , రాస్తారోకో పట్టించుకోకుండా మౌనంగా ఉన్న ఎమ్మెల్యే**

**వరంగల్: డిసెంబర్ 22,** పేద ప్రజల సొమ్మును దోచు కునేందుకు గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రతిపాదన తెరమీదికి వచ్చిన సందర్భంగా ,నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు న గ్రామంలో ఆందోళన , రాస్తారోకో చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గ్రామ సీమల ను నిర్వీర్యం చేసి ,పర్యావరణాన్ని దెబ్బతీసేందుకు వ్యవసాయ రంగం , వ్యవసాయ కూలీలను మరింత రోడ్డున పడేసే విధంగా , పన్నుల భారాన్ని మోపుతూ పేదలను మరింత పేదలుగా చేసేందుకు ,ప్రభుత్వం గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టిందని , ఈ ప్రక్రియను ప్రజల అభిప్రాయం మేరకు కాకుండా , కేవలం కొంతమంది అధికార పక్ష నాయకుల



స్వలాభం కోసమే చేస్తున్నారని అన్నారు .ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు దిగడం సరికాదన్నారు .

గత రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చ జరుగుతున్న సమయంలో మాదన్నపేట గ్రామం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు , మరియు యువజన సంఘాలు యువకులంతా కలిసి గౌరవనీయులు శ్రీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .అప్పుడు ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ప్రజల అభీష్టం మేరకే విలీన ప్రక్రియ ఉంటుందని , ప్రజలు వ్యతిరేకిస్తే విలీన ప్రక్రియ జరగదని అప్పుడు హామీ ఇచ్చారన్నారు .నేడు రాష్ట్ర అసెంబ్లీలో విలీన ప్రక్రియ చర్చ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు .ఇప్పటికైనా గ్రామాలను విలీనం చేయకుండా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం ఖాయమన్నారు .ఈ సమస్య పైన గ్రామ ప్రజలందరికీ సమీకరించి ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ , మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య ,గ్రామపార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్ , అల్లం నరసయ్య , గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి , కేశెట్టి పెద్ద సాంబయ్య , దానం రాజయ్య ,కందికొండ సాంబయ్య ,మొలుగూరి ఐలయ్య , కేశెట్టి సూరయ్యతదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ కళాకారుల చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులక చిత్రపటాలకు పాలాభిషేకం



**కొమరం భీమ్ :డిసెంబర్ 22,** కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగ కళాకారుల కమిటి పిలుపు మేరకు కాగజ్నగర్ పట్టణం లోని రాజీవగాంధీ చౌక్ లో కొముురం భీం జిల్లా నిరు ద్యోగ కళాకారుల కమిటి ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి,పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం నిరుద్యోగ కళాకారులు మాట్లా డుతూ!గత కొన్ని సంవత్సరాలుగా కళాకారుల ఉద్యోగాల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతూ, అవమానాలను ఎదుర్కొంటూ బ గాంధీభవన్ లో నిరుద్యోగ కళాకారుల ఐక్యవేదిక సభలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు వచ్చేలా న్యాయం చేస్తానని చెప్పిన ప్రకారం నిన్న జరిగిన శాసనమండలిలో నిరుద్యోగ కళాకారుల అంశాన్ని లేవనెత్తిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర నిరుద్యోగ ఉద్యమ రథ సారధులు అనువోజు వెంకన్న,చక్రాల రఘున్న, దరువు అంజన్న,నకర కంటి కిరణ్,నెన్నెల కిషోర్ కు ప్రత్యేకంగా కొమరం భీం జిల్లా నిరుద్యోగ కళాకారు ల కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా నిరుద్యోగ కళాకారుల కమిటీ జిల్లా ఇన్చార్జ్ సంధ్య,మేడి కార్తీక్,డోంగ్రి సంతోష్,గుర్రం కృష్ణ,రాంటెంకి ప్రభాకర్,దుర్గం సమ్మక్క, జోడి వినోద్, ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లి 36వ ఎఫ్ బి ఓ శిక్షణ,అభ్యర్థుల ట్రైనింగ్



**కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 22,** బెజ్జూర్ మండలం రేంజ్ లోని కృష్ణపల్లి సెక్షన్ లోని ఇందిర్గం బీట్ నందు అటవీ రక్షణకై తీసుకుంటున్న చర్యలు, రాముడు భీముడు టేకు చెట్లు, గడ్డి మైదాన ప్రాంతాలను సందర్శించి విషయ సంగ్రహణ చేసినారు. ఇట్టి శిక్షణ కేంద్రానికి వచ్చేసినటువంటి అసిస్టెంట్ కోచ్ ఎం రామ్మోహన్ ఎఫ్ బి ఓ లకు అటవీ రక్షణ మరియు ముఖ్యమైన అటవీ సంపదలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు.ఇట్టి శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ శ్రావణ్ కుమార్, ఎఫ్ బి ఓ ఇ వెంకటేశం, తదితరులు ఉన్నారు.

# ప్రజల సొమ్మును దోచుకునేందుకే గ్రామాల విలీనం

**మున్సిపాలిటీలో గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాదన్నపేటలో భారీ ఆందోళన , రాస్తారోకో పట్టించుకోకుండా మౌనంగా ఉన్న ఎమ్మెల్యే**



**వరంగల్: డిసెంబర్ 22,** పేద ప్రజల సొమ్మును దోచు కునేందుకు గ్రామాల విలీన ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు .రాష్ట్ర అసెంబ్లీలో మున్సిపాలిటీలో గ్రామాల విలీన ప్రక్రియ ప్రతిపాదన తెరమీదికి వచ్చిన సందర్భంగా ,నర్సంపేట మున్సిపాలిటీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈ రోజు న గ్రామంలో ఆందోళన , రాస్తారోకో చేపట్టడం జరిగింది .ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ గ్రామ సీమల ను నిర్వీర్యం చేసి ,పర్యావరణాన్ని దెబ్బతీసేందుకు వ్యవసాయ రంగం , వ్యవసాయ కూలీలను మరింత రోడ్డున పడేసే విధంగా , పన్నుల భారాన్ని మోపుతూ పేదలను మరింత పేదలుగా చేసేందుకు ,ప్రభుత్వం గ్రామాల విలీన ప్రక్రియ చేపట్టిందని , ఈ ప్రక్రియను ప్రజల అభిప్రాయం మేరకు కాకుండా , కేవలం కొంతమంది అధికార పక్ష నాయకుల స్వలాభం కోసమే చేస్తున్నారని అన్నారు .ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు దిగడం సరికాదన్నారు .గత రెండు నెలల క్రితం ఇదే అంశం చర్చ జరుగుతున్న సమయంలో మాదన్నపేట గ్రామం నుండి అన్ని రాజకీయ పార్టీల నాయకులు , మరియు యువజన సంఘాలు యువకులంతా కలిసి గౌరవనీయులు శ్రీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి ఈ ప్రక్రియను వ్యతిరేకిస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు .అప్పుడు ఎమ్మెల్యే గారు స్పందిస్తూ ప్రజల అభీష్టం మేరకే విలీన ప్రక్రియ ఉంటుందని , ప్రజలు వ్యతిరేకిస్తే విలీన ప్రక్రియ జరగదని అప్పుడు హామీ ఇచ్చారన్నారు .నేడు రాష్ట్ర అసెంబ్లీలో విలీన ప్రక్రియ చర్చ జరుగుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు .ఇప్పటికైనా గ్రామాలను విలీనం చేయకుండా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని , లేని పక్షంలో ప్రజల నుండి వ్యతిరేకత రావడం ఖాయమన్నారు .ఈ సమస్య పైన గ్రామ ప్రజలందరికీ సమీ కరించి ఐక్య ఉద్యమాలకు సన్నద్ధమవుతామని ఆయన హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎం సిపిఐ (యు) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం , గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమే ష్ , మాజీ సర్పంచ్ కర్నే సాంబయ్య ,గ్రామపార్టీ నాయకులు కేశెట్టి శ్రీనివాస్ , అల్లం నర సయ్య , గుర్రం రవి , ఆకుల రాజేందర్ ,వక్కల రాజమౌళి , కేశెట్టి పెద్ద సాంబయ్య , దా నం రాజయ్య ,కందికొండ సాంబయ్య ,మొలుగూరి ఐలయ్య , కేశెట్టి సూరయ్యతదితరులు పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



**వరంగల్ :డిసెంబర్ 22,** :హనుమకొండ, భవాని నగర్ లోని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఆదివారం మహాపడి పూజను వైభవంగా నిర్వహించారు. ఉదయం 10గంటలకు బ్రహ్మశ్రీ చంద్రమౌళి వెంకటేష్ శర్మ గురుస్వామి చే ఇమ్మడి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడి పూజను భక్తిశ్రద్ధలతో జరిపారు.స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషతో ఆ ప్రాంతం మారు మోగింది. ఇనుగుర్తి మధు అయ్యప్ప కళాబృందం మరియు అయ్యప్ప మాలధారులు ఆలపించిన అయ్యప్ప పాటలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. అయ్యప్ప పడిపూజ ముగిసిన వెంటనే, పరకాల ఎమ్మెల్యే ప్రకాశ్ రెడ్డి అయ్యప్ప స్వాములకు మరియు భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు వారి కుటుంబ సభ్యులు పాదాభి వందనాలు చేశారు.

# వివాహాది శుభకార్యాలకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరు



**చెన్నారావుపేట: 22 డిసెంబర్**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండ లంలో ఆదివారం పలు వివాహాది శుభకార్యా లకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించారు. మండలంలోని పాపయ్యపేట (ధర్మతండా) గ్రామానికి చెందిన బోడ ఉదయ్ సింగ్–పావని, ఖాదర్ పేట గ్రామానికి చెందిన కుసా మధు–సృజన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తి నాయక్, ఎంపీపీ అశోక్, బాల్య ఎంకన్న, యూత్ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి, బద్రు నాయక్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామంలో బూత్ కమిటీల ఎన్నిక కొప్పోలు గ్రామంలో బీజేపీ సర్పంచ్ గా గెలవడం ఖాయం



**గుర్రంపోడు : డిసెంబర్:22 :**గుర్రంపోడు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో కొప్పల్ గ్రామంలో బూత్ నెం 46, 47 బూత్ లలో అధ్యక్షుడు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర సభ్యత్వ సహబ్రహ్మకు గోలి మసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ, కొప్పోలు గ్రామంలో వచ్చే స్థానిక సంస్థల్లో బిజెపి జెండాని ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ నియామక పత్రాలను బిజెపి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య , మరియు మండల అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ముసుకు పృద్వి, అందజేశారు.ఈకార్యక్రమ లో బీజేపీ సీనియర్ నాయకులు తేలకుంట్ల రవి, యువ మోర్చా మండల అధ్యక్షుడు తూటిపల్లి రామకృష్ణ , వెంకటేష్, నాగరాజు, శివశంకరాచారి, రాం బాబు తదితరులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు గా ఎన్నికైన వారు 46 వ బూత్ అధ్య క్షులు గా భైరబోయిన గణేష్ 47 వ బూత్ అధ్యక్షులు సింగం నరేష్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్య్ర కమంలో గ్రామంలోని బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు..

# బిర్యానీ తినేందుకు వెళ్లిన కస్టమర్ల పై - కర్రలతో దాడి చేసిన హెూటల్ యజమాన్యం





**వికారాబాద్ డిసెంబర్ 23 :** పరిగి బిర్యానీ తినేందుకు వెళ్లిన కస్టమర్లపై కర్రలతో రాడ్లతో దాడి చేసిన హెూటల్ యజమాన్యం, హెూటల్లో పనిచేసే సిబ్బంది. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పూడూరు మండలం చిట్టెంపల్లి గేటు సమీపంలో ఉన్న నక్షత్ర హెూటల్, లో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆదివారం సాయంత్రం బిర్యానీ తినేందుకు నక్షత్ర హెూటల్ కు రాగా బిర్యానీ ఆర్డర్ చేసుకొని తిందామనుకునే సమయంలో బిర్యానీలో బాసన్లు తోమే గస్నీ రావడంతో ఇదేంటి బిర్యానీలో గస్నీ వచ్చిందని యజమానిని అడగగా వచ్చిందేమో తీసి పక్కన పెట్టి బిర్యానీ తినండి మీరు హెూటల్ కి వచ్చినప్పుడల్లా ఏదో ఒక సమస్య ఎత్తిచూపుతున్నారు ఏంట్రా అంటూ యజమాని మొండిగా ప్రవర్తించడంతో కస్టమర్లు డబ్బులు తీసుకుంటే లేర అలా ఎలా తింటామని ప్రశ్నించేసరికి మరో బిర్యాని ఇవ్వడంతో తిని బిల్లు కట్టేందుకు వెళితే గస్నీ వచ్చిన బిర్యాని కి కూడా బిల్లు ఇవ్వాలని అడగడంతో దాంట్లో కస్సురా వచ్చింది. అది మేం తినలేము దానికి బిల్లు ఎలా కడతారని నిలదీయడంతో ఆగ్రహానికి గురైన హెూటల్ యజమాన్యం,ఆ హెూటల్లో పనిచేసే వారందరూ కలిసి కర్రలతో రాడ్లతో దాడి చేయడంతో భయాందోళనకు గురై పారిపోతున్న వారిని సైతం పట్టుకొని చితకబాదినట్లు తెలిపారు.

**- ఈ హెూటల్లో కల్తీ ఫుడ్ తో తరచు గొడవలే - స్థానికులు**

నక్షత్ర హెూటల్లో కష్టమర్లతో ఎప్పుడు ఏదో ఒక గొడవ పడుతుంటారు. హెూటల్లో దొరికే ప్రతి వస్తువు కల్తే ఉంటుంది. ఇదేంటని ప్రశ్నిస్తే వారిపై దాడికి పాల్పడుతున్నారన్ని స్థానికులు తెలిపారు.ఎంతోమంది చూస్తుండగానే గోరతి ఘోరంగా క్రూరంగా ప్రవర్తిస్తూ బూతు మాటలు మాట్లాడుతూ... కర్రలతో విచక్షణ రహితంగా వారిపై దాడి చేశారన్నారు. వీరు చేస్తున్న దెబ్బలను తట్టుకోలేక పారిపోయినప్పటికీ వెంబడించి మరి దారుణంగా కొట్టారన్నారు. కల్తీ పదార్థాలతో హెూటల్ నిర్వహిస్తూ ప్రధాన ప్రాణాలతో చెలగా మారడమే కాకుండా కష్టమర్లపై దౌర్జన్యంగా దాడులు చేస్తున్నటువంటి హెూటల్ యజమాని పై చర్యలు తీసుకొని హెూటల్ సీజ్ చేయాలని బాధిత కుటుంబకులు స్థానికులు తెలిపారు.

# అభివృద్ధిపనులనుపరిశీలించిన కౌన్సిలర్ సిబ్బంది నరసింహ్మారావు



**కొల్లాపూర్ డిసెంబర్ 22:**
కొల్లాపూర్ పురపాలకసంఘంపరిధిలోని16వ వార్డులోరూ" 40 లక్షలవ్యయంతోజరుగుతున్న వివిధఅభివృద్ధిపనులను వార్డుకౌన్సిలర్ సిబ్బందినరసింహ్మారావుఆదివారం సందర్శించి పరిశీలించారు.పనులనునాణ్యతతో త్వరగతినపూర్తిచేయాలనిసూచించారు.?

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**వికారాబాద్ డిసెంబర్ 23 :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు మీది గడ్డ శ్రీనివాస్,కూతురు,కుమారుని పుట్టు పంచల కార్యక్రమం పరిగి పట్టణంలోని శారద గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టున్యాయవాదిడిఎల్ పాండుముదిరాజ్ ను సన్మానించిన డాక్టర్ పగిడాల



**కొల్లాపూర్ డిసెంబర్ 22:**
సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయవాది, మాజీ ప్రభుత్వ న్యాయవాది డిఎల్ పాండుముదిరాజ్ ను సుధా నర్సింగ్ హెూమ్స్ సంస్థల చైర్మన్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్ శాలువా కప్పి ఆదివారం వనపర్తి లో ఘనంగా సన్మానించి సత్కరించారు. మత్స్యకారుల తరఫున కోర్టుల్లో కేసులు వాదించి తీర్పులు ఇప్పిస్తున్న న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షానుకేంద్ర హెూంమంత్రిపదవినుండి తొలగించాలి

## దేశప్రజలకుబేషరతుగాక్షమాపణలుచెప్పాలి - అంబేద్కర్ ను జీవితాంతం స్మరిస్తూనే ఉంటాం



**కొల్లాపూర్ డిసెంబర్ 22 :** పార్లమెంటులో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవహేళనగా మాట్లాడిన కేంద్రహెూంమంత్రి అమిత్ షా మంత్రివర్గం నుంచి తొలగించాలని ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బిజ్జ దేవదాసు, కోకన్వీనర్లు బండి శ్రీను, బిజ్జా వేణులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితికన్వీనర్ బిజ్జదేవదాసుఆధ్వర్యంలోనిరసనకార్యక్రమాన్నినిర్వహించారు.ఈసందర్భంగానాయకులుమాట్లాడుతూవందల ఏళ్ల తరబడి కులం పేరుతో మతం పేరుతో సామాజిక అణచివేతకు సామాజిక వివక్షకు గురవుతున్న దేశ ప్రజలకు మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నిజమైన దేవుడు అన్నారు. కోట్లాదిమంది పీడిత ప్రజలను దోపిడి వర్గాల నుండి కాపాడటానికి తన జీవితకాలం శ్రమించిన గొప్ప దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బాబాసాహెబ్ చొరవతో రాజ్యాంగం కల్పించిన
ఈ కొద్దిపాటి స్వేచ్ఛ స్వాతంత్రాలు మాకు ఇక్కడ స్వర్గంతో సమానంఅన్నారు. భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను కైవసం చేసుకుని అత్యున్నత భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చి సువిశాల భారత దేశ దేవాలయం తో సమానమైన పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించడం తగదన్నారు. మనుషులను మనిషిగా చూడలేని సమాజంలో అందరికి సమాన హక్కులను శాశ్వతంగా పదిలపరిచిన మా జాతి సహాయకుడు.. సాహసికుడు అంబేద్కర్ పేరును జీవితాంతం స్మరిస్తూనే ఉంటామన్నారు. అమిత్ షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మాల మహానాడు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు దివంగత పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బిజ్జ దేవదాస్.కో కన్వీనర్లు బండి శ్రీను,బిజ్జ వేణు,పెంట్లవెల్లి మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు గోవురాజు కుడికిల్ల గ్రామ మాల నాయకులు ధారా శేఖర్ చుక్కాయిపల్లి గ్రామ నాయకులు కొల్లాపూర్ పట్టణ మాజీ వార్డు సభ్యులు అవుట స్వామి కర్నే శివయ్య బిగులు రవి మద్దెల కుర్మయ్య జామ్ చిన్న కురుమయ్య బి.కే. మూర్తితదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ (పెద్ద శంకరంపేట) డిసెంబర్ 23**
నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కల్హేర్ మండలం కృష్ణపూర్ గ్రామానికి చెందిన సలిగంజి మచేందర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరైనా 28000 రూపాయల చెక్కును లబ్ధిదారునికి నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదివారం అందించారు లి కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు మల్దొడ్డి తుకారం, వీర్ శెట్టి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల మచ్చే%శీ%దర్, దాడే సాయిలు, కుసంగి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్లు

**నారాయణఖేడ్ డిసెంబర్ 23ట పెద్ద శంకరంపేట డిసెంబర్ 23..** గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని సంస్కార విద్యాలయం. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలల్లో ఆదివారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు గణిత శాస్త్రం పై ఎగ్స్ బిట్ లు పలువురిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గణిత శాస్త్రంలో రాణించాలని. గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలని పలువురు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ పి ఆర్ పి యు జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు రామచంద్ర చారి. . మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ గౌడ్ మాజీ ఎంపీటీసీలు సుభాష్ గౌడ్. రాజేశ్వర్ రావు నాయకులు . . దాచా సంగమేశ్వర్ రాజన్ గౌడ్ పెరుమాండ్లు గౌడ్ . రాజశేఖరరెడ్డి.. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీరప్ప సీతారామారావు విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పీవి రావుఆశయాలనుకొనసాగిస్తాం! వర్గీకరణను అడ్డుకుంటాం

## దివంగత నేత పివి రావుకు ఘనంగా నివాళులు

**కొల్లాపూర్ డిసెంబర్ 22:** మాల మహానాడు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పివి రావు ఆశయాలను కొనసాగించి ఎస్సీల వర్గీకరణ ను అడ్డుకుంటామని పివి రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోవురాజు అన్నారు. ఆదివారం పెంట్లవెల్లి మండల కేంద్రంలో పివి రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గోవు రాజు ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాల జాతి ముద్దుబిడ్డ దివంగత పీవీ రావు 19వ వర్ధంతిని నిర్వహించారు. పివి రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీఎం చంద్రబాబు గుండెల్లో వణుకు పుట్టించిన



మగధీరుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల రథసారథి తన జాతి కోసం తన ఐఏఎస్ ఉద్యోగాన్నే వదిలివేసిన వ్యక్తి అన్న బ్రతికి ఉన్నంతకాలం ఎవరైనా దళితుల మీద దాడి చేస్తే ప్రతీకర దాడి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దోపిడి కులాల గుండెల్లో నిదురించిన మాల సింహం అన్న పివి రావు అని ఆయన కొనియాడారు.

పీవీ రావు మీరు మాల జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు.వర్గీ కరణ భూతాన్ని ఒంటి చేత్తో పోరాడి నిలువరించిన దమ్మున్న నాయకుడు దళితుల ఐక్యత కోసం ఉద్యమించిన పోరాట యోధుడు పివి రావు అన్నారు. ఈ కార్యక్రమంలోపెంట్లవెల్లి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వేటూరి వెంకటయ్య,ఏటూరి బాల చంద్రయ్య,తైలం శ్రీనివాసులు మూలే కుమార్, బీజ్జ రవికుమార్, కోట్ల కొండల్ బోడ చెన్నకేశవ్, బిజ్జా వెంకటేష్,మూలే రామకృష్ణ, జామ్ మదిలేటి, మూలే గోపాలకృష్ణ, అన్నలదాస్ కృష్ణ,అవుట పవన్, బీజ్జ కృష్ణ, గట్టు సాయి, మూలే శివరములు, కొండలయ్య తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టున్యాయవాదిడిఎల్ పాండు ముదిరాజ్ కు ఘన సన్మానం





**కొల్లాపూర్ డిసెంబర్ 22:-** తెలంగాణ రాష్ట్రహైకోర్టున్యాయవాది,మాజీప్రభుత్వన్యాయవాది డిఎల్ పాండుముదిరాజ్ ను వనపర్తి జిల్లా మత్స్య శాఖ అధికారి లక్ష్మప్ప, వనపర్తి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బాలరాజు లు శాలువా కప్పి సన్మానించి సత్కరించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1005 గ్రామస్థాయి,22 జిల్లాస్థాయి, ఒక రాష్ట్ర స్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని మత్స్యకారుల తరఫున తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో సమర్థవంతంగా వాదనలువినిపించి నెల రోజులలో ఎన్నికలునిర్వహించాలని తీర్పునుఇప్పించిన సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాది, మాజీ ప్రభుత్వ న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్ ను వనపర్తి జిల్లా మత్స్యశాఖ అధికారి జి లక్ష్మప్ప, వనపర్తి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బాలరాజు, డైరెక్టర్లు సురేందర్ బాబు, రామస్వామి లు శాలువా కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం హైకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు పత్రులను జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్పకు వారు అందజేశారు. హైకోర్టు తీర్పును అమలు పరిచి గ్రామ స్థాయి, జిల్లాస్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. అనంతరం డాక్టర్ పగిడాల శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ధర్గేష్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేసిన - దళిత మైనార్టీ నాయకులు

## కేంద్ర మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్

**వికారాబాద్ డిసెంబర్ 23 పరిగి :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ దోమ మండలం బొంపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరాశన తెలిపి అనంతరం అమిత్ షా దిష్టి బొమ్మ దహనం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంఘం నాయకులు, మైనార్టీ నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని, పదవి నుంచి తొలగించాలని వారి డిమాండ్ చేశారు.అహంకార పూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ,భారతదేశ లౌకిక,ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని,అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి శ్రీ అమిత్ షా రాజీనామా చేయాలని,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దళిత, వెనుకబడిన, పేద, మైనారిటీ,న్యాయాన్ని ప్రేమించే ప్రజలకు బాబా సాహెబ్ అంబేద్కర్ దేవుడు. బాబా సాహెబ్ కోట్లాది ప్రజలను నరక జీవితం నుండి విముక్తి చేసి ఈ జన్మలోనే వారికి మోక్షాన్ని అందించారు.అలాంటి రాజ్యాంగ నిర్మాత పట్ల హెూం మంత్రికి ఉన్న సంకుచిత మనస్తత్వాన్ని మేము



ఖండిస్తున్నాము క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.రాజ్యాంగం ద్వారా నడపబడుతున్న చట్ట సభలో రాజ్యాంగ కర్త గురించి ముఖ్యంగా దేశ ప్రజలకు ఆరాధ్య దైవమైన అంబేద్కర్ గురించి అనుచితంగా మాట్లాడిన కేంద్ర మంత్రికి తగిన బుద్ధి చెబుతామన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో అంబేత్కర్ వదులు దళిత సంఘాల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొంపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఆర్. రాములు,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్,మైనార్టీ పెద్దలు బాబర్ షేర్ ఖాన్, రామన్న మాదిగ,మోయిస్,ముక్తేర్ ఏ రమేష్,రియాజ్,పైముద్దీన్,పి. మహేష్,,పేరోజ్,ఆర్.జంగయ్య,ముబ్బేరు,మైబు,బషీర్,హైమద్ సలీం,పి. శ్రీకాంత్,అడ్డు,నర్సింలు,జహీర్, కె.అరుణ్,ఆర్ జీవన్,షమీర్,బి.విజయ్ చరణ్,కే.రాము,బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మీ ముఖం తెల్లగా కాంతివంతంగా ఉండాలంటే



ఇంటిపట్టున ఉంటే ముఖం బాగున్నట్లు బయటతిరుగుతుంటే కాస్త నల్లబడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అందరూ ఎందుక అలా నల్లపూస వైపుతున్నావు అని కామెంట్ చేసిన చాలా బాధనిపి స్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగాలని, చదువులని బయటకు వెళ్లని తప్పని స్థితి అలాంట ప్పుడు మన ఇంట్లో ఉండే ఈ చిట్కాలతో ముఖాన్ని కాంతివంతంగా చేసుకోవచ్చు అవేమిటో చూస్తేద్దామా టేబుల్ స్పూను పంచదార పొడిలో స్పూను వేడినీళ్లు పోసి కలపాలి. దీన్లో రెండు టీస్పూన్ల పచ్చిపాలు, స్పూను అలోవెరా జెల్ వేసి కలపాలి. శుభ్రంగా కడిగిన ముఖానికి ఈ మిశ్రమాన్ని రాసి మర్దన చేయాలి. పది నిమిషాలపాటు ఆరనిచ్చి కడిగేయాలి. వారానికి మూడుసార్లు ఈ ప్యాక్ వేయడం వల్ల తేమ అంది, చర్మం పట్టులా నిగారింపుతో మెరుపులీనుతూ కనిపిస్తుంది. మన కూరల్లో వాడే జీలకర్ర ముఖవర్ఛస్సుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జీకర్ర రెండు కప్పుల నీళ్లో మరిగించి ఆ నీటితో ముఖం కడుక్కుంటే వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'ఈ' వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడానికి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అంతే కాదు! జీలకర్ర గింజలు మొటిమలు, వాటి తాలుకా మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను కూడా తొలగిస్తుంది తద్వారా చందమామలాంటి ప్రకాశవం తమైన ముఖం మీ సొంతం అవుతుంది. మంచి ఫలితాల కోసం క్రమం తప్పకుండా చేయండి. అలాగే ముఖం అందంగా ఉన్న జుట్టు డల్‌గా ఊడిపోతున్న అందంగా కనిపించరు కదా వీటితో పాటు మీ మిమల్ని మరింత అందంగా కనిపించేలా చేసేందుకు మీ శిరోజాలను ఈ చిట్కాతో సంరక్షించుకోండి.

**జుట్టు రాలడాన్ని తగ్గించే డికాషన్....** మరుగుతున్న రెండు గ్లాసుల నీటిలో మూడు టేబుల్ స్పూన్ల టీపొడి, పది గులాబీ పువ్వులు వేసి పదినిమిషాలపాటు మరిగించాలి. తరువాత చల్లారనిచ్చి వడగట్టి డికాషన్‌ను సీసాలో పోయాలి. తలస్నానం చేసిన జుట్టుకు ఈ డికాషన్‌ను పట్టించి, టవల్ చుట్టుకోవాలి. నీటితో కడగకూడదు. ఇది కండీషనర్‌లా పనిచేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

## వానాకాలం నొప్పులెందుకో..

కొందరికి వానాకాలంలో కీళ్ల నొప్పులు తలెత్తుతుంటాయి. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలియదు. పరిశోధనల్లోనూ స్పష్టంగా బయటపడలేదు. కొన్ని పరిశోధనలు అవునంటే, కొన్ని కాదంటున్నాయి. అయితే వాతావరణంలో మార్పులు కీళ్ల నొప్పులకు కారణం కావొచ్చని నిపుణులు భావిస్తుంటారు. వానలు కురవటానికి ముందు వాతావరణంలో గాలి పీడనం తగ్గుతుంది. అప్పుడు శరీరం మీద గాలి పీడనం తక్కువగా పడుతుంది. ఫలితంగా కండరాలు, కండర బంధనాలు, కీళ్ల చుట్టూ ఉండే ఇతర కణజాలాలు వ్యాకోచిస్తాయి. దీంతో కీళ్ల మీద ఒత్తిడి పెరిగి నొప్పికి దారితీయొచ్చు. కీళ్లనొప్పులు, ఇతరత్రా దీర్ఘకాల నొప్పులతో బాధపడేవారు ఇలాంటి అసౌకర్యానికి గురవుతుంటారు. వాతావరణం సద్దుమణిగాక గాలి పీడనమూ సర్దుకుంటుంది. నొప్పులూ తగ్గుతాయి. ఇదొక్కటే కాదు, ఇతరత్రా అంశాలూ నొప్పులకు కారణం కావొచ్చు. వానలు పడుతున్నప్పుడు బయటకు వెళ్లటం కుదరకపోవచ్చు. ఎక్కువసేపు ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. ఎక్కువసేపు కదలకుండా కూర్చుంటే కండరాలు, కీళ్లు బిగుసుకుపోయి నొప్పి పుట్టొచ్చు. ఆకాశం మబ్బు పట్టినప్పుడు మూడ్ కూడా మారిపోవచ్చు. నొప్పుల వంటి ప్రతికూల అంశాల మీదికి దృష్టి మళ్లొచ్చు. నొప్పుల గురించి ఆలోచిస్తుంటే అవి మరింత ఎక్కువవుతాయి కూడా. 'వానలు పడుతున్నాయి, ఇక నొప్పులు మొదలవుతాయి' అనే భావన కూడా నొప్పులు తీవ్రం కావటానికి కారణం కావొచ్చు.

తగ్గించుకునేదెలా? పరిశోధనల్లో రుజువైనా, కాకపోయినా వాతావరణం మారినప్పుడు కీళ్ల నొప్పులు వేధిస్తుంటే ఉపశమనం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో కండరాలు, ఎముకలు బలోపేతమై కీళ్ల మీద ఒత్తిడి తగ్గుతుంది. ఒకేదగ్గర కూర్చోవటం కన్నా అటూఇటూ నడవటం మేలు. ఆరుబయటకు వెళ్లటం కుదరకపోతే ఇంట్లోనైనా నడవాలి. ట్రెడ్‌మిల్ మీద నడిచినా మంచిదే. బరువు పెరిగితే కీళ్లు, మోకీళ్లు, తుంటి మీద ఎక్కువ భారం పడుతుంది. నొప్పులూ పెరుగుతాయి. కాబట్టి అధిక బరువుంటే తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. మామూలు బరువుతో ఉంటే పెరగకుండా చూసుకోవాలి. నొప్పులు తగ్గటానికి వేడి కాపడం తోడ్పడుతుంది. గోరు వెచ్చటి నీటిని సీసాలో పోసి, నొప్పి ఉన్నచోట అద్దుకోవచ్చు. తువ్వాలును వేడి నీటిలో ముంచి, పిండి అయినా అద్దొచ్చు. వీలుంటే హీటింగ్ ప్యాడ్స్ వాడుకోవచ్చు. గోరు వెచ్చటి నీటితో స్నానం చేసినా ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో నీటి శాతం తగ్గితే కీళ్ల కదలికలు సరిగా సాగవు. కాబట్టి వానాకాలమైనా తగినంత నీరు తాగాలి. రోజంగా అప్పుడప్పుడూ నీరు తాగటం మరీ మంచిది.

## జీవక్రియా వేగాన్ని... పెంచేదెలా?

పనులు, వ్యాయామం చేస్తున్నప్పుడే కాదు.. కూర్చున్నప్పుడు, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, చదువుతున్నప్పుడు కూడా ఒంట్లో కేలరీలు ఖర్చవుతాయి. ఇదో నిరంతర ప్రక్రియ. గుండె కొట్టుకోవటం, శ్వాస తీసుకోవటం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం. ఇందుకోసం శరీరం కేలరీలను వినియోగించుకుంటుంది. ఇలా శరీరం నిరంతరం కేలరీలను వినియోగించుకోవటాన్ని జీవక్రియ (మెటబాలిజమ్) అంటాం. మరి దీన్ని పెంచుకునే మార్గమేదైనా ఉందా? శరీరం పనిచేయటానికి అవసరమైన కనీస కేలరీల సంఖ్యను మూల జీవక్రియా వేగం (బేసల్ మెటబాలిక్ రేట్- బీఎంఆర్) అంటారు. ఇది అందరిలో ఒకేలా ఉండదు. వయసు, ఎత్తు, బరువు, ఆడ, మగ, కండరం-కొవ్వు నిష్పత్తి, జన్యువుల వంటి వాటిని బట్టి మారిపోతూ ఉంటుంది. ఆన్‌లైన్‌లో కనిపించే చాలా బీఎంఆర్ కాలిక్యులేటర్లు హారిస్ బెనెడిక్ట్ సూత్రం ప్రకారం మూల జీవక్రియా వేగాన్ని పేర్కొంటాయి. స్మార్ట్‌వాచ్‌ల వంటివీ ఈ సూత్రం ప్రకారమే రోజుకు ఎన్ని కేలరీలను ఖర్చు చేస్తున్నామో చూపిస్తాయి. ఇలాంటి టూల్స్, పరికరాలు పేర్కొనే జీవక్రియా వేగం ఉజ్జాయింపే గానీ అదే కచ్చితమని అనుకోవటానికి లేదు. సాధారణంగా విశ్రాంతి సమయంలో నిమిషానికి ఒక కేలరీ ఖర్చువుతుందని చెప్పుకోవచ్చు. చాలామందిలో రోజుకు ఖర్చయ్యే కేలరీల్లో 60% నుంచి 70% వరకు మూల జీవక్రియా సూచికి సంబంధించిందే. మిగతా కేలరీలు నడవటం, రోజువారీ పనులు చేస్తున్నప్పుడు వినియోగమవుతాయి. అదే వ్యాయామం చేసినట్టయితే ఇంకాస్త ఎక్కువగా కేలరీలు ఖర్చవుతాయి.

**కండర వృద్ధితో పెంపు...** మూల జీవక్రియా వేగాన్ని పెంచుకోవచ్చు. ఇందుకోసం చేయాల్సిందల్లా కండరాల మోతాదును పెంచుకోవటం. శరీరం ఎక్కువ శక్తిని వినియోగించుకోవటానికి కండరాలు తోడ్పడతాయి. కండర మోతాదు ఎక్కువగా ఉంటే విశ్రాంతి సమయంలోనూ కేలరీలు అధికంగా ఖర్చవుతాయి. అందువల్ల బరువు తగ్గటానికి ప్రయత్నించేవారు



కండరాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యం. బరువు తగ్గే ప్రయత్నంలో కండర మోతాదు తగ్గితే జీవక్రియా వేగమూ నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గటం అటుంచి, పెరిగే ప్రమాదముంది. కాబట్టి వ్యాయామం చేయటం మంచిది. ఇది కేలరీలు ఖర్చవ్వటానికే కాదు.. శక్తిని వినియోగించుకునే కండరాలు పుంజుకోవటానికీ తోడ్పడుతుంది. తగినంత ప్రొటీన్ తినటమూ ముఖ్యమే. ఇంది కండర వృద్ధికి దోహదం చేస్తుంది. అలాగే ఒత్తిడిని తగ్గించుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

## అల్పాహారం 8 గంటల్లోపే!

ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్తమయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనోన్యూటిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.



## పనుల వేగంతో క్యాన్సర్ దూరం!

ఇంటిపని వేగంగా చేస్తున్నారా? షాపింగ్ మాల్‌లో చాలా బరువైన వస్తువులను మోస్తున్నారా? వేగంగా నడుస్తున్నారా? పిల్లలతో కలిసి వేగంగా ఆడుకుంటున్నారా? అయితే క్యాన్సర్ ముప్పు తగ్గించుకున్నట్టే. రోజులో అప్పుడప్పుడూ వేగంగా చేసే ఇలాంటి పనులకు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు పెట్టిన పేరు 'విగరస్ ఇంటర్‌మిటెంట్ లైఫ్‌స్టైల్ ఫిజికల్ యాక్టివిటీ' (వీఐఎల్‌పీఏ) అని. ఒక నిమిషం కన్నా తక్కువసేపు వేగంగా చేసే ఇలాంటి శారీరక శ్రమతో కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతుండటం గమనార్హం. వ్యాయామం చేయని 22వేల మంది ఆరోగ్య సమాచారాన్ని ఏడేళ్ల పాటు పరిశీలించి శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. శారీరక శ్రమ చేయనివారితో పోలిస్తే దీన్ని కేవలం నాలుగు నిమిషాల సేపు చేసినా క్యాన్సర్ ముప్పు గణనీయంగా తగ్గుతున్నట్టు కనుగొన్నారు. అత్యధిక వేగంగా చేసే హెచ్‌ఐఐటీ వ్యాయామ పద్ధతి సూత్రాలు వీఐఎల్‌పీకీ కొంతవరకు వర్తిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాయామం, శారీరక శ్రమ చేయనివారికి రొమ్ము, ఎండోమెట్రియల్, పెద్దపేగు క్యాన్సర్ల వంటి వాటి ముప్పు పెరుగుతున్నట్టు ఇప్పటికే తేలింది. కానీ కాసేపు వేగంగా చేసే పనుల ప్రభావం గురించే తెలియదు. "మధ్యవయసు వారిలో చాలామంది రోజూ వ్యాయామం చేయరు. ఇది క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేస్తుంది. అయితే నడక, మెట్లు ఎక్కటం వంటి వాటిని గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల రాకతో అప్రయత్నంగా వేగంగా చేసే పనులను గుర్తించటం సాధ్యమైంది. ఇలాంటి పనులను కొద్ది నిమిషాల సేపు చేసినా మొత్తంగా క్యాన్సర్ల ముప్పు 18% వరకు తగ్గుతోంది. కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతోంది" అని అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ స్టమటకిస్ చెబుతున్నారు. అప్పుడప్పుడూ వేగంగా చేసే పనులతో శరీర కదలికల వేగం పుంజుకోవటం, గుండె-ఊపిరితిత్తుల సామర్థ్యం ఇనుమడించటం క్యాన్సర్ ముప్పు తగ్గటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. శారీరక శ్రమతో ఇన్సులిన్ గ్రాహకత్వం పెరగటం, దీర్ఘకాల వాపు ప్రక్రియ తగ్గటమూ దీనికి కారణం కావొచ్చని అనుకుంటున్నారు. ఇంటి పనులు వేగంగా చేయటానికి ఎలాంటి ఖర్చూ కాదని, అందువల్ల క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవటానికిది ఒక సాధనంగా ఉపయోగపడగలదని భావిస్తున్నారు.



## గర్భిణుల పోషణ లేమిపిల్లలకు శాపం!

పెద్దయ్యాక జబ్బుల గురించి ఆలోచిస్తుంటాం గానీ దీనికి బీజం మనం తల్లి కడుపులో ఉండగానే పడుతుంది. ముఖ్యంగా తల్లికి సరైన పోషణ లభించకపోతే పుట్టబోయే పిల్లల మీద గణనీయ మైన ప్రభావం చూపుతుంది. అయినా ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో పోషణలేమి ఇప్పటికీ సమస్యగానే మిగిలిపోయింది. గర్భధారణ సమయంలో తగినంత పీచు పదార్థం తీసుకోకపోతే పిల్లల మెదడులోని నాడుల పనితీరు దెబ్బతింటున్నట్టు జంతువుల మీద నిర్వహించిన అధ్యయ నాలు చెబుతున్నాయి. మనుషుల్లోనూ ఇలాంటి ప్రభావమే కనిపిస్తున్నట్టు జపాన్ పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. గర్భధారణ సమయంలో పోషణలేమికీ పిల్లల్లో నాడుల అభివృద్ధి ఆలస్యం కావటానికీ సంబంధం ఉంటున్నట్టు తమ అధ్యయనం మరోసారి నిరూపించిందని యూనివర్సిటీ ఆఫ్ యమనషికి చెందిన డాక్టర్ కునియో మియాకే చెబుతున్నారు. గర్భిణుల్లో చాలామంది ఆహారం ద్వారా తగినంత పీచు పదార్థం తినరు. దీని ప్రభావం ఎలా ఉంటుందో గుర్తించటానికి పరిశోధకులు ప్రయత్నించారు. గర్భధారణ సమయంలో పీచు తగినంత తిన్న వారికి పుట్టిన పిల్లలతో పోలిస్తే, పీచు తక్కువగా తిన్నవారికి పుట్టినవారి మెదడులోని ఆయా భాగాల్లో నాడుల అభివృద్ధి మందగించినట్టు తేలింది. వీరిలో సంభాషణ, సమస్యల పరిష్కారం, వ్యక్తి-సామాజిక నైపుణ్యాలు తక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. శరీరంలో చిన్న కండరాల సమన్వయంతో పాటు పెద్ద అవయవ భాగాల కదలికలు, సమన్వయం కూడా ఆలస్యమైనట్టు గుర్తించారు. పిల్లల్లో ముమ్మందు సమస్యలు తలెత్తకుండా చూసుకోవటానికి గర్భిణులకు ఆహారం విషయంలో మార్గదర్శకాలు అవసరమని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.



# డెబ్యూ మ్యాచ్‌తో పాటు లాస్ట్ మ్యాచ్‌లో అశ్విన్‌తో కలిసి ఆడిన ఇద్దరు టీమిండియాక్రికెటర్లు ఎవరంటే?



టీమిండియా దిగ్గజ స్పిన్నర్లలో ఒకరిగా అశ్విన్ పేరు తెచ్చుకున్నాడు. టెస్టుల్లో కుంబ్లే తర్వాత అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డ్ నెలకొల్పాడు. టెస్టుల్లో కుంబ్లే 619 వికెట్లు తీయగా...అశ్విన్ 537 వికెట్లను సొంతం చేసుకున్నాడు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ కెరీర్‌లో మూడు ఫార్మెట్లలో కలిపి 765 వికెట్లను సొంతం చేసుకున్నాడు అశ్విన్.సడెన్ రిటైర్‌మెంట్...బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఇటీవల ముగిసిన గబ్బా టెస్ట్ తర్వాత ఇంటర్నేషనల్ క్రికెట్‌కు అనుహ్యంగా రిటైర్‌మెంట్ ప్రకటించి అభిమానులకు షాకిచ్చాడు అశ్విన్. అతడి రిటైర్‌మెంట్ కుటుంబసభ్యులు, క్రికెట్ వర్గాలతో పాటు అభిమానులు సైతం జీర్ణించుకోలేకపోతారు. సిరీస్ మధ్యలోనే క్రికెట్‌కు గుడ్‌బై చెప్పి ఇండియాకు వచ్చేశాడు అశ్విన్.కోహ్లి...రోహిత్...ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అశ్విన్ అరంగేట్రం చేసిన తొలి మ్యాచ్‌లో...చిట్ట చివరి మ్యాచ్‌లో అతడితో కలిసి ఓ ఇద్దరు క్రికెటర్లు టీమిండియాలో కనిపించారు.ఆ ఇద్దరు క్రికెటర్లు ఎవరో కాదు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి. 2010లో హరారే వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్ ద్వారా వన్డేల్లోకి అశ్విన్ ఎంట్రీ ఇచ్చాడు.ఈ మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ దిగిన విరాట్ కోహ్లి హాఫ్ సెంచరీతో రాణించాడు. 95 బాల్స్‌లో 68 పరుగులు చేశాడు. ఇదే మ్యాచ్‌లో ఐదో స్థానంలో 32 పరుగులు సాధించాడు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా యాభై ఓవర్లలో 268 పరుగులు చేసింది. ఈ టార్గెట్‌ను మరో పది బాల్స్ మిగిలుండగానే శ్రీలంక చేధించింది. ఈ డెబ్యూ వన్డే మ్యాచ్‌లో అశ్విన్ రెండు వికెట్లు తీసుకున్నాడు.పింక్ బాల్ టెస్ట్.ఇంటర్నేషనల్ కెరీర్‌లో చివరి మ్యాచ్‌ను ఆస్ట్రేలియాతో ఆడాడు అశ్విన్. ఆడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్ అశ్విన్ కెరీర్‌లో చివరి మ్యాచ్ కావడం గమనార్హం. . ఈ మ్యాచ్‌లో అశ్విన్‌తో కలిసి తుది జట్టులో రోహిత్, కోహ్లి ఆడారు. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిసి కోహ్లి 18 పరుగులు, రోహిత్ శర్మ తొమ్మిది పరుగులు చేశారు. అశ్విన్ కూడా బౌలింగ్‌గా అంతగా ఆకట్టుకోలేదు. కేవలం ఒకే ఒక వికెట్ తీశాడు.అశ్విన్, రోహిత్, కోహ్లి కలిసి ఆడిన మొదటి మ్యాచ్‌లో, చివరి మ్యాచ్‌లో టీమిండియా ఓటమి పాలవ్వడం గమనార్హం.

# రెజ్లింగ్ లెజెండ్ రే మిస్టీరియో సీనియర్ కన్నుమూత



ప్రపంచ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ డబ్ల్యూడబ్ల్యూఈ రెజ్లర్ అయిన రే మిస్టీరియో సీనియర్ మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న 66 ఏళ్ల రే మిస్టీరియో పరిస్థితి విషమించడంతో కన్నుమూశారు. దాంతో ఆయన అభిమానుల్లో తీవ్ర విషాదం నెలకొంది.ం మిస్టీరియో దాదాపు 30 ఏళ్లపాటు రెజ్లింగ్‌లో రాణించారు. 1976లో వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో అడుగు పెట్టిన రే మిస్టీరియో.. 2009లో రెజ్లింగ్‌కు అధికారికంగా రిటైర్‌మెంట్ ప్రకటించాడు. సుదీర్ఘకాలం తన ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించాడు. ఆయన మరణంపట్ల చాలామంది సంతాపం తెలుపుతున్నారు. కాగా రే మిస్టీరియో వరల్డ్ మిడ్ వెయిట్ ఛాంపియన్షిప్‌ను రెండుసార్లు గెలిచాడు.ఇటీవల ఈ స్టార్ రెజ్లర్ రే మిస్టీరియో తండ్రి రాబర్ట్ కూడా మరణించాడు. ఆయన మరణం నుంచి ఆ కుటుంబం ఇంకా తేరుకోకముందే ఆ ఇంట్లో మరో విషాదం చోటుచేసుకుంది. రే మిస్టీరియో బాగా బరువు తగ్గడంతో ఆస్పత్రి పాలయ్యారట. ఈ తరుణంలోనే ఆయన చికిత్స పొందుతూ మరణించారు. రే మిస్టీరియో అసలు పేరు మిగ్యూల్ ఏంజెల్ లోపేజ్ డియాస్. రే మిస్టీరియో కొడుకు ప్రస్తుతం రెజ్లింగ్‌లోనే ఉన్నాడు.తండ్రి వారసత్వంలో జూనియర్ రే మిస్టీరియో కూడా రెజ్లింగ్‌లో దుమ్ము లేపుతున్నాడు. సీనియర్ రే మిస్టీరియో సోమవారం జరగనున్నట్లు సమాచారం.

# అండర్ 19 ఆసియా మహిళల టీ20 చాంపియన్‌గా భారత్




**కౌలాలంపూర్:** మహిళల అండర్-19 ఆసియాకప్ టోర్నీలో యువ భారత్ అదరగొట్టింది. టోర్నీలో అపజయమెరుగని నిక్కీ ప్రసాద్ సారథ్యంలోని భారత జట్టు కౌలాలంపూర్‌లో జరిగిన ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను మట్టికరిపించింది. దీంతో ఆసియా క్రికెట్ కౌన్సిల్ తొలిసారిగా నిర్వహిస్తున్న టోర్నీని టీమ్ఇండియా సొంతం చేసుకున్నది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 117 పరుగులకు పరిమితమయింది. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేకపోయిన బంగ్లా జట్టు 76 రన్స్‌కే ఆలౌట్ అయింది. దీంతో 41 రన్స్‌తో విజయం సాధించిన యువ భారత్ టోర్నీని విజేతగా నిలిచింది.టాస్ గెలిచిన బంగ్లాదేశ్.. భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. అయితే బ్యాటర్లు విఫలమవడంతో 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 117 రన్స్‌కే పరిమితమైంది. అయితే కష్టాల్లో ఉన్న జట్టును తెలంగాణ యువ కెరటం గొంగడి త్రిష మరోసారి ఆదుకుంది. 5 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో 41 బాల్స్‌లోనే 52 రన్స్ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మరో బ్యాటర్ మైథిలి వినోద్ 12 బాల్స్‌లోనే 17 పరుగులు రాబట్టింది. ఇక చేజింగ్‌కు దిగిన బంగ్లా బ్యాటర్లు భారత బౌలర్లను ఎదుర్కొలేకపోయారు. దీంతో 18.3 ఓవర్లలో 76 రన్స్‌కే ఆలౌట్ అయ్యారు. ఆయుశి శుక్లా 3 వికెట్లు తీయగా, పరుణికా సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది.

# అరుదైన హ్యాట్రిక్ సెంచరీ రికార్డుపై కేఎల్ రాహుల్ కన్ను




భారత్, ఆస్ట్రేలియా మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కీలక దశలో ఉంది. ఐదు టెస్టుల సిరీస్?లో మూడు మ్యాచ్?లు జరుగగా ప్రస్తుతం ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. మెల్?బోర్న్ వేదికగా నాలుగో టెస్టు డిసెంబర్ 26న మొదలుకానుంది. ఈ తరుణంలో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఓ అదురైన హ్యాట్రిక్ సెంచరీల రికార్డుపై కన్నేశాడు. ఒకవేళ ఈ టెస్టులో శతకం చేస్తే అరుదైన ఘనత దక్కించుకుంటాడు. ఆ వివరాలివే.బాక్సింగ్ డే హ్యాట్రిక్ సెంచరీపై..మెల్?బోర్న్‌లో ఆసీస్?తో జరిగే నాలుగో టెస్టులో సెంచరీ సాధిస్తే రాహుల్ అరుదైన రికార్డు దక్కించుకుంటాడు. బాక్సింగ్ డే టెస్టుల్లో హ్యాట్రిక్ సెంచరీలు చేసిన ఘనత సాధిస్తాడు. క్రిస్మస్ తర్వాతి రోజైన డిసెంబర్ 26న మొదలయ్యే టెస్టును బాక్సింగ్ డే టెస్టు అని అంటారు. 2021, 2023లో దక్షిణాఫ్రికాతో జరిగిన బాక్సింగ్ డే టెస్టుల్లో కేఎల్ రాహుల్ సెంచరీలు చేశాడు.2021లో సెంచూరియన్?లో దక్షిణాఫ్రికాతో జరిగిన బాక్సింగ్ డే టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 123 పరుగులతో శతకం చేశాడు కేఎల్ రాహుల్. 2023లో ఇదే వేదికలో బాక్సింగ్ డే మ్యాచ్?లో సెంచరీ బాదాడు. ఇప్పుడు, 2024లో ఆస్ట్రేలియాతో మెల్?బోర్న్ వేదికగా జరిగే బాక్సింగ్ డే టెస్టులోనూ రాహుల్ శతకం సాధిస్తే అరుదైన రికార్డు సాధిస్తాడు. బాక్సింగ్ డే టెస్టులో హ్యాట్రిక్ సెంచరీలు చేసిన ఘనత దక్కించుకుంటాడు. మరి రాహుల్ శతకం చేస్తాడేమో చూడాలి.ఫామ్?లో రాహుల్ ఆస్ట్రేలియాతో సిరీస్?లో కేఎల్ రాహుల్ అదరగొడుతున్నాడు. కఠినమైన పరిస్థితుల్లోనూ నిలకడగా ఆడుతున్నాడు. మంచి టెక్నిక్ చూపిస్తున్నాడు. ఈ సిరీస్?లో ఇప్పటి వరకు భారత్ తరఫున టాప్ స్కోరర్‌గా రాహుల్ ఉన్నాడు. ఈ సిరీస్?లో మూడు టెస్టుల్లో 235 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. దీంతో మెల్?బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో డిసెంబర్ 26 నుంచి జరిగే బాక్సింగ్ డే టెస్టులోనూ రాహుల్?పై ఎక్కువ అంచనాలు ఉన్నాయి. ఈ టెస్టులో సెంచరీ చేస్తే బాక్సింగ్ డే శతకాలు రికార్డు దక్కుతుంది. ఆస్ట్రేలియాలో కేఎల్ రాహుల్ ఒకే ఒక బాక్సింగ్ డే టెస్టు 2014లో ఆడాడు. ఆ మ్యాచ్?లో 3,1 పరుగులు మాత్రమే చేశాడు.
రాహుల్ చేతికి దెబ్బనాలుగో టెస్టు కోసం కేఎల్ రాహుల్ తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఈ క్రమంలో నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా.. బంతి బలంగా అతడికి కుడి చేతికి తాకింది. దీంతో నొప్పితో బాధపడ్డాడు. ఇందుకు సంబంధించిన వీడియో బయటికి వచ్చింది. అయితే, ఇది పెద్ద గాయం కాదని, నాలుగో టెస్టు ఆడతాడని తెలుస్తోంది.

# టీమ్ఇండియాకు షాక్.. రోహిత్ శర్మ మోకాలికి గాయం



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టుకు ముందు భారత్‌కు మరో ఎదురందెబ్బ తగిలింది. ఇప్పటికే బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ(బీజీటీ) సిరీస్‌లో సూపర్ ఫామ్ మీదున్న ఓపెనర్ కేఎల్ రాహుల్ ఇంజ్యూరీ అవగా.. తాజాగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా గాయపడ్డాడు. మెల్‌మోర్న్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా హిట్‌మ్యాన్‌కి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ దయాను ఎదుర్కొనే క్రమంలో రోహిత్ ఎడమ మోకాలికి బాల్ బలంగా తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిలలాడినట్లు పలు రిపోర్టులు పేర్కొన్నాయి. వెంటనే అతనికి ఫిజియో ఐస్ ప్యాక్‌ను తెచ్చి మోకాలి మర్ధన చేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. అయితే రోహిత్ గాయంపై బీసీసీఐ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటనా చేయలేదు.కాగా, శనివారం నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో కేఎల్ రాహుల్ కుడిచేతికి బంతి బలంగా తాకిన విషయం తెలిసిందే. దీంతో వెంటనే ఫిజియో ప్రాథమిక చికిత్స అధించాడు. అయితే రాహుల్ గాయం అంత తీవ్రమైనది కానట్లు తెలుస్తున్నది. ఇక రోహిత్ బాక్సింగ్ డే టెస్ట్‌కు దూరమైతే సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్‌లో ఎవరినో ఒకరిని తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల 26 నుంచి బాక్సింగ్ డే టెస్టు ప్రారంభం కానుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరుజట్లు 1-1తో సమానంగా ఉన్నాయి. మూడో టెస్టు డ్రాగా ముగిసింది.

# నవంబర్ అమ్మకాల్లో హీరో స్ప్లెండర్ నెంబర్ 1.. టాప్ 10 లిస్టులో ఏ బైకులు ఉన్నాయో చూసేయండి



నవంబర్ 2024లో భారతీయ మోటార్‌సైకిల్ మార్కెట్ మిశ్రమ పనితీరును కనబరిచింది. కొన్ని మోడల్‌లు గణనీయమైన వృద్ధిని కనబరిచాయి. మరికొన్ని గత సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే ఇబ్బంది పడ్డాయి. టాప్ 10 మోటార్‌సైకిళ్ల మొత్తం విక్రయాలు 8,10,674 యూనిట్లుగా ఉన్నాయి, నవంబర్ 2023లో 8,45,424 యూనిట్లతో పోల్చితే.. సంవత్సరానికి 4.11 శాతం క్షీణత ఉంది. ఈ నెలలోని టాప్ 10 మోటార్‌సైకిళ్లను ఇక్కడ చూడండి.హీరో మోటోకార్ప్ మోటార్ సైకిళ్లు ఎల్లప్పుడూ భారతీయ వినియోగదారులకు ఇష్టమైనవిగా ఉంటాయి. గత నెలలో అంటే 2024 నవంబర్లో జరిగిన అమ్మకాల్లో హీరో స్ప్లెండర్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ కాలంలో హీరో స్ప్లెండర్ 17.16 శాతం వృద్ధితో మొత్తం 2,93,828 యూనిట్ల మోటార్ సైకిళ్లను విక్రయించింది. సరిగ్గా ఏడాది క్రితం అంటే 2023 నవంబర్లో హీరో స్ప్లెండర్‌కు 2,50,786 కొత్త కస్టమర్లు వచ్చారు. ఈ కాలంలో హీరో స్ప్లెండర్ మాత్రమే మోటార్ సైకిల్ మార్కెట్లో 36.24 శాతం ఆక్రమించింది.హోండా షైన్ అత్యధికంగా అమ్ముడవుతున్న రెండో బైక్. ఈ కాలంలో హోండా షైన్ మొత్తం 1,45,530 మంది కొత్త కస్టమర్లను తెచ్చుకుంది. బజాజ్ పల్సర్ ఈ జాబితాలో మూడో స్థానంలో ఉంది. ఈ కాలంలో బజాజ్ పల్సర్ కు మొత్తం 1,14,467 మంది కస్టమర్లు వచ్చారు. అదే సమయంలో హీరో హెచ్ఎఫ్ డీలక్స్ ఈ అమ్మకాల జాబితాలో నాలుగో స్థానంలో ఉంది. ఈ కాలంలో హీరో హెచ్ఎఫ్ డీలక్స్ మొత్తం 61,245 యూనిట్ల మోటార్ సైకిళ్లను విక్రయించింది. ఈ జాబితాలో బజాజ్ ప్లాటినా ఐదో స్థానంలో నిలిచింది. బజాజ్ ప్లాటినా 44,578 కొత్త కస్టమర్లను చేర్చుకుంది.మరోవైపు టీవీఎస్ అపాచీ ఈ అమ్మకాల జాబితాలో ఆరో స్థానంలో నిలిచింది. ఈ కాలంలో టీవీఎస్ అపాచీకి మొత్తం 35,610 కొత్త కస్టమర్లు వచ్చారు. ఈ జాబితాలో టీవీఎస్ రైడర్ ఏడో స్థానంలో నిలిచింది. ఈ కాలంలో టీవీఎస్ రైడర్ మొత్తం 31,769 కొత్త కస్టమర్లను పొందింది. హోండా సీబీ యూనికార్న్ 150 ఈ జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉంది. ఈ కాలంలో సీబీ యూనికార్న్ 150 మొత్తం 30,678 యూనిట్ల మోటార్ సైకిళ్లను విక్రయించింది. రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్ 350 27514 కస్టమర్లతో తొమ్మిదో స్థానంలో ఉండగా.. హీరో ఎక్స్‌ట్రీమ్ 125ఆర్ 25,455 యూనిట్లతో 10వ స్థానంలో నిలిచాయి.

# కోహ్లీ రెస్టారెంట్‌కు నోటీసులు



**బెంగళూరు:** టీమ్ఇండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ చిక్కుల్లో పడ్డాడు. ఫైర్ సేఫ్టీ విషయంలో సదరుశాఖ నుంచి ఎన్‌వోసీ లేని కారణంగా బెంగళూరు బృహత్ మహానగర పాలికె(బీబీఎంపీ) కోహ్లీకి చెందిన 'వన్8 కమ్యూన్' రెస్టారెంట్‌కు నోటీసులు జారీ చేసింది.ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించిన కారణంగా నోటీసులు ఇవ్వాల్సి వచ్చిందని బీబీఎంపీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. నోటీసులకు రెస్టారెంట్ యాజమాన్యం నుంచి ప్రతిస్పందన పేర్కొన్నారు.

# బాక్సింగ్ టెస్ట్‌కి ముందు.. రోహిత్ శర్మకు మాజీ హెడ్‌కోచ్ రోహిత్ శర్మకు కీలక అడ్వైజ్..!



బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా, టీమిండియా మధ్య ఈ నెల 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా నాలుగో టెస్ట్ మొదలవనున్నది. బాక్సింగ్ డే టెస్ట్‌కు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు మాజీ హెడ్‌కోచ్ రోహిత్ శర్మకు కీలక సూచన చేశారు. రోహిత్ స్పష్టమైన ఆలోచనతో మ్యాచ్‌కు వెళ్లాలని.. వ్యూహాలను మార్చుకోవాలని సూచించారు. అలాగే, దూకుడు ధోరణిని అవలంభించాలని చెప్పారు. గత కొంత కాలంగా రోహిత్ పరుగులు చేయడంలో ఇబ్బందిపడుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో మాత్రం ఆకట్టుకోలేకపోయాడు. తొలిటెస్ట్‌కు రోహిత్ అందుబాటులో లేడు. మిగతా రెండు టెస్టుల్లో రాణించలేకపోయాడు. రోహిత్ గైర్హా జరీలో కేఎల్ రాహుల్ తొలి టెస్టులో యశస్వి జైస్వాల్‌తో కలి సి ఇన్నింగ్స్ ప్రారంభించాడు. వీరిద్దరి జోడీ హిట్ కావడంతో రోహిత్ ఈ కాంబినేషన్‌ని మార్చకుండా.. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చాడు. అడిలైడ్, గాబా టెస్టుల్లో ఆరో నంబర్‌లో బ్యాటింగ్ చేసినా.. అంతగా రాణించలేకపోయాడు. ఐసీసీ రివ్యూ కార్యక్రమంలో శాస్త్రి మాట్లాడుతూ.. రోహిత్ శర్మ రాణించడాన్ని తాను చూడాలనుకుంటున్నానన్నారు.అతని వ్యూహంలో కొంచెం మార్పు ఉండాలని.. ఎందుకంటే ఆరో నెంబర్‌లోనూ అతడు ప్రమాదకర ఆటగాడేనన్నారు. ఫీల్డ్‌కి వెళ్లి ప్రత్యర్థి జట్టుపై ఎటాక్ చేయాలని.. ఇదే మైండ్ సెట్‌లో ఉండాలన్నారు. రోహిత్ డిఫెన్సివ్ మైండ్ సెట్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అతని నుంచి ఎవరూ కోరుకోని విషయం ఏంటంటే.. అతడు డిఫెన్స్‌లో ఉం డాలా.. ఎటాక్‌లో ఉండాలంటే..? రెండు రకాల ఆలోచనలు అతని మనసులో మనస్సులో ఉండాలని.. తాను మాత్రం ఎటాక్ చేయాలని అనుకుంటానన్నారు. ఆరో నెంబర్‌లోనూ ప్రత్యర్థి జట్టుపై ఎటాక్ చేయాలని.. అతని తొలి 10-15 నిమిషాలు క్రీజులో ఉండి తన సహజమైన ఆటను ఎందుకు ఆడడు? ప్రత్యర్థి బౌలర్లపై దాడి చేయాలి.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అల్లు అర్జున్ ఇంటిపై ఆకతాయిల దాడి

అల్లు అర్జున్ నివాసం దగ్గర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆదివారం సాయంత్రం సమయంలో అల్లు అర్జున్ ఇంటి ఆవరణకు వెళ్లి ఓయూ జేఏసీ నిరసనలు తెలిపింది. అంతటితో ఆగకుండా జేఏసీ నేతలు ఇంటిపైకి రాళ్లు, టమాటాలు విసిరారు. ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. కాంపౌండ్ వాల్ ఎక్కి ఆందోళనలు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ అల్లు అర్జున్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రేవతి కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో జేఏసీ నేతలను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట విషయంపై అసెంబ్లీలో సీఎం రేవంత్ మాట్లాడిన తర్వాత అల్లు అర్జున్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. దీనిపై సోషల్‌మీడియాలో కూడా పెద్దగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్‌కు అల్లు అర్జున్ కీలక సూచనలు చేశారు. తన ఫ్యాన్స్ తమ అభిప్రాయాలను బాధ్యతాయుతంగా వ్యక్తపరచాలని, ఎవరినీ వ్యక్తిగతంగా సూచించారు.



## అయిష్టంగానే.. అబ్బాయిగా! ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు



ఎంతోమంది ఆర్టిస్టులు బాలనటులుగా బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. సహజమైన నటనతో మెప్పించి.. సక్సెస్ కొట్టారు. అలా.. బాలనటుడిగా ఒక తరానికి గుర్తుండిపోయిన నటి.. అహ్సాస్ చన్నా! పరిశ్రమలోకి అబ్బాయిగా అడుగుపెట్టి.. ఇప్పుడు హీరోయిన్‌గా రాణిస్తున్నది. అయితే, బాల్యంలో తాను బలవంతంగానే బాలుడి పాత్రలు వేసినట్లు తాజాగా చెప్పుకొచ్చింది. ముంబయిలోని పంజాబీ సిక్కు కుటుంబంలో జన్మించిన అహ్సాస్ చన్నా.. ఐదేళ్ల వయసులోనే బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. 'వాస్తు శాస్త్రం' చిత్రంలో సుస్మితాసేన్ కొడుకు 'రోహన్'గా వెండితెరకు పరిచయమైంది. 2004లో విడుదలైన ఈ చిత్రానికి సెన్సేషనల్ డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించారు. 2006లో కరణ్ జోహార్ దర్శకత్వం వహించిన హిట్ చిత్రం.. 'కభీ అల్విదా నా కెహనా'లోనూ షారుఖ్ ఖాన్ ప్రీతి జింటా కొడుకు 'అర్జున్' పాత్రలో ఒదిగిపోయింది.ఈ సినిమా అహ్సాస్‌కు మంచి గుర్తింపు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'మై ఫ్రెండ్ గణేశ్' చిత్రంలో వినాయకుడి స్నేహితుడు 'ఆశు'గా అలరించింది. ఇలా.. బాలనటిగా కంటే, బాల నటుడిగానే ప్రేక్షకులకు దగ్గరైంది అహ్సాస్ చన్నా. అయితే, తనకు ఏమాత్రం ఇష్టం లేకుండానే సినిమాల్లో అబ్బాయి పాత్రలు చేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది వెల్లడించింది.

# అల్లు అర్జున్ ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలి.. లేకుంటే తోలు తీస్తాం.. ఏసీపీ విష్ణుమూర్తి వార్నింగ్..!

సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ఘటనపై స్పందించారు. హీరో అల్లు అర్జున్ వ్యవహార శైలిపై స్పందించారు. ఆ తర్వాత అల్లు అర్జున్ సైతం మీడియా సమావేశం నిర్వహించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఆయన ఖండించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తాజాగా ఈ వ్యవహారంలో ఏసీపీ విష్ణుమూర్తి తీవ్రంగా స్పందించారు. ఆదివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ ఓ రిమాండ్ ఖైదీ అని.. కేసు విచారణ కోర్టులో ఉండగా ముద్దాయి ప్రెస్‌మీట్ పెట్టొచ్చా? అని ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద గ్యాదరింగ్ వద్ద పోలీసులు చెప్పినా అల్లు అర్జున్ వినలేదని ఆరోపించారు.

అల్లు అర్జున్ బాధ్యత పౌరుడిగా ప్రవర్తించలేదని మండిపడ్డారు. సంధ్య థియేటర్ వద్ద అల్లు అర్జున్ బౌన్సర్ల తోపులాటతోనే మహిళా చనిపోయిందన్నారు. బౌన్సర్లతో



దౌర్జన్యం కరెక్ట్ కాదని, పబ్లిక్ ప్లేసులలో సెలెబ్రెటీలు బాధ్యతగా వ్యవహరించాలనన్నారు. పోలీసులు తమ విధులను సరిగానే వ్యవహరించారని.. పోలీసులంటే కనీస గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలన్నారు. అధికారులను ఇష్టం వచ్చినట్లు తిడితే రీల్స్ కట్ చేస్తామంటూ ఘాటుగా స్పందించారు. అల్లు అర్జున్ డబ్బు మదంతో పోలీసుల మీద అవాకులు చెవాకులు పేలుతున్నారని, విచారణను ప్రభావితం చేసే విధంగా మాట్లాడుతున్నారని ఏసీపీ సబ్బతి విష్ణుమూర్తి ఫైర్ అయ్యారు. అల్లు అర్జున్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి.. లేదంటే తోలు తీస్తామన్నారు. సినిమా వాళ్ల బట్టలు ఊడతీస్తామని.. మీరు ఉన్నదే లీజు జాగాలో.. జూబ్లీహిల్స్ ఏరియాలో మీకు అంత పెట్టి డబ్బులు ఎక్కడివని ప్రశ్నించారు.అప్పట్లో ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ఇండస్ట్రీ అభివృద్ధి కావాలని మీకు భూములు ఇచ్చారని.. వాపు చూసి బలం అనుకోవదన్నారు. సినిమా వాళ్ల దాదాగిరి ఏంటీ? అని నిలదీశారు. ఇష్టమొచ్చినట్లు టికెట్ రేట్లు పెంచారని.. ఇన్ని కోట్లు పెట్టి సినిమాలు తీయమని మేము బ్రతిమిలాడామా? అన్నారు. అసలు అల్లు అర్జున్ కి తెలంగాణలో ఆధార్ కార్డు ఉందా? అంటూ ప్రశ్నించారు. పోలీస్ అధికారులు నాకు చెప్పలేదు అంటున్నావు.. నీకు ఎందుకు చెప్పాలి నువ్వు ఏమన్నా కూడా తెలియదన్నారు.

## ఫస్ట్ హాఫ్ అద్భుతం -ఇంటర్వెల్ బ్లాక్‌బస్టర్ -రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌కు ఫస్ట్ రివ్యూ ఇచ్చిన సుకుమార్

చరణ్ గేమ్ ఛేంజర్ మూవీ ఫస్ట్ రివ్యూ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ చూసిన పుష్ప 2 డైరెక్టర్ సుకుమార్ ఈ మూవీ రివ్యూ చెప్పేశాడు. గేమ్ ఛేంజర్ ఫస్ట్ హాఫ్ అద్భుతమని, ఇంటర్వెల్ బ్లాక్‌బస్టర్ అని ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుకుమార్ పేర్కొన్నాడు. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్ అని సుకుమార్ అన్నాడు..జెంటిల్‌మెన్, భారతీయుడు...రంజీవితో కలిసి గేమ్ ఛేంజర్ మూవీ చూశానని, జెంటిల్‌మెన్, భారతీయుడు చిత్రాలను చూసి ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ గేమ్ ఛేంజర్ చూసినప్పుడు కలిగిందని సుకుమార్ అన్నాడు. . రంగస్థలం మూవీతో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు వస్తుందని అనుకున్నాను.కానీ రాలేదు. ఇక గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుందని సుకుమార్ తెలిపాడు. గేమ్ ఛేంజర్ మూవీకి గురించి డైరెక్టర్ సుకుమార్ చేసిన కామెంట్స్ వైరల్ అవుతోన్నాయి. సుకుమార్ కామెంట్స్‌తో రామ్ చరణ్ అభిమానులు తెగ ఖుషి అవుతోన్నారు.ప్రీ రిలీజ్ ఈవెంట్.గేమ్ ఛేంజర్ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం అమెరికాలోని డల్లాస్‌లో జరిగింది. ఈ వేడుకకు సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశాడు. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సుకుమార్ మాట్లాడుతూ నిర్మాత "దిల్ రాజు గారు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్ రాజు గా రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. డైరెక్టర్ శంకర్ చేతుల మీదుగా ఫస్ట్ ఫిల్మ్ ఫేర్ అవార్డు తీసుకున్నాను. చిరంజీవి ఎందుకు శంకర్ తో సినిమా చేయలేదు.. శంకర్ ఎందుకు తెలుగు సినిమా చేయడం లేదు? అని అనుకునేవాళ్లం.కానీ శంకర్ తో రామ్ చరణ్ సినిమా చేస్తున్నాడని తెలియగానే పడ్డాను.



# సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ క్షమాపణలు చెప్పాలి : మంత్రి వెంకట్‌రెడ్డి

సినీ నటుడు అల్లు అర్జున్ మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. సీఎం రేవంత్‌కు అల్లు అర్జున్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తన ఇమేజ్ డ్యామేజ్ చేశారంటూ సీఎం వ్యాఖ్యలపై ఎదురుదాడి చేయడం సరికాదన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు లీగల్ టీమ్ ఒప్పుకోలేదనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రస్తావిస్తే ఇమేజ్ దెబ్బతిన్నదని అంటున్నారని విమర్శించారు. తెలంగాణలో ఇక సినిమాల బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు.మహిళా కుటుంబానికి అల్లు అర్జున్ పరిహారం కోమటిరెడ్డి డిమాండ్ చేశారు. సినిమాకు రూ.2వేలకోట్లు వసూలు చేశారని.. రూ.10కోట్లు ఇస్తే పోయేదేముందని ప్రశ్నించారు. ఐకాన్‌స్టార్‌ని అరెస్ట్ చేస్తారా? అని అంటున్నారని.. మనిషి చనిపోయాక ఐకాన్ స్టార్ అయితే ఏంటీ? సూపర్‌స్టార్ అయితే ఏంటీ? చట్టానికి ఎవరూ చుట్టాలు కాదన్నారు. హీరో అయినా.. ఎమ్మెల్యే అయినా చట్టానికి అందరూ సమానమేనన్నారు. బాధిత



కుటుంబానికి రూ.20కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు రూ.వేల కోట్లు ఖర్చు పెట్టి సినిమా తీస్తే మాకేం సంబంధం అని ప్రశ్నించారు. దేశభక్తులు, తెలంగాణపై సినిమాలు తీస్తేనే బెనిఫిట్స్ కల్పిస్తామన్నారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నా.. ఎవరు చెప్పినా వినేది లేదన్నారు. అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ వేదికగా స్పందించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అల్లు అర్జున్ మీడియా సమావేశం నిర్వహించారు. తన ఇమేజ్‌ని డ్యామ్ చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు.ఈ ఘటనలో తాను ఎవరినీ నిందించదలచుకోలేదన్నారు. అయితే ఎక్కడా సీఎం రేవంత్‌రెడ్డి పేరు ప్రస్తావించకపోయినా.. కాంగ్రెస్ నేతలు మాత్రం అల్లు అర్జున్‌పై తీవ్రస్థాయిలో ఆగ్రహం చేస్తున్నారు. థియేటర్‌లో ఓ తల్లి చనిపోయినా మానవత్వం లేకుండా రూఫ్‌టాప్ ఓపెన్ చేసి చేతులు ఊపుకుంటూ వెళ్లిపోయిన ఆ హీరో ఏం మనిషి..? ఆ వ్యక్తి హీరోనే కాదంటూ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, పోలీసుల అనుమతి లేకుండానే థియేటర్‌కు వెళ్లానని.. రోడ్‌షో చేశానంటూ చేసిన ఆరోపణలను అల్లు అర్జున్ ఖండించారు. పోలీసుల అనుమతి తీసుకున్నామని థియేటర్ యాజమాన్యం చెబితేనే అక్కడికి వెళ్లానన్నారు. తొక్కిసలాట ఘటనలో తన వ్యక్తిత్వాన్ని దుష్ప్రచారం చేస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

## ఇలాంటి ఘటనలను ఎవరూ ప్రోత్సహించకూడదు : అల్లు అరవింద్



సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఓయూ జేఏసీకి చెందిన పలువురు నాయకులు విధ్వంసం సృష్టించారు. ఇంటి ప్రహరీ గోడ దూకి.. ఇంటి లోపలికి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇంటి ఆవరణలో ఉన్న పూలకుండీలను ధ్వంసం చేశారు. రేవతి మృతికి కారణం అల్లు అర్జున్ అంటూ నినదించారు. ఆ తర్వాత సమాచారం అందుకున్న పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని.. స్టేషన్‌కు తరలించారు. సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో అల్లు అరవింద్ మీడియాతో మాట్లాడారు.ఇవాళ మా ఇంటి ముందు జరిగిన ఘటన అందరూ చూశారన్నారు. తాము సంయమనం పాటించాల్సిన సమయమని.. అందుకే అదే పాటిస్తున్నామన్నారు. ఇంటికి జూబ్లీహిల్స్ పోలీసులు వచ్చారని.. దాడి ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. ఎవరైనా గొడవ చేయడానికి వస్తే పోలీసులు తీసుకెళ్లడానికి సిద్ధంగానే ఉన్నారని తెలిపారు. ఎవరూ ఇలాంటి దుశ్చర్యలను ప్రేరేపించకూడదని.. ఇలాంటి ఘటన ఎవరికీ జరుగకూడదన్నారు. తొందరపడి ఎలాంటి చర్యలకు దిగొద్దని.. దయచేసి అర్థం చేసుకోవాలంటూ ఆయన విజ్ఞప్తి చేశారు.

## రేవతి కుటుంబాన్ని నేను పరామర్శించా.. సీఎం రేవంత్ రెడ్డికి జగపతి బాబు క్లారిటీ

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణిస్తే సినిమా వాళ్లు ఒక్కరైనా వెళ్లి పరామర్శించారా అని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు జగపతి బాబు స్పందించారు. ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించానని బయటపెట్టారు. కానీ ఈ విషయాన్ని తానెక్కడ పబ్లిసిటీ చేసుకోలేదని వివరించారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. సినిమా షూటింగ్ ముగించుకుని ఊరి నుంచి రాగానే బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆస్పత్రికి వెళ్లానని జగపతిబాబు ఆ వీడియోలో తెలిపారు. చికిత్స పొందుతున్న బాలుడి తండ్రి, సోదరిని పలకరించాలని అనిపించి అక్కడికి వెళ్లానని చెప్పారు. అందరి ఆశీస్సులతో త్వరగానే బాలుడు కోలుకుంటాడని వారికి భరోసా ఇచ్చానని పేర్కొన్నారు. అందరికంటే ఎక్కువ ఎఫెక్ట్ అయ్యింది ఆ కుటుంబమే కాబట్టి తన వంతుగా సపోర్టు చేయాలని అనుకున్నానని తెలిపారు. కాకపోతే దాన్ని పబ్లిసిటీ చేయలేదని క్లారిటీ ఇచ్చారు. అందుకే ఈ విషయం ఎవరికీ తెలియలేదని అన్నారు. దానిపై క్లారిటీ ఇచ్చేందుకే ఈ వీడియో పెడుతున్నానని చెప్పారు.సంధ్య థియేటర్ తొక్కిసలాటలో మహిళ మృతి చెందిన విషయంలో సినీ ప్రముఖులపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. జైలు నుంచి వచ్చిన అల్లు అర్జున్‌ను చూసేందుకు సినిమా వాళ్లు ఇంటి ముందు క్యూ కట్టారని మండిపడ్డారు. అల్లు అర్జున్‌కు కాళ్లు పోయాయా? చేతులు పోయాయా? కిడ్నీలు పాడయ్యాయా? ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సంధ్య థియేటర్ తొక్కిసలాట.. బౌన్సర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన సీపీ సీవీ ఆనంద్

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. న్యాయపరమైన సలహాలు తీసుకుని ముందుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ వార్షిక మీడియా సమావేశంలో సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ఘటన సమయంలో అల్లు అర్జున్ వద్దకు వెళ్లేందుకు ఎస్‌హెచ్‌వో కూడా తీవ్రంగా కష్టపడాల్సి వచ్చిందని తెలిపారు.అల్లు అర్జున్ వచ్చేందుకు థియేటర్ వాళ్లు దరఖాస్తు చేస్తే తిరస్కరించామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. థియేటర్ వాళ్లు అల్లు అర్జున్‌కు విషయం చెప్పారో.. లేదో తమకు తెలియదని అన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనపై మాట్లాడిన అనంతరం బౌన్సర్ల సప్లై ఏజెన్సీలకు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్



ఇచ్చారు. బౌన్సర్లు ఇకపై పోలీసులను ముట్టుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే.. ఊరుకునేది లేదని అన్నారు. బౌన్సర్ల ప్రవర్తనకు సప్లై ఏజెన్సీలదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల ఇబ్బంది గురించి ఆలోచించే బాధ్యత వీఐపీలదే అని పేర్కొన్నారు.అల్లు అర్జున్ మేనేజర్ సంతోష్ వద్దకు వెళ్లి తొక్కిసలాట విషయం చెప్పామని ఏసీపీ రమేశ్ కుమార్ తెలిపారు. ఒక బాలుడు పరిస్థితి విషమంగా ఉందని.. ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని పేర్కొన్నారు. మేనేజర్ మమ్మల్ని అల్లు చెప్పారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861